మాయిల్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 185 పేజీలు: 12 వెల: 6.50

పాపులారిటీలో ప్రధాని మోడీ నం.1

వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తాం: రాహుల్

9లో

## ఒక్క రోజులో 97.54% పింఛన్లు పంపిణీ

### సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒక్క రోజులోనే 97.54శాతం పింఛన్లు పంపిణీ జరిగిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇది తనకెంతో సంతృప్తినిచ్చిందని, మిగిలిన కొద్ది శాతం మంది లబ్దిదారులకు శుక్రవారం మిగిలిన పెన్షన్లు అందించి,నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధిస్తామని నమ్ముతున్నట్లు తెలిపారు.'ఎక్స్' వేదికగా చంద్రబాబుచేసిన పోస్టింగ్‌లో ఆగస్టు నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకటో తేదీనే ఇంటి వద్ద రూ.2,737కోట్లతో 64 మందికి పెంచిన ఫించన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులో రికార్డు స్థాయిలో పెన్షన్లు అందించినట్లు తెలిపారు.వృద్దులు,దివ్యాంగులు, ఇతర లబ్దిదారులు ఆర్ధిక భద్రత తమ బాధ్యత అన్నారు.వృద్దులు, దివ్యాంగులు ఇతర లబ్దిదారుల ఆర్ధిక భద్రత తమ బాధ్యత అన్నారు.పెరిగిన పింఛను పేదల జీవితాలకు భరోసా కల్పిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రభుత్వ ఉద్యోగులు,అధికారులందరికి చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే, >>2

## మెట్రో రైల్ ఎండిగా రామకృష్ణా రెడ్డి



**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ ఎండీగా రామ కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావడంతో ఏపీలో మెట్రోరైల్ ప్రాజెక్టును పట్టా లెక్కించేందుకు సన్నా హాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మెట్రో రైల్‌కు కొత్త ఎండీని ప్రభుత్వం నియమించింది.

## వైఎస్సార్సీనేత వల్లభనేని వంశీ అరెస్ట్



**విజయవాడ, ఆగస్టు2. ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీపీ సీనియర్ నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేశారు. గన్నవరం దగ్గరలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. గన్నవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి ఘటనలో ఆయనను అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి గన్నవరం వస్తుండగా వాహనాన్ని అనుసరించి అదుపులోకి తీసుకున్నారు. వంశీ ఇంటికి సమీపంలోనే పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి వేర్వేరు కార్లలో గన్నవరం వస్తున్నట్టుగా పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆయనను పోలీసులు ట్రాక్ చేశారు. వంశీ వేరే మొబైల్ నంబర్ ఉపయోగిస్తున్నాడని పోలీసులకు తెలిసిపోయింది. >>2

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స ఎంపిక

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి విశాఖజిల్లా స్థానిక సంస్థల వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ ఎంపికయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి విశాఖజిల్లా వైకాంగ్రెస్‌పార్టీ నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం జగన్ తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ పేరును ప్రకటించారు. బొత్స గత ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పని చేసారు.ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఆయన చీపురుపల్లి నుంచి శాసనసభకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు, ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఆగస్టు 30న ఉపఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 6న నోటిఫికేషన్, అదేరోజు నుంచి ఆగస్టు 13వరకు నామినేషన్ల స్వీకరణ, >>2



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన గవర్నర్ల సదస్సులో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం పెంచాలి

### గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి ముర్ము

### హాజరైన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రభృతులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** కేంద్రరాష్ట్రాలమధ్య సమన్వయం పెంచుకుంటూ మరింతగా సంక్షేమ పాలన అందించేందుకు కృషిజరగాలని రాష్ట్రాల గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరారు. కొత్తగా అమలులోకి వచ్చిన క్రిమినల్ న్యాయ చట్టాలను అవగాహన చేసుకోవాలని కూడా ఆమె సూచించారు. కేంద్ర సంస్థలను సమన్వయం చేసుకోవాల్సిన అవసరం కూడా రాష్ట్రాలపై ఉందని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే రాష్ట్రాల గవర్నర్ల సదస్సును రాష్ట్రపతి >>2

## 'క్రిడా' పరిధి పెంపు

### గత ప్రభుత్వం తగ్గించడంతో తిరిగి 2015 స్థితికి తెచ్చిన సిఎం చంద్రబాబు

### 8352 చ.కి.మీ పరిధిలోనే అమరావతి

### జాతీయ రహదారులకు అనుసంధానం చేస్తూ ఆరువంతెనలు, ఐకానిక్ బ్రిడ్జి



**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** సీఆర్డీయే (క్రిడా)పరిధిని పెంచాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.గత ప్రభుత్వం క్రిడా పరిధిని తగ్గించిన పరిస్థితుల కారణంగా చోటు చేసుకున్న అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన నిర్ణయించారు2015లో తమ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబరును అనుసరించే సీఆర్డీఏ పరిది ఉంటుందన్నారు.సచివాలయంలో శుక్రవారం సీఆర్డీయే అథారిటీ 36వ సమావేశ: జరిగింది.గతంలో 130 సంస్థలకు జరిగిన భూకేటాయింపులు,వాటి ప్రస్తుత పరిస్థితిపై సీఎం చంద్రబాబు చర్చించారు.గతంలో భూమి పొందిన వాళ్ళు మళ్ళీ ఎన్ని రోజుల్లో నిర్మాణాలు చేపట్టాలనే అంశంపై లోతుగా అధికారులతో సమగ్రంగా విశ్లేషణాత్మకంగా మాట్లాడారు.మొత్తం 12 అంశాలు ఈ సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు.సంపదసృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చే వారికి భూకేటాయింపులు జరపాలని సీఎం సూచించారు.గతంలో జరిపిన భూకేటాయింపులపై పునఃసమీక్ష చేయాల న్నారు.ఆసక్తి చూపించే వారికి,పెట్టుబడులు పెట్టగలిగే సంస్థలకే అవకాశం ఇవ్వాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఎలాంటి సంస్థలను ఆహ్వానిం చాలన్నారు. ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై చర్చించారు.సంస్థలు తమ కార్యాల యాల ఏర్పాటుకు గడువు రెండేళ్ళ పొడిగిస్తూ సమావేశంలో చర్చించారు.దేశంలో టాప్ 10 కాలేజీలు, స్కూల్స్, అసుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలన్నారు.2015లో తెచ్చిన జీవో నెంబరు 207 ప్రకారం 8352 చదరపు కిలో మీటర్ల పరిధిలో రాజధాని ఉంటుందని సీఎం చంద్రబాబు వివరించారు. గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి అని సీఎం స్పష్టం చేసారు. మంగళగిరి పురపాలక సంఘంలో కలిపిన గ్రామాలకు మళ్ళీ వెనక్కితేవాలని అధికారులకు సూచించారు. కుట్రపూరితంగా తెచ్చిన ఆర్-5 జోన్‌పైనా తగిన నిర్ణయం తీసుకుందామన్నారు. నాలుగులైన్లుగా ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం. కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్ళాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఆర్డీయే కోసం 32 కన్సల్టెంట్లును తీసుకోవాలని నిర్ణయించారు.హ్యాపీ నేస్ట్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. సీఆర్డీయేలో కొత్తగా 778 మంది ఉద్యోగులను నియమించుకుంటామన్నారు. సీఆర్డీయే కోసం 32 మంది కన్సల్టెంట్లును తీసుకోవడానికి అథారిటీ నిర్ణయించిందన్నారు. సీడ్ క్యాపిటల్ >>2

## ఐటిడిఎ, ఐసిడిఎస్‌ల ప్రక్షాళన

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా, శిశు సంక్షేమశాఖలో మంచి ఫలితాలు సాధించే దిశలో నవ్యాలోచన చేస్తున్నామని, ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.సంక్షేమ పథకాలు అందించడమే కాదు,వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.సచివాలయంలోని సమావేశం ప్రాంగణంలో శుక్రవారం మహిళా.శిశు సంక్షేమశాఖపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత,మాత శిశుమరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు.గర్భిణులు,బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్షలో ప్రస్తావించారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు.అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు.2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 12,496 కేంద్రాలు నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలు పెట్టామన్నారు.2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. మరో 2800లు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు.అయితే గత ఐదేళ్ళలో అంగన్వాడీ కేంద్రాలపై దృష్టిని పెట్టలేదన్నారు.గత ప్రభుత్వం 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి,కేవలం 18 కేంద్రాలనను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు.అంగన్వాడీల ఆఫ్ గ్రెడేషన్‌ల్లో కుడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికి 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.ఈ కేంద్రాల్లో మరుగుదొడ్లు వెంటనే అందుబాటులోకి రావాలన్నారు.8,455 కేంద్రాల్లో విద్యుత్తు సదుపాయం లేదని,వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హస్టళ్ళు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను సూచించారు.పథకాలు అందించడమే కాదని,వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు.ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక సమూల మార్పులు తీసుకునిరావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.రాష్ట్రంలో నవజాత శిశు మరణాలను గణనీయంగా తగ్గించే దిశలో ప్రభుత్వ చర్యలుండాలన్నారు.గిరిజన ప్రాంతాల్లో మంచినీరు, సాగునీరు, విద్యా,వైద్యం తమ ప్రథమ ప్రాధాన్యతాంశాలని స్పష్టం చేసారు..స్త్రీలు,పిల్లల్లో పౌష్టిక విలువలు పెంచే దిశలో ఆహరం,వారి మంచి ఆరోగ్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఐటీడీఏ.ఐసీడీఎస్‌లను కచ్చితంగా ప్రక్షాళన చేస్తున్నామన్నారు.అంగన్‌వాడీ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కారం చేస్తామన్నారు. ఇప్పుడు గిరిజ పాఠశాలల్లో డ్రాప్ అవుట్లు ఎక్కువ అయ్యాయన్నారు. మంచినీరు. >>2

### మహిళా శిశు సంక్షేమానికి ప్రాధాన్యం

### శిశుమరణాలు తగ్గిస్తాం: సిఎం చంద్రబాబు



శుక్రవారం మహిళా,శిశు సంక్షేమంపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి గుండు సుధారాణి

## విస్తృత స్థాయిలో సౌర విద్యుదుత్పత్తి

### -సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రైతాంగానికి పగటిపూటే 9గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంధన శాఖ అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఆయా ఫీడర్ల సామర్థ్యాన్ని మోరుగు పరచడంతో పాటు ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి వంటి పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో సీఎం విద్యుత్ శాఖపై శుక్రవారం సమీక్షించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉందని, ఆ దిశగా ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఉత్తత్తికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీలను పూర్తి స్థాయిలో >>2



శుక్రవారం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులను పరిశీలిస్తున్న మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, బి.సి.జనార్ధన్ రెడ్డి, అధికారులు

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### 3 నెలల్లో జువ్వలదిన్నె హార్బర్ పెండింగ్ పనుల పూర్తిపై దృష్టి

### మంత్రులు బి.సి.జనార్ధన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి

**బిట్రగుంట, (నెల్లూరు) ఆగస్టు 2 ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్రరోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద నిలిచిపోయిన పనులు, పూర్తయిన పనులను పరిశీలించేందుకు మంత్రి శుక్రవారం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్దకు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) ఘనస్వాగతం పలికారు.అనంతరం మంత్రి జనార్దన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2014-19 ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులు తెచ్చారన్నారు. వాటిలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఒకటన్నారు. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంతంలో అనేక మంది మత్స్యకారులు ఉపాధి కోల్పోతారనే ముందుచూపుతో చంద్రబాబు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు శంఖుస్థాపన చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జువ్వలదిన్నె హార్బర్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ హార్బర్‌ను వేరొక ప్రాంతానికి మారుస్తామని చెప్పి మత్స్యకారులను మనోవేదనకు గురి చేశారన్నారు. 5ఏళ్ళ పాటు పనులను ఎక్కడికక్కడ నిలిపివేశారన్నారు. 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టి పెటారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో నిలిచిపోయిన పనులను పూర్తి చేసి సంబంధిత వర్గాలకు వాటిని అందించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ హార్బర్ వద్ద నిలిచిపోయిన ప్రతి పనిపై అధికారుల వద్ద పూర్తి స్థాయిలో వివరాలు సేకరించామన్నారు. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్నారు. రానున్న మూడు నెలలో పెండింగ్ పనులు ఏ విధంగా పూర్తి చేయాలో కసరత్తు చేస్తామన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను అతి తక్కువ సమయంలోనే మత్స్యకారులకు కానుకగా అందించేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధంగా వున్నారన్నారు. దేవాదాయ, ధర్మాదాయ >>2

## అక్టోబరు 1 నుంచి కొత్త మద్యం విధానం

### సిఎం చంద్రబాబు

### ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ పాలసీని అమలు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.మద్యంపాలసీ.,ఎక్సైజ్ శాఖలో చోటు చేసుకున్న అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మద్యం విధానం రూపకల్పనపై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్త విధానం రూపకల్పనకు వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం అధికారులతో కూడిన నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున అధికారులు ఉండనున్నారు. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక , తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లనున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ఎక్సైజ్ పాలసీ, మద్యం షాపులు, బార్లు, ధరలు, మద్యం కొనుగోళ్లు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై ఈ బృందాలు అధ్యయనం చేయనున్నాయి. ట్రాక్ అండ్ ట్రేస్ డీఅడిక్షన్ సెంటర్ల నిర్వహణ వంటి అంశాల పైనా దృష్టి సారించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలపై ప్రభుత్వానికి బృందాలు నివేదిక ఇవ్వనున్నాయి. ఈ నెల 12 లోగా నివేదికలు సమర్పించాలని నాలుగు అధ్యయన బృందాలకు ప్రభుత్వం ఆదేశించింది. అక్టోబరు 1 నుంచి కొత్త ఎక్సైజ్ విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది.పొరుగు రాష్ట్రాలతో పోల్చిస్తే ధరలు విపరీతంగా పెంచారన్నారు.అయినప్పటికి మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయిందన్నారు.ఎందుకు ఏపీలో భారీ ధరలు పెంచినా, వినియోగం పెరిగినా మద్యంపై ఆదాయం తగ్గిందో అర్థం చేసుకోవాలన్నారు.ఎందుకని ఆలోచిస్తే పెరిగిన ఆదాయం వైకాంగ్రెస్‌పార్టీనేతల జేబుల్లోకి వెళ్ళిందన్నారు.దేశంలో ఎక్కడైనా దొరికే లిక్కరు ఏపీలో లభ్యం కాలేదు.అయిదు టాప్ బ్రాండ్లు తరిమేసారు.చెల్లింపులో ఆలస్యం చేయడం, ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో ఆ కంపెనీలను వేదించుకుతిన్నారు.లోకల్ బ్రాండ్లు తీసుకుని వచ్చి షాపుల్లో విక్రయించారు. ఏపీ అమ్మితే అవే తాగి పరిస్థితికి మద్యం తాగేవారిని తీసుకుని వచ్చారు..మద్యం అనేది ఒక వ్యసనం,పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేందుకు తాగుతారు.వారి అలవాటును బలహీనంగా మార్చి జగన్ దోచుకున్నాడన్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు.దాంతో ఆయా శాఖలను దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు. సరైన పాలసీలు తీసుకొచ్చి >>2



## అమరావతిలో భవనాలను పరిశీలించిన ఐఐటి బృందం

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయాలను హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం పరిశీలించింది. అనంతరం ఐఐటీ ప్రొఫెసర్లు సుబ్రహ్మణ్యం, మున్వర్ బాషా మీడియాతో మాట్లాడారు. " భవనాల పటిష్టత, సామర్థ్యం నిర్ధరణకు మరికొంత సమయం పడుతుంది. భవనాల ప్రస్తుత స్థితి, నిలిచి ఉన్న వర్షపు నీటి ప్రభావం, నిర్మాణ సామగ్రి తాజా స్థితిగతులను అంచనా వేయాల్సి ఉంటుంది. సాంకేతికంగా వాటిని పూర్తిగా పరిశీలించాక ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం. నివేదికకు ఎంతకాలం పడుతుందన్నది ఇప్పుడే స్పష్టంగా చెప్పలేం. సాధ్యమైనంత త్వరగానే ప్రభుత్వం, సీఆర్డీఏకు అందిస్తాం" అని తెలిపారు.



శుక్రవారం స్పీకర్ ఓంబిర్లాను కలుసుకున్న పలువురు మంత్రులు, ఎంపీలు, జడ్జిలు

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

>> శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధికి పూర్తిగా దూరమైందన్నారు. గత ఐదేళ్ళలో ఒక్క ప్రాజెక్టును కూడా జగన్ పూర్తి చేయడానికి ఇష్టపడలేదన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కొన్ని వేల మందికి జీవనాధారమన్నారు. దీన్ని కూడా జగన్ ప్రభుత్వం మంటగలపాలని ప్రయత్నం చేసిందన్నారు. నెల్లూరు జిల్లాలో గతంలో చంద్రబాబు దగదర్తి విమానాశ్రయానికి శ్రీకారం చుట్టారన్నారు. దీన్ని కూడా జగన్మోహన్‌రెడ్డి నిలిపివేశాడన్నారు. జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేయడంపై తప్ప, పూర్తి చేయడంపై ఏనాడూ దృష్టి సారించలేదన్నారు. నెల్లూరు జిల్లాలో రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయం, కృష్ణపట్నం పోర్టు వంటి అనేక గొప్ప ప్రాజెక్టులు వున్నాయన్నారు. ఈ జిల్లాకు మూడు జాతీయ రహదారులు అనుసంధానమై వున్నాయన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నెల్లూరు జిల్లాకు అనేక పెట్టుబడులు వస్తాయన్నారు. ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు.

**పెండింగ్ పనులపై అధికారులతో మంత్రులు సమీక్ష**

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పెండింగ్ పనులపై మంత్రులు రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు,

జిల్లా కలెక్టర్, జిల్లా అధి కారులు, స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక టిడిపి నేతలు, తదితరులతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బన్ వద్ద సమీక్ష నిర్వహించారు. పెంగింగ్‌లో వున్న పనులు, పూర్తయిన పనుల వివరాలన్నింటిపై కూలంకషంగా చర్చించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన వివరాలన్నింటిపై రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు మెరుగైన బోట్లు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. దీని కోసం ప్రభుత్వం నుంచి ఏమేమి మత్స్యకారులకు చేయగలమో అవన్నీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైన మార్పులు, చేర్పులపై అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు.

# నిద్రలోనే నలుగురు సజీవ సమాధి

## ఏ కాకిగా మిగిలిన మరొక బాలిక ప్రసన్న కూలిన మట్టి మిద్దె

**నంద్యాల, అగస్టు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** చాగలమర్రి మండలంలోని చిన్నఒంగలి గ్రామంలో శేఖరరెడ్డి(45) బార్య దస్తగిరిమ్మ(38) కూతుర్లు పవిత్ర(16) గురులక్ష్మి(10)మరో అమ్మాయిఉండగా మొత్_ం ఐదుగురు కుటుంబ సభ్యులతో జీవిస్తున్నారు. ఇందులో ఒక బాలిక మాత్రం ప్రొద్దుటూరులో చదవుతుంది. ఇలాంటి తరుణంలో గురువారము రాత్రి బోజనము చేసి ఇద్దరు కుమార్తెలు, బార్య భర్తలు నిద్రించారు. అయితే రాత్రి విది వక్రీకరించి మృత్యువు అ కుటుంబానికి మిద్దె పై కప్పు రూపంలో పెకిలించింది,మట్టి మిద్దె కావడంతో మొత్_ం పై కప్పుము విరిగి వారిమీద పడటం జరిగింది.



దీనితో నలుగురు మట్టి కింద పడి పోయారు. తెల్లవారిన పిదప చుట్టు పక్కల వారు చూసి ల బో ది బో అన్నారు. దీనితో గ్రామస్తులంతా కలిపి శిథిలాలను తొలగించి శవాలుగా మారిన నలుగురి బయటకు తీశారు అయితే అ కుటుం బంలో మిగిలింది ఒక్క అమ్మాయి మాత్రము నేడు అ బాలిక ఒంటరిగా మిగిలి తల్లిదండ్రులు, సోదరిమనుల కోసం విలపిస్తున్న తీరు అక్కడకు చేరిన వారిని కంట తడి పెట్టిస్తుంది.పోలీసులు కేసు నమోదు చేసుకుని శవపంచానామా చేయించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 670017
2nd Prize Rs.7000/- 54603
3rd Prize Rs.3500/-
25609 36372 38339 41532 44119
54570 54954 66699 84562 99572
4th Prize Rs.200/-
1095 1169 1182 1442 1722
2411 5280 5410 8464 9829
5th Prize Rs.100/-
0950 2574 3379 3656 4205
5830 7314 8160 9579 9773
6th Prize Rs.50/-
0156 2312 4424 5692 7295 8583
0310 2334 4456 5786 7297 8594
0315 2618 4664 5861 7540 8689
0411 2715 4856 5971 7696 8750
0638 2815 4885 6052 7774 8854
0719 2817 4934 6139 7833 8909
0780 2995 5045 6215 7841 8967
0790 3195 5101 6385 7941 9143
0870 3400 5127 6450 8149 9227
0946 3508 5240 6466 8170 9302
0973 3600 5322 6547 8239 9461
0975 3631 5440 6572 8245 9509
1035 3652 5451 6741 8257 9700
1330 3660 5619 6760 8288 9732
1347 3851 5650 7023 8289 9963
1516 4237 5667 7039 8299
1783 4291 5679 7205 8549

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 060411
2nd Prize Rs.7000/- 23571
3rd Prize Rs.3500/-
20882 27932 45643 46978 57752
60529 87221 87364 97111 97244
4th Prize Rs.200/-
0263 0359 0673 1409 3181
6561 6648 6699 6915 8182
5th Prize Rs.100/-
0327 1434 2235 3309 3927
5616 5626 7059 8292 8654
6th Prize Rs.50/-
0107 1414 3241 4759 7074 8481
0232 1651 3261 5089 7223 8505
0257 1736 3283 5097 7359 8617
0295 2057 3374 5101 7531 8692
0469 2183 3430 5108 7650 8702
0511 2333 3703 5109 7694 8769
0627 2352 3734 5201 7756 8802
0741 2405 3775 5375 7759 8986
0767 2421 3866 5476 7934 9038
0852 2472 4075 5534 7946 9215
0895 2578 4156 5606 7957 9646
0930 2592 4242 5647 8116 9670
1009 2897 4477 6004 8160 9678
1042 3020 4479 6157 8221 9789
1147 3098 4528 6357 8461 9973
1252 3188 4714 6836 8466
1383 3225 4744 6956 8471

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 619830
2nd Prize Rs.7000/- 29803
3rd Prize Rs.3500/-
11934 17348 19350 21304 26610
30123 63157 73422 91664 93616
4th Prize Rs.200/-
0472 1981 2558 4644 5216
6322 6388 7484 8256 9298
5th Prize Rs.100/-
0080 0260 2062 3316 4569
6458 6824 7755 9213 9290
6th Prize Rs.50/-
0108 1537 2910 4516 6636 8088
0156 1569 2972 4518 6878 8136
0221 1611 3007 4543 6891 8346
0403 1847 3456 4608 7095 8382
0430 1866 3489 5052 7194 8773
0449 1923 3513 5141 7209 8815
0507 1967 3550 5142 7436 8970
0514 2061 3563 5212 7453 9160
0562 2118 3583 5231 7552 9172
0730 2386 3591 5261 7601 9301
0736 2555 3594 5766 7613 9412
0882 2606 3814 6150 7743 9504
1017 2618 3842 6257 7745 9628
1127 2659 4093 6305 7790 9667
1271 2736 4155 6383 7970 9827
1498 2809 4304 6392 8009
1499 2830 4333 6632 8085

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 328412
2nd Prize Rs.7000/- 99060
3rd Prize Rs.3500/-
04120 04257 16186 21790 40956
49990 51572 56735 61314 63783
4th Prize Rs.200/-
0033 0545 1460 2441 2845
3299 4676 4734 4967 8494
5th Prize Rs.100/-
0157 2119 3027 3757 4145
5964 7604 8141 8674 9857
6th Prize Rs.50/-
0012 1394 3310 4274 6216 8559
0180 1740 3350 4327 6487 8671
0192 1891 3352 4337 6577 8730
0480 1915 3414 4457 6640 9006
0490 1963 3515 4871 6761 9044
0510 2047 3559 4904 6889 9212
0532 2071 3574 5132 6904 9499
0559 2168 3641 5150 7294 9565
0855 2381 3702 5161 7358 9577
0904 2445 3722 5417 7605 9588
0912 2653 3761 5685 7824 9621
1049 2899 3776 5713 7825 9753
1201 2970 3931 5790 8131 9769
1254 3055 3974 5803 8449 9789
1256 3109 3987 5982 8478 9945
1290 3165 4008 6046 8484
1353 3297 4044 6141 8548

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 923819
2nd Prize Rs.7000/- 48797
3rd Prize Rs.3500/-
17187 25979 26580 36405 54766
59561 72070 87015 88387 93228
4th Prize Rs.200/-
0231 1660 3456 3771 4347
4361 7080 7263 8114 9153
5th Prize Rs.100/-
1525 2278 3909 4324 5364
5965 6744 7788 8345 9316

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 493658
2nd Prize Rs.7000/- 30834
3rd Prize Rs.3500/-
03792 13107 21869 28501 31601
71599 83321 84885 87318 92124
4th Prize Rs.200/-
0100 1408 2482 2772 4046
4146 5424 6723 9097 9404
5th Prize Rs.100/-
0006 2990 4933 5145 5364
5454 6201 8113 9243 9732

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 728952
2nd Prize Rs.7000/- 07470
3rd Prize Rs.3500/-
15411 18282 19325 42167 46456
47711 53179 54674 57888 70164
4th Prize Rs.200/-
0373 0741 2440 3335 3969
4321 4679 5475 5943 8914
5th Prize Rs.100/-
0236 1699 3046 3308 3686
3771 5087 5145 6104 8887
6th Prize Rs.50/-
0085 1627 2774 4300 6533 8372
0089 1643 2797 4426 6553 8654
0447 1650 2832 4466 6789 8687
0537 1881 2945 4734 6939 8701
0668 1926 2989 4784 7116 8747
0706 1977 2992 4881 7319 9063
0723 2203 3058 5207 7323 9100
0816 2231 3440 5364 7608 9177
0831 2344 3446 5469 7917 9293
0885 2381 3545 5623 7973 9373
0896 2393 3606 5749 8002 9404
1040 2571 3738 6063 8003 9675
1112 2623 3808 6164 8118 9764
1224 2629 3847 6182 8189 9902
1244 2685 3915 6184 8233 9936
1388 2687 3971 6290 8286
1434 2750 4279 6412 8330

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 136701
2nd Prize Rs.7000/- 08693
3rd Prize Rs.3500/-
25022 44897 68405 71638 73996
74578 86784 92501 93185 96888
4th Prize Rs.200/-
1375 1746 2927 4881 6116
6393 6944 7052 8710 8888
5th Prize Rs.100/-
0207 0287 0376 1494 4271
4669 4715 5694 5794 9790
6th Prize Rs.50/-
0025 1625 3411 5282 7239 8918
0156 1631 3454 5963 7382 8999
0208 2099 3483 6063 7583 9091
0226 2131 3527 6236 7662 9387
0329 2172 3864 6306 7721 9515
0360 2186 4119 6348 7735 9573
0454 2430 4155 6416 7760 9601
0472 2597 4241 6432 7785 9637
0566 2891 4249 6474 8041 9638
0835 2919 4499 6565 8156 9772
0855 2951 4541 6815 8307 9781
0877 3036 4552 7069 8376 9920
0966 3267 4764 7083 8406 9927
1116 3268 4919 7119 8426 9948
1181 3280 5177 7136 8517 9998
1396 3317 5184 7178 8750
1489 3386 5235 7208 8867

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 638109
2nd Prize Rs.7000/- 84710
3rd Prize Rs.3500/-
16424 27501 38566 49195 49370
51235 51806 62840 73935 95996
4th Prize Rs.200/-
0941 1224 1693 2278 3070
3648 5394 8360 9304 9863
5th Prize Rs.100/-
0170 0338 0626 1826 2400
3394 3816 4066 4109 5240
6th Prize Rs.50/-
0056 2459 4234 5232 6322 9077
0070 2639 4457 5290 6498 9101
0518 2686 4495 5291 6843 9200
0529 2748 4591 5460 6893 9221
1198 2767 4596 5557 6928 9227
1199 2878 4634 5626 6939 9340
1284 2901 4656 5689 7134 9379
1403 3043 4746 5784 7196 9411
1576 3186 4755 5855 7458 9431
1625 3223 4881 5953 7617 9563
1710 3575 4882 5975 7747 9621
1756 3609 4894 6074 8124 9674
2064 3737 5006 6087 8414 9828
2070 3756 5017 6112 8454 9831
2077 3786 5045 6198 8515 9859
2093 3843 5191 6254 8780
2238 3925 5216 6294 8954
6th Prize Rs.50/-
0027 1135 3023 4562 6122 8116
0037 1140 3076 4691 6197 8289
0099 1176 3123 4697 6244 8507
0129 1254 3243 4707 6616 8549
0328 1287 3306 4790 6787 8622
0331 1501 3322 5172 6812 8775
0416 1620 3492 5204 6886 9020
0597 1682 3585 5256 7086 9311
0623 2088 3686 5335 7191 9527
0660 2246 3736 5392 7212 9707
0666 2426 3750 5633 7317 9710
0764 2565 4170 5682 7338 9715
0872 2622 4181 5835 7657 9815
0882 2644 4236 5891 7773 9959
0965 2776 4312 5917 7904 9974
0976 2777 4456 5942 7993
1068 2955 4550 6046 8054

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 859914
2nd Prize Rs.7000/- 72229
3rd Prize Rs.3500/-
15101 26282 26841 37160 37979
48970 61290 83127 83988 94593
4th Prize Rs.200/-
0227 0623 1085 4986 5298
6679 6877 8888 9005 9698
5th Prize Rs.100/-
0046 0290 0567 2286 2400
4161 4270 7073 8292 8966
6th Prize Rs.50/-
0075 2025 3620 5440 6871 8058
0082 2041 3732 5528 6939 8228
0455 2043 3733 5782 6971 8394
0714 2088 3896 5784 7009 8401
0748 2152 3919 5807 7230 8487
0754 2192 3943 6066 7235 8530
0797 2203 4154 6189 7518 8579
0803 2289 4264 6197 7587 8655
0874 2449 4394 6243 7604 8704
1108 2548 4509 6335 7691 8793
1213 2564 4652 6431 7704 9264
1505 2793 4764 6585 7711 9268
1580 2820 4879 6593 7892 9456
1595 2929 4924 6601 7900 9678
1715 3077 5204 6649 7910 9889
1749 3080 5244 6681 7912
1796 3272 5280 6829 7967
6th Prize Rs.50/-
0065 1828 3437 4888 6483 8970
0187 1992 3752 5026 6571 9067
0307 2079 3818 5163 6592 9126
0558 2148 3840 5232 6862 9222
0615 2169 3963 5376 6879 9374
0866 2313 4014 5396 7027 9436
1077 2348 4089 5435 7097 9438
1106 2454 4110 5472 7180 9464
1300 2455 4126 5558 7984 9605
1333 2646 4234 5814 8130 9615
1356 2712 4299 6039 8221 9657
1376 2803 4373 6042 8222 9664
1560 2844 4442 6102 8428 9851
1592 2899 4612 6215 8562 9956
1617 2906 4672 6327 8589 9967
1676 2932 4812 6369 8808
1708 3254 4833 6383 8834

# ‘క్రడా’ పరిధి పెంపు

>> నిర్మాణం విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. ఈ విషయంలో తిరిగి సింగపూర్ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించామన్నారు, రాజధాని నగరం ఎంతవరకు ఉంటే అంతవరకు కరకట్ట రోడ్డు నిర్మాణం ఉంటుందన్నారు. అమరావతిలోని ఈ-5, 11,13,15 రోడ్లను ఎన్‌హెచ్‌కు కలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతికి ఈఆర్‌ఆర్, ఓఆర్‌ఆర్‌లు ఉంటాయన్నారు. అమరావతిని కనెక్టు చేసేలా కృష్ణానదిపై ఆరు బ్రిడ్జిలు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో పురపాలక శాఖమంత్రి పి.నారాయణ,సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఐకానిక్ బ్రిడ్జిల నిర్మాణమే చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్-5జోన్ అంశం ప్రస్తుతం కోర్టులో ఉందన్నారు. న్యాయపరిశీలన అనంతరం దానిపై తదుపరి కార్యాచరణ చేపడ తామన్నారు. స్టార్టప్ ఏరియాపై సింగపూర్ ప్రభుత్వాన్ని తిరిగి సంప్రదించాలని అథారిటీ సమావేశంలో నిర్ణయించారు. సమావేశ నిర్ణయాలను సచివాలయం మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

# ఐటిడిఎ, ఐసిడిఎస్‌ల ప్రక్షాళన

>> సాగునీరు, విద్యార్ది గిరిజన ప్రాంతాల్లో మా ప్రథమ ప్రాధాన్యం అన్నారు. గిరిజన హాస్టళ్ళలో వర్షాలు కురిసి నప్పుడు జబ్బుల బారిన పడుతున్నారు. దీనితో ఏఎన్‌ఎంలను గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వేస్తున్నామన్నారు. 544 పాఠశాలలో వారిని నియమిస్తున్నామన్నారు. ప్రస్తుతం దగ్గరల్లో ఉన్న ఏఎన్‌ఎంలను డిప్యూటేషన్‌పై హాస్టళ్ళకు పంపుతామన్నారు. తనకు ఇచ్చిన శాఖలు చాలా కీలకమైనవన్నారు. శాఖలో ఇబ్బందులుంటే తెలియచేస్తే పరిష్కరిస్తానన్నారు. ఇప్పటికే దార్శినీకుడు చంద్రబాబు క్షణం తీరిక లేకుండా అభివృద్దిపై దృష్టి పెట్టారన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎవ్వరికైనా అనారోగ్యం వస్తే డోలీలపై మోసుకుని రావడం ఇప్పటికి ప్రచురణ, ప్రసార మాధ్యమాల్లో చూస్తున్నామన్నారు. గిరిజన మారుమూల ప్రాం తాలకు అత్యావసరసేవా వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు. అవసరతను బట్టి ద్విచక్ర అంబు లెన్స్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి అధికారులు పాల్గొన్నారు.

# విస్తృత స్థాయిలో సౌర విద్యుదుత్పత్తి

>> సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. రాష్ట్రంలో విస్తృత స్ధాయిలో సౌర విద్యుత్తు ఉత్పతికి కార్యచరణ అవసరమన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి సరఫరా, యూనిట్ విద్యుత్ తయారీకి అవుతున్న వ్యయం, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. అదే విధంగా థర్మల్, జల విద్యుత్, సోలార్, విండ్ వంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు త్వరలో అందుబాటులోకి రానున్న విద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితులపైనా సమీక్షించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విధానంపై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవన్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులను సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎం కార్యదర్శి ఏ.వీ.రాజమౌళి, ఏపీ జెన్,కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జె ఎండీకీర్తి ఆరిథకశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, కెపిఎంజి ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క రోజులో 97.54% పింఛన్లు పంపిణీ

>> ప్రభుత్వంలో భాగం, ప్రజలకు ఏ మంచి చేయాలన్నా వారే కీలకం, అలాంటి వర్గానికి కుడా ఒకటో తేదినే జీతాలు అందజేసాం, రిటైర్డ్ ఉద్యోగులకు ఫించన్ చెల్లించామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, అనేక సమస్యలు ఉన్నా రూ.5300 కోట్లు విడుదల చేసి, వారికి దక్కాల్సిన జీతం ఒకటో తేదినే చెల్లించామన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉద్యోగులతో పనిచేయిం చుకో వడమే కాదు, వారి సంక్షేమం చూసే, గౌరవం ఇచ్చే ప్రభుత్వం మాది, కలిసి కష్టపడదామన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మారుద్దామని పిలుపు నిస్తున్నామన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స ఎంపిక


>> ఆగస్టు 14న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఆగస్టు 16వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఆగస్టు 30న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిదిలో విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల మున్సిపల్ కార్పొరేషన్లు, జెడ్పీ, ఎంపీపీ సభ్యులు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. సెప్టెంబరు 3న కోట్ల లెక్కింపు ఉంటుంది.

# వైఎస్సార్సీనేత వల్లభనేని వంశీ అరెస్ట్

>> దీంతో వంశీ వాహనాన్ని పోలీసులు గమనించారు. వాహనాన్ని అనుసరించి ఇంటికి సమీపంలోనే అరెస్ట్ చేశారు. కాగా గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ 71 ఉన్నారు ఈ కేసులో ఇప్పటివరకు 21 మందిని పోలీసులు అరోస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో చాలా మంది దాడికి ప్రోద్బలం ఇచ్చింది వల్లభనేని వంశీయేనని వాంగ్మూలం ఇచ్చారు. దీంతో వంశీని ఈ కేసులో ఏ-1 గా మార్చాలని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆయనని అరెస్ట్ చేశారు.

# సమన్వయం పెంచాలి

>> ద్రౌపది ముర్ము శుక్రవారం రాష్ట్రపతిభవన్‌లో ప్రారంభించారు. జాతీయ లక్ష్యాలు చేరుకునేందుకు నిర్దేశించుకున్న అంశాలను జాగ్రత్తగా పాటించడంలో గవర్నర్లు కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి సూచించారు. రెండురోజుల సదస్సులో ఆకళింపు చేసుకున్న అంశాలు వారి పనితీరుకు కొంత సాయం చేస్తాయనిగవర్నర్లకు ఎంతో మేలుచేయగలమని ఆకాక్షించారు. కొత్తన్యాయ చట్టాలను అమలుచేయడంద్వారా న్యాయవ్యవస్థలో ఒక కొత్తశకం ప్రారంభించినట్లయిందని రాష్ట్రపతి ముర్ము అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు వివిధ కేంద్ర సంస్థలు మరింత సమన్వయంతోపనిచేయాలని, అన్ని రాష్ట్రాల్లోను ఇది అనివార్యం అవుతుందని, అందుకు గవర్నర్లు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఉన్నత విద్యలో నాణ్యతాప్రమాణాలు పెరగడం మనకు ఎంతో గర్వకారణమని, దీనివల్ల వ్యక్తులు తమంత తాము అభివృద్ధిలోకి వెళ్లేందుకు దోహదం చేస్తుందని, సామాజిక మార్పులు సంభవిస్తాయని, ఆర్థికప్రగతికి దోహదం చేస్తుందని అన్నారు. నిరుపేదలఅభ్యున్నతికి కేంద్రం ఎక్కువ ప్రాధాన్యత నిస్తోందని, సరిహద్దుల భద్రత కీలకంగా పరిగణించిందని అణగారిన వర్గాలు, సుదూర ప్రాంతాల జనావళి అభ్యున్నతికి ఎక్కువ కృషి చేస్తోందన్నారు. యువత అభివృద్ధి, యువత ఆధారిత అభివృద్ధి దేశానికి ఎంతో అవసరమని, నిర్మాణాత్మక ప్రగతికియువత కృషి కీలకం అవుతున్నదన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠభారత్‌పై మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రజలమధ్య అనుసంధానం పెరుగుతుందని, జాతీయ సమైక్యతను మరింత పెంపొందించేందుకు గవర్నర్లు కృషిచేయాలన్నారు. ప్రారంభ సదస్సులో ప్రధానినరేంద్రమోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకడ్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు కూడా హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ కేంద్రరాష్ట్రాలమధ్య వారదిగా గవర్నర్లువ్యవహరిచాలని సూచించారు. సామాజిక సంస్థలు, ప్రజలతో తరచూ చర్చిస్తూ అణగారిన వర్గాలకు ప్రభుత్వ సేవలు అందించడంలో కీలకంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రప్రజల సంక్షేమంలో గవర్నర్ల పాత్ర ఎంతో కీలకమని ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో మరింత కీలకమవుతుందని ప్రధాని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ గవర్నర్లు తరచూ జిల్లాలు, గ్రామాలను సందర్శించి ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకంపెంచాలని సూచించారు.



చందనా జయరామ్‌తో సీఎం చంద్రబాబు

# చందనా జయరాంకు సిఎం చంద్రబాబు అభినందన

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం ఎంకెపురానికి చెందిన చందనా జయరాం మిస్ యూనివర్స్- ఇండియాకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికయ్యారు. ఆమె శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం చంద్రబాబును ఆయన ఛాంబర్‌లో కలుసుకున్నారు. ఆమెను చంద్రబాబు సముచిత రీతిన సత్కరించి, అభినందించారు. మిస్ యూనివర్స్ ఇండియాలో టైటిల్ గెలుచుకోవాలని ఆకాంక్షించారు. చందనా జయరాం హైదరాబాద్‌లో జరిగిన మిస్ యూనివర్స్-ఇండియా అర్హత పోటీల్లో ఆంధ్రా నుంచి ఎంపికయ్యారు. ముంబయిలో మిస్‌యూనివర్స్- ఇండియా టైటిల్ పోటీలో చందన పాల్గొంటారు.

# జెసి ప్రభాకర్‌రెడ్డికి గుండెపోటు

## తృటిలో తప్పిన ప్రాణాపాయం స్టంట్లు వేసిన డాక్టర్లు

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డికి తృటిలో ప్రాణాపాయం తప్పింది. గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో హుటాహుటిన చేర్పించి శస్త్ర చికిత్స చేసి స్టంట్లు వేసి ప్రాణాపాయం నుంచి వైద్యులు గట్టెక్కించినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో జెసి ప్రభాకర్‌రెడ్డికి శస్త్ర చికిత్సలు చేసినట్లు తెలియవచ్చింది. 15 రోజులపాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించడంతో హైదరాబాద్ శివారులోని ఓ రిసార్ట్‌లో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. జెసి ప్రభాకర్‌రెడ్డికి గుండె నొప్పి రావడంతో సాదాసీదాగా ఓ ప్రైవేట్ ఆసుపత్రికి గుండెకు సంబంధించి వివిధ పరీక్షలు చేయించుకున్నారు. ఆ పరీక్ష రిపోర్టును బట్టి పరిస్థితి తీవ్రంగా ఉందని



గుండెకు స్టంట్లు వేయాలని వైద్యులు చెప్పడంతో తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి స్వయంగా జెసి ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వ హిం చినట్లు సమాచారం. ప్రస్తు తం హైదరాబాద్ లోని టిడిపి నేతలు జెసి అస్మిత్‌రెడ్డి, జెసి ప్రభాకర్‌రెడ్డి ఇళ్లల్లో జెసి ప్రభాకర్‌రెడ్డిని ఉంచితే తాడిపత్రి ప్రాంతం నుంచి అభిమానులు, నాయకులు వస్తారన్న కారణంతో రహస్యంగా ఒక రిసార్ట్‌లో జెసి ప్రభాకర్‌రెడ్డిని ఉంచినట్లు తెలియవచ్చింది. ఓ వీడియో ద్వారా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యం బాగుందని 15 రోజుల పాటు డాక్టర్లువిశ్రాంతి తీసుకోవాలనిచెప్పారని, అందులో భాగంగా విశ్రాంతిలోఉన్నానని, నన్ను కలిసేందుకురావద్దని చెప్పడం గమనించ దగ్గ విషయం.

# అక్టోబరు 1 నుంచి కొత్త మద్యం విధానం

>> పేదలకు అందుబాటులో మద్యం లభించే విధంగా చూడటంతో పాటు డీఆడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసన సభ్యులు సల హాలు, సూచనలు ఇవ్వాలన్నారు. తప్పుచేసిన వాళ్ళను కఠినంగా శిక్షిస్తేనే మళ్ళీ తప్పకుండా ఉం టుందన్నారు. మంత్రులు అంతా వారి శాఖల్లోని అవకతవకల్ని బయటకు తీయాలని చంద్రబాబు సూచించారు. మద్యం అమ్మకాల్లో ఇల్లీగల్ కలెక్షన్ల ద్వారానే మొత్తం రూ.3వేల కోట్లుకుపైగా నష్టం జరిగిందన్నారు. రూ.లక్షకోట్ల మద్యం అమ్మకాలు జరిగితే కేవలం రూ.630కోట్లు మాత్రమే డిజిటల్ అమ్మకాలు జరిగాయన్నారు. నాసిరకం మద్యం ద్వారా కిడ్నీ వ్యాధులు 54శాతం, లివరు వ్యాధుల 52శాతం పెరిగాయన్నారు. మద్యం నిషేదిస్తామన్నారు. మద్యం ఆదాయం తాకట్టు పెట్టారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద మద్యం కుంభకోణం ఎక్కడా జరుగలేదన్నారు.

**పౌరసరఫరాల శాఖలో అవినీతి తిమింగాలను వదిలిపెట్టం:** పౌరసరఫరాలశాఖలో అవినీతి తిమింగాలను వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సచివాలయంలో పౌరసరఫరా శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం హయంలో ఒకే కుటుంబ రేషన్ బియ్యం విషయంలో చేసిన ఆర్థిక అరాచకత్వాన్ని నియంత్రిస్తామన్నారు. దోషులు ఎంతటి వారైన బయటకు లాగుతామన్నారు. పౌరసరఫరా వ్యవస్థను గాటిలో పెట్టే దిశలో మంత్రి నాదెండ్ల చేస్తున్న కృషిని సీఎం చంద్రబాబు అభినందించారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో తీసుకుని వచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. బియ్యం, కందిపప్పు,స్టీమ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గించాలని నిర్ణయించింది. బహిరంగ మార్కెట్లో కిలో కంది పప్పు రూ.160ఉండగా, ఆ ధరను రూ.150కి తగ్గిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేసారు. బియ్యం ధరను రూ.48నుంచి రూ.47కి స్వల్పంగా తగ్గిస్తున్నట్లు తెలిపారు. తగ్గించిన ధరలను వెంటనే అమలులోకి వచ్చే విధంగా జిల్లా కలెక్టర్లు. జాయింట్ కలెక్టరు. ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువులను తగ్గించడం ఇది రెండవ పర్యాయం. ప్రస్తుతం బియ్యం,కండిపప్పు ధరలను అదు పులో చేసిన ప్రభుత్వం ఉల్లి,టమోటో, మం చినూనె చింతపండు ధరలను తగ్గించి విక్రయించే దిశలో చర్యలు తీసుకుంటుంది.

## వారం - వర్జ్యం

తేది : 03-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి మ.3.51
పునర్వసు ఉ11.58
వర్జ్యం రా.8.27-10.09
దు.ఉ.5.55-7.35
శుభసమయం : ఉ.7.40-8.10
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మీ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించి ప్రశంసలు పొందుతారు. వాహనయోగం.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**మిథునం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. సన్నిహితుల నుండి సాయం అందుతుంది.

**కర్కాటకం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**సింహం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆశ్చర్య పరుస్తుంది. వస్తువుల కొనుగోలు.

**తుల :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.

**ధనుస్సు:** ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారుతారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:** కాంట్రాక్టులు దక్కుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం :** అనుకున్న పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయి.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సన్నిహితుల సాయంతో ముందడుగు వేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## చంద్రబాబు ప్రజావేదిక నిర్వహించిన తీరు భేష్

**- సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి**

**మడకశిర టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త** ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై సిడబ్ల్యూసి సభ్యులుఎన్.రఘువీరారెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. హంగు ఆర్భాటం లేకుండా ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. శుక్రవారం ఈ మేరకు రఘువీరారెడ్డి తన గ్రామంలో ఒక వీడియోను విడుదల చేశారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మడకశిర సమీపంలోని కె.గుండుమల గ్రామాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ కార్యక్రమానికి బలవంతపు జన సమీకరణ చేయకుండా ప్రజలతో నేరుగా మాట్లాడి, జనం స్థితిగతులను తెలుసుకోవడం అభినందనీయం అని రఘువీరారెడ్డి తెలిపారు. పది సంవత్సరాలుగా మడకశిర నియోజకవర్గ ప్రజలు అనేక సమస్యలను భరిస్తూ వచ్చారని, వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా కల్పిస్తూ పలు హామీలు ఇవ్వడం సంతోషకరం అన్నారు. ప్రధానంగా వక్క రైతులకు తాగునీరు, సాగునీరు సమస్య పరిష్కారానికి ఉపాధి అవకాశాలు కల్పన చేసి, వలస వెళ్లిన కూలీలను తిరిగి మడకశిరకు రప్పించే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబునాయుడు చెప్పడం మరింత సంతోషకరమన్నారు.



# అవయవదానం చేసిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం

**- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ ఆగస్టు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరగాలి, జీవన్ దాన్‌తో మరొక వ్యక్తికి పునఃజన్మ నివ్వచ్చునని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. జీవన్ దాన్ ఆధ్వర్యంలో జాతీయ అవయవదాన వారోత్స వాల్లో భాగంగా అవయవదానంపై అవగాహన సదస్సును విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజానికి మంచి చేయాలన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలని, అవయవదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శరీరం శాశ్వతం కాదని, ఎప్పటికైనా మట్టిలో కలిసిపోతుందని, అదే అవయవదానం చేస్తే ఒక్కొక్కరు 8 మందికి ప్రాణదానం చేయవచ్చున్నారు. దేశంలో కొన్ని మతాచారాలు ప్రకారం అవయవదానం చేస్తే జీవుడు దైవంలో ఐక్యం అవ్వడనుకుంటున్నారని కాని సాటి మనిషి ప్రాణం నిలబెడితే ఆ దైవం కూడా వారి వెంట ఉంటాడని గుర్తు చేశారు. తీసుకోవడానికి లేని ఇబ్బంది ఇవ్వడానికి ఎందుకు అడ్డం వస్తుందని ప్రశ్నించారు. సమాజం కోసం పాటు పడిన మహోన్నత వ్యక్తులను ఇప్పటికీ మనం గుర్తుచేసుకుంటున్నామన్నారు. వారి బాటలోనే మనం నడవాలని నలుగురికి సాయపడాలని మంత్రి సత్యకుమార్ సూచించారు. ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చిన ఘనత జగన్ మూటగట్టుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దశాబ్ద కాలంకు పైగా నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో దాతలు ముందుకు వస్తున్నారని అలాగే అవయవదానంపై అవగాహన కల్పించి దాతల సంఖ్య వందల నుండి వేలకు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం అవయవదానం చేసిన కుటుంబ సభ్యులను వేదికపై మంత్రి చేతుల మీదుగా ఘన సత్కారం చేశారు. ముందుగా విజయవాడ పట్టణంలోని ఏలూరు లాకుల నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు వాలంటీర్లు పట్టణంలోని వైద్యకళాశాలల పారా మెడికల్ స్టాఫ్ నర్సింగ్ స్టాఫ్ వాకథాన్ నిర్వహించారు. కార్యక్రమంలో జీవన్ దాన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం, గుంటూరు, విజయవాడ జీజీహెచ్ సూపరింటెంట్లు డాక్టర్ వై. కిరణ్ కుమార్, డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, వైద్యులు, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## నిర్దేశిత సమయానికి దర్శనానికి రండి

- తిరుపతిలోనూ భక్తులకు తిరుమల సమాచారం
- టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు,వెంకయ్యచౌదరి



**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం పలు రకాలుగా టిక్కెట్లు,టోకెన్లు కలిగిన భక్తులు తిరుమలకు నిర్ధేశిత సమయం ప్రకారమే క్యూ లైన్లలోకి చేరుకోవాలని టిటిడి ఇఒ జె, శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కోరారు. ముఖ్యంగా సర్వ దర్శనం ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు, దివ్యదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు పెద్దసంఖ్యలో ముందుగానే తిరుమలకు చేరుకుని ఆరుబయట వేచివుండి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేగాక కొందరు భక్తులు సాధారణసర్వదర్శనంలో ముందుగానే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకుని గంటల తరబడి నిరీక్షిస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈనిరీక్షణ సమయాన్ని తగ్గించేందుకు వీలుగా భక్తులు సమయపాలన పాటించాలని సూచించారు. శుక్రవారం ఉదయం డయల్ యువర్ ఇఒ కార్యక్రమం అనంతరం తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీతో వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, క్యూలైన్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ భక్తులు టోకెన్లను, సూచించిన సమయాన్ని తనిఖీ చేశారు. భక్తులు ముందుగా తిరుమలకు చేరుకుని ఇబ్బందులు పడకుండా తిరుపతి స్థానిక ఆలయాల సందర్శన ,తిరుమలలోని ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించవచ్చని తెలిపారు. క్యూకాంప్లెక్స్‌లో భక్తులతో మమేకమై మాట్లాడారు. ఎన్నిగంటలకు కంపార్టుమెంట్లలోనికి చేరుకున్నారు, వారికి సకాలంలో అన్నప్రసాదాలు, పాలు, కాఫీ అందాయా అని తెలుసుకున్నారు. తిరుమలలో భక్తుల సమాచారం. దర్శనం వివరాలు ఇప్పటికే ఐదు భాషల్లో ప్రసారం చేస్తున్నామన్నారు. తిరుపతిలో అలిపిరి, భూదేవి కాంప్లెక్స్, విష్ణునివాసం, శ్రీనివాసం ప్రాంతాల్లో కూడా ఈ ప్రసారం ప్రకటన చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

శుక్రవారం సాయంత్రం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో ఉన్న సదుపాయాలను తనిఖీ చేశారు.

కంపార్టుమెంట్లలో ఉన్న ఉచిత టెలిఫోన్ సదుపాయం, ఎస్వీబిసి ప్రసారాలు, ఎన్ని గంటల సమయం పడుతుంది అనే వివరాలు పై క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ తనిఖీల్లో ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, కేటరింగ్ అధికారి శాస్త్రి, ఏవిఎస్ఒ సాయిగిరిధర్ ఉన్నారు.

# సిఎంను ఒప్పించి ప్రత్యేక నిధులు సాధిస్తాం

## పారిశుద్ధ్యం, రోడ్లకు అత్యధిక ప్రాధాన్యత:ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని శుక్రవారం శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పట్టణంలోని ప్రధాన మురుగునీటి కాలువ అయిన ఓటేరు కాల్వను శాసనసభ్యుడు అధికారులతో కలసి పరిశీలించారు.శ్రీకాళహస్తిలో పారిశుద్ధ్యంకు సంబంధించి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే పుణ్యక్షేత్రంలో పనులకు రూ.59.75లక్షల నిధులు ప్రత్యేక గ్రాంటుగా మంజూరు చేసారని ఎంఎల్ఏ వివరించారు.

**ఓటేరుకాలువ పరిశీలన:** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని మురుగునీరు,వరదనీరు స్వర్ణముఖిలో కలవటానికి ఓటేరు కాలువ ప్రధాన మార్గం ఈకాలువను శుక్రవారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, కమిషనర్ ఎం.రమేష్‌బాబు, ఇంజనీర్లు సింధూ, లలిత రాజకీయ పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. కాలువ ఆక్రమణలకు గురి కావటం గుర్తించారు. కాలువపై నిర్మాణాలు రావటం కాలువ తీయటానికి వీలు లేని పరిస్థితిని గుర్తించారు. అలాగే మురుగునీటి కాలువల్లో సిల్టు నిండి పోవటం, ప్లాస్టిక్ వ్యర్థాలు నిండటంను ఆయన గమనించారు. సినిమావీధి నుంచి చెంబేడు కాలువ, కన్నలి కాలువ వరకు ఆయన సుమారు రెండు కిలో మీటర్లు బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్, కమిషనర్ ఎం.రమేష్‌బాబు, మున్సిపల్ డిఇఇ,ఇతర అధికారులతో కలసి పరిశీలించారు. ఓటేరు కాలువ జంక్షన్ ఇటు కన్నలి చెరువుకు మరో వైపు చెంబేడు కాలువకు వెళ్ళు నీటిని పరిశీలించారు.

**ఎన్నికల నాటి హామీ నెరవేర్చుతున్నాము:** కాలువను దుస్థితిని గుర్తించిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను ఎన్నికల సమయంలో ఇక్కడ ప్రచారానికి వెళ్ళినపుడు ప్రజలు కాలువ ఉప్పొంగి పొర్లుతుందని వర్షం వస్తే కాలువ ఉప్పొంగి తాము పడవల్లో తేలి నట్టుంటున్నామని ప్రజలు మొరబెట్టుకున్నారన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని తాను గెలిచిన తరువాత సమయం దొరికినపుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళగా ఆయన వెంటనే మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ద్వారా ప్రత్యేక గ్రాంటుగా రూ.59.75లు మంజూరు చేసారన్నారు. ఈ నిధులతో నెల రోజుల లోపల కాలువను శుభ్రం చేస్తామన్నారు. 6.5 కిలో మీటర్ల కాలువను యుద్ధ ప్రాతిపదికపై కాలపరిమితితో చేపట్టా మన్నారు. పనుల్లో నాణ్యత,జవాబుదారి తనంతో నిర్వహించుటకు పనులు జరిగే సమయంలో డ్రోన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. అలాగేమున్సిపల్ పరిధిలో ఉన్న రోడ్లు గతుకుల మయంగా మారాయ న్నారు.వాటిని గుర్తించి అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టుటకు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించా మన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్,తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్,రావిళ్ళ మునిరాజానాయుడు, కంఠా రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మిన్నల్ రవి,మైనారిటి నాయకులు షాకీర్ అలి,జిలాని,కాసరం రమేష్, పాల్గొన్నారు.



ఓటేరు కాలువవీధిలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## బాలికపై స్కూల్ కరస్పాండెంట్ లైంగిక వేధింపులు

**- కుట్ర అంటున్న కుటుంబ సభ్యులు**
**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త ప్రతినిధి** మైనర్ బాలికపై లైంగిక వేదింపులకు పాల్పడిన సంఘటన శుక్రవారం నగరంఒల సంచలనం సృష్టించింది. వివరాల మేరకు.. స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ ఆంజినేయులుగౌడ్ నాలుగవ తరగతి చదువుతున్న ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని పోలీసులకు సమాచారం అందింది. సదరు బాలిక యధావిగా శుక్రవారం పాఠశాలకు హాజరైంది. అయితే చూడటానికి వచ్చిన తన పిన్ని వద్ద ప్రిన్సిపాల్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని చెప్పింది. దీంతో బాలిక పిన్ని వెంటనే టూటౌన్ పోలీసులకు సమాచారం అందించింది. వారు వెంటనే ఆంజినేయులు గౌడ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థి సంఘాలు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. అయితే ఈ విషయంలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. దాదాపు 80 సంవత్సరాల వయసు గల తమ తండ్రి ఇన్నేళ్ల విద్యా చరిత్రలో ఎలాంటి మచ్చా లేదని ఆంజినేయులు గౌడ్ పెద్దకుమారుడు చెబుతున్నారు. ఇటీవల కాలంలో కొందరు తమ విద్యా సంస్థను అమ్మాలని డిమాండ్ చేశారని, అందుకు ఒప్పుకోకపోవడంతోనే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## వారాంతం సెలవులతో తిరుమల భక్తజనసంద్రం




**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:**వరుసగా రెండురోజులు సెలవులు కావడంతో వేంకటేశ్వరస్వామి దర్శనానికి శుక్రవారం ఉదయానికి భక్తులు తిరుమలకు పోటెత్తారు. భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్రనుండి తరలిరావడంతో ఉదయానికి తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయాయి. సర్వ దర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఎనిమిది గంటలు సమయం కేటాయిస్తున్నారు. శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

శుక్రవారం ఉదయం వరకు 61,465మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 3.66కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

## అక్రమ ఇసుకపై 'సుప్రీం' విచారణ 31కి వాయిదా

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వ హయంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.ఈ అంశంపై తాజా నివేదికలతో ఏపీ ప్రభుత్వం,కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అఫిడవిట్లు దాఖలు చేసాయి.అనంతరం సుప్రీంకోర్టు విచారణను ఆగస్టు 31కి వాయిదా వేసింది.ఇప్పటికే 8 జిల్లాల్లో తనిఖీలు జరిపామని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ అఫిడవిట్‌లో పేర్కొంది. తనిఖీల్లో తేలిన విషయాలన్ని కోర్టు ముందు ఉంచామని అదనపు సోలిసిటర్ జనరల్ తెలిపారు.ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన జేపీ వెంచర్స్‌ను వదిలిపెట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

## కొనసాగుతున్న జాతీయ స్పేస్‌డే కార్యక్రమాలు



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 2 ప్రభాతవార్త** ఇస్రో షార్ ఆధ్వర్యంలో దేశంలోని కొన్ని ముఖ్య పట్టణాల్లో జరుగుతున్న స్పేస్‌డే కార్యక్రమాలు ఇంకా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ ఉత్సవాలలో భాగంగా తడకు సమీపంలోని తమిళనాడుకు చెందిన తిరువళ్లూరులో ముగింపు ఉత్సవాలు పూర్తి చేశారు. ఇప్పటికే పుదుచ్చేరి, ఒరిస్సా, గుంటూరులలో కార్యక్రమాలు జరిపారు. ఆగస్టు 23న ఇందుకు సంబంధించి జాతీయ స్థాయిలో ఘనంగా ఈ కార్యక్రమాలు జరపనున్నట్లు, ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా పాల్గొనేలా కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమానికి శ్రీహరికోటలోనూ ఏర్పాట్లు చేస్తున్నారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలు అనుమతించండి

## -'డయల్ యువర్ ఇఒ'కు భక్తుల ఫిర్యాదులు



**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తెలంగాణాప్రాంతం నుండి వస్తున్న భక్తులు తెస్తున్న ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలు అనుమతించాలని తెలంగాణ నుండి రాజేశ్ కోరారు. దీనిపై ఇఒ శ్యామలరావు సమాధానంగా ప్రస్తుతం స్వామివారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్‌నుండి వస్తున్న సిఫార్సులేఖలు మాత్రమే అనుమతిని స్తున్నామన్నారు. చిలకలూరిపేట నుండి లక్ష్మణ్ మాట్లాడుతూ తిరుమలలోని వసతి గదులలో ఎలుకలు ఉన్నాయని, శ్రీవారి ప్రసాదాలు గదుల్లో ఉంచితే తింటున్నాయన్నారు. అందువల్ల ఇంటికి తీసుకెళ్ళలేకపోతున్నామన్నారు. దీనిపై స్పందించిన ఇఒ వెంటనే టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, త్వరలోనే తనిఖీలు చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమానికి పలుప్రాంతాలనుండి భక్తులు ఫోన్‌ద్వారా తమ సమస్యలు, సూచనలు, సలహాలు, ఫిర్యాదులు చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ రామ్‌కుమార్,డిప్యూటీ ఇఒలు లోకనాథం, పి.హరీంద్రనాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇఒ శ్యామలరావు భక్తుల ప్రశ్నలకు సమాధానాలు, సలహాలకు అవసర మైన స్పందించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ టిటిడి ట్రస్ట్‌కు విరాళాలిచ్చిన దాతలను స్వామివారి దర్శనానికి ఎక్కడ నుండి పంపుతున్నారని అడిగారు.ఈ ప్రశ్నకు ఇఒ సమాధానమిస్తూ దాతలను సుపథం మార్గం నుండి భక్తులను దర్శనానికి అనుమతినిస్తు న్నామన్నారు. ప్రకాశంజిల్లానుండి చంద్రకిరణ్ మాట్లాడుతూ టిటిడి భక్తులకు అందిస్తున్న వసతి, దర్శనం, అన్నప్రసాదాలు సౌకర్యాలు మెరుగుపరచడం బావుందన్నారు. ఇఒ సమాధానంగా మీలాంటి భక్తుల ప్రశంసలు మాకు, ఉద్యోగులందరికీ స్పూర్తిని కలిగిస్తా యన్నారు. మరింత ఉత్సాహంతో భక్తులకు మెరుగైన సేవ లందించేలా చూస్తున్నామన్నారు. హైదరాబాద్ నుండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోవిందుని ఆలయంలోపల భక్తులను తోపులాట ఎక్కువగా ఉందని, ఆడవాళ్ళు,చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు. తోపులాట లేకుండా చూడాలని కోరారు. ఇందుకు సమా ధానంగా ఇఒ టిటిడి విజిలెన్స్‌విభాగం, అధి కారులు సమన్వయంతో చర్యలు తీసుకుం టారన్నారు. తెలంగాణా నుండి శ్రీనివాస్ మాట్లాడుతూ టిటిడి కల్యాణ మండపాలు అద్దెకు తీసుకుని ఆరులక్షల రూపాయలు ఖర్చుచేశామని, ఆధునీకరిం చామన్నారు. మా పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇందుకు ఇఒ శ్యామలరావు సానుకూలంగా స్పందిస్తూ కల్యాణమండపాల లీజు పాలసీని పరిశీలిస్తున్నామని, టిటిడి అధికారులు మీతో మాట్లాడుతారని తెలిపారు. మచిలీపట్నంనుండి పూర్ణ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి తిరుమలకు వచ్చిన భక్తుల్లో వయోవృద్దులు ఉన్నారని, ఆలయంలోపల ఎంతో దూరం నుండి స్వామివారిని చూడటం వల్ల సరిగా కని పించడంలేదని, సంతోషం లేదన్నారు. దగ్గరగా వీక్షించుకునే భాగ్యం కల్పిం చాలని కోరారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటం, రద్దీ ఎక్కువగా ఉండటంతో అది సాధ్యంకాదని, లడ్డూప్రసాదాల నాణ్యతను మరింత పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు.


## దివ్యానుభూతి కలిగించేలా తిరుమలయాత్ర

**-సెప్టెంబర్ నెలాఖరుకు బ్రహ్మోత్సవాల పనులు పూర్తి -ఐటి వ్యవస్థ మరింత బలోపేతం -'డయల్ యువర్ ఇఒ'లో శ్యామలరావు**

**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుప్రాంతాల నుండి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు తిరుమలయాత్ర ఒక దివ్యానుభూతి కల్పించేలా కృషి చేస్తున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. రోజువారీగా కొండకు వస్తున్న లక్షమంది భక్తులకు టిటిడి అందిస్తున్న స్వామివారి దర్శనం, వసతి, ఇతర సౌకర్యాలు మరింత మెరుగ్గా కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. అందరి సమన్వయంతో భక్తులందరికీ ఒక దివ్యానుభూతి కలిగేలా చూస్తామన్నారు. అక్టోబర్‌లో 4వతేదీ నుండి మొదలు కానున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు తొలిసారిగా శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం చక్కగా నిర్వహించారు. భక్తులు అడిగిన ప్రశ్నలకు సంయమనంతో సమాధానమిచ్చారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, విజిలెన్స్‌వింగ్ విఎస్ఒ రామ్‌కుమార్,డిప్యూటీ ఇఒలు లోకనాథం, పి.హరీంద్రనాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి చేపట్టిన ఈ కార్యక్రమానికి ముందు భక్తులనుద్దేశించి ఇఒ శ్యామలరావు మాట్లాడారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులకు సేవచేసేందుకు ఇటీవల టిటిడి ఇఒగా బాధ్యతలు స్వీకరించడం తన పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు మొదలయ్యా యన్నారు. సెప్టెంబర్ నెలాఖరుకు ఈ పనులు పూర్తవుతాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఈనెల 15వతేదీ నుండి 17వరకు స్వామివారికి సాలకట్ల పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఆలయంలో పరిచారకులు, అర్చకులు,యాత్రికులు, సిబ్బంది వల్ల తెలియక కొన్ని దోషాల నివృత్తికి ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు స్వామివారి పుష్కరిణి శుద్ధిచేసే పనులకు మూసివేయ దంజరిగిందన్నారు. ఇంకా గత నెలరోజులుగా తిరుమలలో తీసుకువచ్చిన మార్పులు, భక్తులకు సౌలభ్యంగా చేపట్టిన సౌకర్యాలు గురించి ఇఒ వివరించారు. క్యూలైన్లలో నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్నామ న్నారు. దళారులను ఏరివేసేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. హోటళ్లలో భక్తులకు సరసమైన ధరలకు రుచికరమైన ఆహారాన్ని అందించడమే టిటిడి లక్ష్యమని ఇఒ వెల్లడించారు. లడ్డూల నాణ్యత పెంచు తున్నా మ న్నారు. ఐటి వ్యవస్థను బలోపేతం చేసి ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు మరింత సులభంగా అందుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భక్తులు క్యూలైన్లలో వేచివుండే సమయాన్ని తగ్గించేందుకు కూడా ప్రణాళికలు రూపొందిం చామన్నారు. శ్రీవారి భక్తులకు నాణ్యతతో, రుచికరంగా అన్నప్రసాదాలు అందిస్తున్నా మన్నారు.

# కార్తికేయుని గ్రామోత్సవం: ఆడికృత్తిక మహోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన చెంగల్వరాయస్వామి, అనుబంధ ఆలయం అయిన కుమారస్వామి కొండపై వారం రోజుల పాటు నిర్వహించిన కార్తీకేయుని మహోత్సవాల ప్రధాన ఉత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. ఉదయం నుంచి ఆలయంలో స్థానిక ఆచార వ్యవహారాలతో ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా ఆలంకరించారు. బోయిలు మోసుకుంటూ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య,లోకేష్‌రెడ్డి, సుదర్శనం నాయడు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పర్యవేక్షణలో గ్రామోత్సవం జరిగింది. అనంతరం స్వామి అమ్మవార్లను దిగువ సన్నిధివీధిలోని వసంత మండపం వద్దకు చేర్చారు. వసంతోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా మండపాన్ని చక్కగా ఆలంకరించారు. మామిడితోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేశారు. అక్కడ ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాథన్‌గురుకుల్ వేదపండితులు అర్ధగిరి వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,నిరంబజన్ గురుకుల్ శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు షోడషాభిషేకాలు జరిపారు. అనంతరం ఉత్సవర్లు ఆలయంలోని చేర్చారు. ఆడికృత్తిక మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయంలో గురువారం రాత్రి కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కలశాల్ని ఉద్వాసన గావించారు. అర్చకులు, రుత్వికులు కలశాల్ని వేదమంత్రాలను వేదపండితులు పఠిస్తుండగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో చేర్చారు. అక్కడ ధ్వజావరోహణ కార్యక్రమాల్ని శాస్త్రోక్తంగా జరిపారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం అభివృద్ధి పథంలో నడుస్తుంది. ఇక్కడ ఉత్సవాలతో పాటు అనుబంధ ఆలయాల్లో నిర్వహించే ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుదీర్‌రెడ్డి సూచనలతో చేపడుతున్నామని ఆలయ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి వివరించారు. ఆడికృత్తిక మహోత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం భారీ ఎత్తున పల్లకి సేవను నిర్వహించనున్నారు. వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి పల్లకిని ఏర్పాటు చేశారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం.01/జె.టి.ఓ/2024-25, షార్ట్ టెండర్ నోటీసు తేదీ: 30.07.2024
గుంటూరు జిల్లా, పెదనందిపాడు మండలం, నాగభైరవవారి పాలెం గ్రామములో MPLADS (General) నిధుల ద్వారా CC పక్క సైడ్ డ్రైన్ నిర్మాణం 1 పనికి గాను అంచనా విలువ రూ.2.50 లక్షలకు టెండరు పిలువబడుచున్నది. టెండరు షెడ్యూల్లు కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరి తేదీ: 09.08.2024 సా.5.00 గం.ల వరకు. ఇతర సమాచారము కొరకు ఈ కార్యాలయము నందు సంప్రదించగలరు.
సం/- ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స. మరియు పా. ఉప విభాగము-1, గుంటూరు
DIPR.No.13810/CL/Advt/1/1/2022-23, తేది: 02.08.2024

బలమైన విశ్వాసం గల వ్యక్తి హృదయాన్ని కష్టనష్టాలేవీ ప్రభావితం చేయలేవు. బలహీనమైన నమ్మకం గల వ్యక్తి ఏ చిన్న కష్టం వచ్చినా చలించిపోతాడు.

-రామకృష్ణ పరమహంస

# ప్రభుత్వ విద్యకు తగ్గుతున్న ఆదరణ

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి, పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. ప్రస్తుతం విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరించిపోతున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్నఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయనాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యం గల అధికారగణం ఉన్నా పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండా పోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ఇక ప్రభుత్వరంగంలో కూడా ఆనాడు అంతోఇంతో పటిష్టంగా నడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆవైపే మొగ్గుచూపుతున్నారు. ఏ మాత్రం ఆర్థిక వసతి లేనివారు మరో దారిలేనివారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాదియేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నారు. ఇది సాక్ష్యాత్తు మొన్న తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల విద్యకు సంబంధించిన పద్దును సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. 2021-22 విద్యాసంవత్సరంలోప్రభుత్వ బడులలో విద్యార్థులు ముప్ఫైలక్షల డెబ్భైఎనిమిదివేల నూట ఎనభైతొమ్మిది మంది ఉండగా, ప్రైవేట్ బడుల్లో ఇరవైఎనిమిది లక్షల అరవైఏడువేల ఐదువందల తొంభై ఏడు మంది ఉన్నారు. అయితే 2022-23 విద్యాసంవత్సరం నాటికి ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సంఖ్య తగ్గి ప్రైవేట్ స్కూళ్లలో పెరిగిపోయింది. సర్కారు బడుల కంటే ప్రైవేట్ స్కూళ్లల్లో దాదాపు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్లు తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూళ్లల్లో చేరేవారి సంఖ్య మరింతగా తగ్గిపోయింది. సర్కారు బడుల్లో ఇరవై ఆరులక్షల ముప్ఫైఆరువేల ఆరువందల ముప్ఫైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడులలో ముప్పైనాలుగు లక్షలకుపైగా ప్రవేశాలు పెరిగిపోయాయి. అంటే దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ప్రైవేట్‌స్కూళ్లల్లో ఏడు లక్షలకుపైగా ఎక్కువ మంది చేరారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో. ఎందుకు ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులు ఎవరు? కారణాలుఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియందికాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే కారణాలవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించే ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. అన్నిటి కంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలోనే పరిశీలించినా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అంచనా. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో బాలికలుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అందరికి విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పధ్నాలుగేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్ సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యా వ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్తులో ఎలాంటి విపరీత ధోరణులు చోటుచేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి. అలాగే ప్రభుత్వ రంగంలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.



అండర్సన్

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో తెలుస్తుంది.



జాకబ్ బ్రౌడీ

# మాటలకు అందని మహా విషాదం

**ధర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. పర్యావరణానికి జరుగుతున్న నష్టంతో ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యేప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ప్రకృతితో ఇలా మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్నకారణంగా సకాలంలో వర్షం కురవకపోవడం, కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటుచేసుకుంటున్నాయి.**

దామెర్ల సాయిబాబ

తమలపాకుతో నువ్వొల్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తుంది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే ఉపద్రవాలు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణాలవుతున్నాయి. పర్యావరణానికి మానవుడు తలపెట్టిన హాని అంతకు రెట్టింపుస్థాయిలో మానవజీవనంపై పడుతున్నది. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణాలవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళనలు వెలిబుచ్చుతున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నారు. తాజాగా కేరళ రాష్ట్ర వయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన జలప్రళయం అంతులేని విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి ఊళ్లకు ఊళ్లనే శవాల దిబ్బలుగా మార్చేసింది. దేవతలు నడయాడిన దేవభూమిగాచెప్పుకుంటున్న కేరళరాష్ట్రంలో మొన్నసోమవారం అర్ధరాత్రిప్రకృతి చేసిన విలయతాండవానికి మూడువందల మందికిపైగా కొండరాళ్లు, బురదమట్టి కింద సజీవసమాధిఅయిపోయారు. మరెందరో గల్లంతయ్యారు. ఇంకా ఇప్పటికీ ఇతిమిద్ధంగా స్పష్టంగా ప్రాణనష్టాన్ని గూర్చి అంచనా వేయలేకపోతున్నారు. ఇళ్లు నామరూపాలు లేకుండాపోయాయి. చెట్టుకొకరు, పుట్టకొకరు చెల్లాచెదురుకాగా మిగిలి ఉన్నవారిని చూసిన కళ్లన్నీ చెమ్మగిల్లుతున్నాయి. మొత్తం ఆ గ్రామాలు మృత్యువు దిబ్బలుగా మారిపోయాయని చెప్పొచ్చు. కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న మిగిలి ఉన్నవారి పరిస్థితి వేదనాభరితంగా ఉంది. చురాల్‌మాల్ పట్టణానికి చెందిన జయన్ అనే వ్యక్తి సోమవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా వరద వస్తున్న శబ్దం వినిపించడంతో ఇంటి నుంచి బయటకు వచ్చారు. అప్పుడే ప్రజలంతా పెద్దగా అరుస్తూ భవనాలపై ఎక్కుతూ కన్పించడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, చీకటిలో దిక్కుతోచని స్థితిలో ఆయన ప్రాణాలు కాపాడుకునేందుకు ఒక భవనంపైకి ఎక్కాడు. మరుక్షణం ఒక్కసారిగా ఆ ప్రాంతాన్ని వరద ముంచెత్తింది. ఆ సంఘటనలో ఆయన భార్యతోపాటు దాదాపు పదకొండు మంది కుటుంబ సభ్యులు ఆచూకి లేకుండాపోయింది. మరొకచోట ఇంటిముందు ఉన్న ఆవు పెద్దగా అరుస్తుండడంతో బయటకు వచ్చిన యజమాని వరదను చూసి కుటుంబ సభ్యులను లేపి ఎత్తుప్రదేశాలకు వెళ్లిపోయారు. కానీ ఆయన ఆ తొందరలో కట్టేసి ఉన్న ఆవును విడిచిపెట్టడం మరిచిపోయాడు. వరద తగ్గిన తర్వాత చూసే సరికి ఆయన ఇల్లు, ఆవుతోసహా నామరూపాలు లేకుండా పోయాయి. తమ ప్రాణాలు కాపాడిన ఆవు మృతదేహమైనా దొరుకుతుందేమోనని ఆయన విలపిస్తూ వెతుకుతుండడం అందరి హృదయాలను కలచివేస్తున్నది. ఇలాంటి హృదయవిదారక సంఘటనలు ఎన్నో వినిపిస్తున్నాయి, కనిపిస్తున్నాయి. కేరళకు ఇలాంటి విపత్తులు రావడం ఇది మొదటిసారి కాదు చివరిది కూడా కాకపోవచ్చు. ముఖ్యంగా జూన్‌నుంచి సెప్టెంబర్ వరకు వచ్చేవర్షాలు, వరదలు వారికి మృత్యుపాశాలవుతున్నాయి. భారతదేశ పటంలో పడమటివైపున గుజరాత్ నుంచి మొదలై మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, కేరళ మీదుగా తమిళనాడులోని కన్యాకుమారి దాకా దాదాపు పదహారువందల కిలోమీటర్ల పొడవున పశ్చిమకనుమలు ఒక పచ్చటి గీతలాగా విస్తరించి ఉన్నాయి. దాదాపు ఇరవైఐదు కోట్ల జనాభావరకు నీటివనరులు అందించే జలప్రదాత ఈపశ్చిమ కనుమలు కృష్ణా, గోదావరి, కావేరి వంటి ప్రధాన నదులకు తుంగ, భద్ర, బీమా, మలప్రభ, ఘటప్రభ, హేమావతి, కాబిని వంటి ఉపనదులకు పుట్టినిల్లు. దాదాపు మూడువందల

## ఒక్క మాట

ఇరవైఐదుకుపైగా జీవజాతులు ఈ పశ్చిమ కనుమల ఆధారంగా జీవనం సాగిస్తున్నాయి. ఇంతటి జీవవైవిధ్యానికి, పర్యావరణ అద్భుతాలకు ఆటపట్టు అయిన పశ్చిమ కనుమలపై మానవుడు చేస్తున్న విధ్వంసం అంతాఇంతా కాదు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లుపొడవడం దురదృష్టకరం. ఆప్రాంతంలో జరుగుతున్న విధ్వంసంతో జరుగుతున్న నష్టాన్ని దృష్టిలోఉంచుకొని పశ్చిమకనుమల స్థితిగతులపై అంచనావేయడానికి 2010మార్చిలో అప్పటి కేంద్ర పర్యావరణశాఖ మాధవ గాడ్గిల్ అధ్యక్షతన పధ్నాలుగు మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యయనం అనంతరం అద్భుతమైన జీవావరణానికి అంతరించిపోయే ముప్పును ఎదుర్కొంటున్న జీవజాతులకు ఆలవాలమైన పశ్చిమ కనుమలను పర్యావరణపరంగా అత్యంత సున్నితమైన మూడు జోన్లుగా విభజించి చర్యలు తీసుకోవాలంటూ ఆ కమిషన్ 2011ఆగస్టు 31న కేంద్రానికి నివేదిక సమర్పించింది. దేశ పడమటి తీరాన గుజరాత్ నుంచి తమిళనాడు దాకా ఆరు రాష్ట్రాలపరిధిలో విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలు దాదాపు డెబ్భైశాతం ప్రాంతంలో ఎలాంటి వాణిజ్య కార్యక్రమాలకు, మైనింగ్‌కు, అభివృద్ధి పనులకు, నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదనే లాంటి ఎన్నోసూచనలు కమిషన్ నివేదికలో స్పష్టంచేసింది. 75శాతం ప్రాంతాన్ని పర్యావరణంగా, అతిసున్నితమైన ప్రాంతంగా ప్రకటించాలని ప్రతిపాదించింది. ఆ సూచనలో ఏదో నామమాత్రంగా కొన్నింటిని అమలు చేసినట్లు కన్పించినా క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోలేదనే చెప్పొచ్చు. ప్రస్తుతం వయనాడ్‌ను వణికించిన విలయం మానవుల పాపఫలితమేనని గాడ్గిల్ వెల్లడించారు. అక్కడే కాదు హిమాచల్‌ప్రదేశ్‌తో పాటు ఎన్నో రాష్ట్రాల్లో ఈ కొండచరియలు విరిగిపడ్డాయి. ఆకస్మిక వరదలతో ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోవడం సర్వసాధారణమైంది. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్నికార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఐక్య రాజ్యసమితి నివేదిక ప్రకారం మరోపదేళ్లలో భారతదేశ జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీసంపద వేగంగా హరించుకుపోతుందని స్పష్టం చేసింది. భారత్‌లో రోజుకు మూడువందల ముప్ఫైఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. ధర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. పర్యావరణానికి జరుగుతున్న నష్టంతో ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యేప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ప్రకృతితో ఇలా మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్నకారణంగా సకాలంలో వర్షం కురవకపోవడం, కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటుచేసుకుంటున్నాయి. యేటా దాదాపుమూడువందల ఎనభైకిపైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లుఅధికార రికార్డులే వెల్లడిస్తుంటే కోట్లసంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. లక్షలాదిమంది ప్రాణాలు పోతున్నాయి. ఆస్తుల నష్టం గూర్చి చెప్పాల్సిన పనిలేదు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి మానవుడు ఇంకా బయటపడలేకపోతున్నాడు. మూడేళ్ల క్రితం చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవసాక్ష్యంగా చెప్పొచ్చు. ఆర్థికంగానో, సాంకేతికంగానో ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. ఇంతకుముందు వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలో సెంట్రల్ వానన్ ప్రావెన్సీ లో ఒక్కరోజే ఏకంగా 457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చి ఆ ప్రాంతాన్ని అంతా ముంచెత్తింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకు దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ప్రతి వర్షాకాలంలో దేశంలో ఎన్నో నగరాలు వరద ముంపు నుంచి తప్పించుకోలేకపోతున్నాయి. మరోపక్క తుఫాన్‌లు కూడా తీర ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతాన్ని శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. 1993లో మహారాష్ట్రలోని లాతూర్‌లో వచ్చిన భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. ఇక ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు ఏ రూపంలో వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించేందుకు పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంకా ఇలానే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ప్రకృతి ప్రళయాలకు భారీ మూల్యం చెల్లించక తప్పదు. •

# శాంతిస్థాపన ప్రక్రియలో భారత్ కీలకం

కనుమ ఎల్లారెడ్డి


రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో భారత్ కీలకమని ఆస్ట్రియా ఛాన్సెలర్ నెహామర్ వ్యాఖ్యానించారు. ఆస్ట్రియా ఐరోపాలోనే ఉన్న దేశం. యుద్ధం జరగకూడదు అని భారత్‌తోకలిసి సంయుక్త ప్రకటన చేసింది. ఆస్ట్రియా రాజధాని వియన్నా. ఈ దేశంలో ప్రవహించేనది డాన్యూబ్, ఇక్కడి ప్రజలు జర్మన్ భాష మాట్లాడు తారు. ఎగుమతులలో కలప, యంత్రసామాగ్రి, ఇనుము, ఉక్కు ఉత్పత్తులు ఎగుమతి చేస్తారు. దిగుమతులలో ఆహార పదార్థా లు, ముడిపదార్థాలు మొదలైనవి. ఇప్పుడిప్పుడే వేగంగా అభి వృద్ధి చెందుతోంది. భారత ప్రధానిమోడీ రష్యా పర్యటన ముగించుకుని, ఆస్ట్రియా దేశం వెళ్లడం ప్రాధాన్యతను సంత రించుకుంది. ముఖ్యంగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య కొన సాగుతున్న నేపథ్యంలో ఇరువురు నేతలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ 'ఎటు వంటి జటిల సమస్య అయినా చర్చలతోనే పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఆస్ట్రియా ఛాన్సెలర్‌తో కూడా చెప్పడం గమనార్హం. 1983 తర్వాత అంటే దాదాపు నలభైఒక్క యేళ్ల తరువాత ఆస్ట్రియా వెళ్లడం ఇదే ప్రథమం. మోడీకి ఆస్ట్రియాలో ఆదేశ విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ స్కాలెన్ బర్గ్ స్వాగతం పలికారు. ఇరు దేశాల నడుమ పటి ష్టమైన సంబంధాలు ఉండాలని కోరుకున్నారు. ఇరువురు కూడా విశ్వవ్యాప్తంగా నెలకొన్న వివాదాలు చర్చించారు. ఓ సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ 'యుద్ధం అన్నింటికి ప్రధాన శత్రువు, అభివృద్ధి కుంటుపడుతుంది, పౌరులలో ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావం ఏర్పడుతుంది. అంతేకాక యుద్ధంలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం మాకు సమ్మతం కాదు అని ఇరువురు నేతలు స్పష్టం చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్యశాంతి పూయాలనే మా అభిమతం అని, మా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. నెహామర్ మాట్లాడుతూ రష్యా, ఉక్రెయిన్ దేశాలు పంతాలకు పోకుండా చర్యలు ఫలవంతం చేయాలని, శాంతి కోసం భారత్ తన వంతు కృషి చేస్తుందని నెహామర్ ఆశాభావం వ్యక్తపరిచారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య చర్చలకు ఆస్ట్రియా ఎప్పుడూ ముందు ఉంటుందని చర్చలు తమ దేశంలో సాగడానికి అను వైన ప్రదేశమని పేర్కొన్నారు. ఇక ఆస్ట్రియా, భారత్ విషయా నికి వస్తే కలసి పనిచేసి బలోపేతం కావాలని అంగీకారం కుది రింది. భారత్‌లో పెట్టుబడులకు ఆస్ట్రియా దేశంలోని కంపెనీ లను మోడీ ఆహ్వానించారు. దానికి ఆస్ట్రియా తన సమ్మతిని తెలియచేసింది. ఆస్ట్రియాతో మాకు ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉందని మోడీచెప్పడం గమనార్హం. మోడీకి అన్నివిధాలమేము అండగా ఉంటామని, ముఖ్యంగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతి పరిధి ఉండాలని శాంతి స్థాపనకు తమ సమ్మతి నూటికి నూరుపాళ్లు ఉంటుందని శాంతి స్థాపనకు భారతే అత్యంత కీలకమని, ఈ విషయంలో భారత్ శాంతికి ప్రయ త్నాలలో ఆస్ట్రియా తనవంతు సహకారం ఇస్తుందని నెహామర్ ప్రకటించారు. భారత్, ఆస్ట్రియా దేశాల కృషి ఫలించాలి. •

# అభివృద్ధి, సంక్షేమానికి తొలిపద్దు



డాక్టర్ తిరునహరి శేషు

ప్రభుత్వాలు అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తుంటాయి. తమ విధానాలను రూపొందించుకునే సమయంలో బడ్జెట్‌లను ప్రతిపాదించే సందర్భంలో అటు సంక్షేమానికి ఇటు అభివృద్ధికిపెద్దపీట వేస్తున్నాయనే చెప్పాలి. గత కొంత కాలంగా ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ వ్యూహాన్ని ఫలితాలు సాధించే ఫార్ములాగా భావిస్తున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన ఒక దశాబ్దం తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ కూడా తన మొదటి పూర్తిస్థాయి బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతా ఫార్ములాకి అనుగుణంగానే బడ్జెట్‌ని రూపొందించిందనే చెప్పాలి. మా ప్రభుత్వానికి బడ్జెట్ అంటే అంకెల సమాహారం కాదు, అది విలువలు ఆశల వ్యక్తీకరణ అని తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమం ప్రాతిపదికగానే బడ్జెట్ ప్రాధాన్యతలు లక్ష్యాలు నిర్ణయించుకున్నట్లుగా కేటాయింపులు జరిపినట్లుగా కనిపిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి కీలకరంగాలైన వ్యవసాయం దాని అనుబంధ రంగాలకి, నీటిపారుదల, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధికి, విద్యుత్, విద్యారంగాలతోపాటు వివిధ సామాజిక వర్గాల సంక్షేమానికి, సంక్షేమ పథకాలకి, ఆరు గ్యారెంటీలకి నిధులు కేటాయింపులో ప్రాధాన్యత దక్కిందనే చెప్పాలి. ఆర్థిక మంత్రి చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో 47.3 శాతం ప్రజలు ఆధారపడి ఉన్న వ్యవసాయం దాని అనుబంధ రంగాలకి 72,659 కోట్ల రూపాయల కేటాయింపుతో బడ్జెట్‌లో 25 శాతంతో సింహభాగం దక్కిందనే చెప్పాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌లో వ్యవసాయం దాని అనుబంధ రంగాలకి దక్కిన 1.52 లక్షల కోట్ల రూపాయలతో పోల్చితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు ఘనంగా ఉన్నాయనేది వాస్తవం. వ్యవసాయరంగానికి బడ్జెట్ కేటాయింపుల సందర్భంగా రైతు, రైతుకూలీల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తూ రైతు భరోసాకి 15వేల కోట్లు, రైతు కూలీలకు 1200 కోట్ల రుణమాఫీకి 26వేల కోట్ల రూపాయలను, రైతు బీమా, పంటల బీమాకి 2889 కోట్ల రూపాయలను కేటాయించింది. బడ్జెట్‌లో మూడుకీలక రంగాలైన వ్యవసాయం అనుబంధ రంగాలకి, నీటిపారుదల, గ్రామీణ అభివృద్ధి రంగాలకి దరిదాపు 1.29 లక్షల కోట్ల రూపాయలు కేటాయించారంటే వ్యవసాయ అభివృద్ధికి, గ్రామీణ అభివృద్ధికి, రైతు సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేశారనే చెప్పాలి. ఈ మూడు రంగాలపై కేటాయింపులు రాష్ట్రంలోని మెజార్టీ ప్రజల ప్రయోజనాలను కాపాడగలుగుతుందనే విషయాన్ని కూడా గమనించాలి. వ్యవసాయ




అనుబంధ రంగాల తర్వాత బడ్జెట్‌లో ప్రభుత్వ సంక్షేమ రంగానికి పెద్దపీట వేసింది. తెలంగాణ రాష్ట్ర సామాజిక వర్గాల వెనుకబాటు నేపథ్యం దృష్ట్యా సంక్షేమానికి, సంక్షేమ పథకాలకి ఈ బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధులు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు, స్త్రీ శిశుసంక్షేమానికి మొత్తం బడ్జెట్‌లో 65,118 కోట్ల రూపాయలను కేటాయించారు. ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక అభివృద్ధినిధికి (ఎస్.డి.ఎఫ్)ఈ బడ్జెట్‌లో 50,180 కోట్ల రూపాయలను కేటాయించారు. అయితే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించే ప్రత్యేక నిధులను పూర్తిగా ఖర్చుచేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గత బడ్జెట్‌లో 51,982 కోట్ల రూపాయలలో కేవలం 48శాతం అంటే 25048 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకమైన అభయహస్తం ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో 47,166 కోట్ల రూపాయలను కేటాయించారు. మరొక సంక్షేమ పథకం కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ కూడా 3585 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం చేయాలనే లక్ష్యం కూడా ఆహ్వానించదగినదే. బడ్జెట్‌లో మానవాభివృద్ధికి దోహదపడే మరొక కీలక రంగమైన విద్యకు కూడా 21,292 కోట్ల రూపాయల కేటాయింపుతో మంచి ప్రాధాన్యత దక్కిందనే చెప్పాలి. గత బడ్జెట్‌తో పోలిస్తే 2199 కోట్ల రూపాయలను అదనంగా విద్యారంగానికి ఈ బడ్జెట్‌లో కేటాయించారు. కానీమొత్తం బడ్జెట్‌లో కనీసం 10 శాతమైన విద్యారంగానికి కేటాయిస్తారని ఆశించారు. కానీ 7.3 శాతం కేటాయించడం కొంత నిరాశ కలిగించింది. ఢిల్లీ, బీహార్, రాజస్థాన్ ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో సగటున విద్యారంగంపై 20 శాతం నిధులు కేటాయిస్తున్నారు. కేటాయింపుల పరంగా బడ్జెట్ కొంతమేరకు ఆశాజనకంగా కనిపించినా వనరుల సమీకరణలో పన్నుల ద్వారా రుణాల ద్వారా రెండు లక్షల కోట్లరూపాయలు సమీకరించటడమంటే అది ప్రజలపై రాష్ట్రంపై భవిష్యత్తులో పెరిగే భారంగానే పరిగణించాలి. ఇప్పటికే రాష్ట్రంలో పన్నులభారం, అప్పుల భారం ప్రజలపై ఎక్కువగానే ఉన్నది. తలసరి అప్పు 1.76లక్షల రూపాయలుగా ఉన్నదని తెలంగాణ సోషియో, ఎకనామిక్ అవుట్‌లుక్ తన నివేదికలో వెల్లడి చేసింది. చేస్తున్న అప్పుల కంటే చెల్లింపులు పెరిగిపోవడం ఆందోళన కలిగించే విషయమే. హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ మూడు జిల్లాలు రాష్ట్రఆదాయంలో 43శాతం వాటాను కలిగి ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించింది. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి హైదరాబాద్‌ని ఒక వనరుగారాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. కానీ ప్రాంతీయ అంతరాలు కూడా అదే స్థాయిలోఉన్నాయి. రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం తొమ్మిది లక్షల రూపాయలుగా ఉంటే అత్యంత వెనుకబడిన జిల్లా వికారాబాద్ తలసరి ఆదాయం రెండు లక్షల రూపాయల కంటే తక్కువగానే ఉన్నది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రాంతాల మధ్య అంతరాలు పెరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం కూడా ఉంది. ప్రభుత్వాలు బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులు ఘనంగానే చేస్తున్నప్పటికీ వాటిని ఖర్చు చేయడంలో మాత్రం అంతే చొరవ చూపడంలేదు. వాస్తవిక లక్ష్యాలను చేరుకోలేకపోతున్నాం. ప్రభుత్వ విధానాలు బడ్జెట్ కేటాయింపులు సమ్మిళిత వృద్ధి, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలాఉండాలని ప్రభుత్వాలు ఆవిధమైన ఆలోచన ధోరణితో పనిచేయాలని ఆశిద్దాం. •

# ప్రజావాక్కు



## అవినీతి అంతం కావాలంటే..

నేడు దేశమంతా అవినీతి అల్లుకుపోవడంతో అన్ని రంగాలలోనూఅవినీతి జలగలు పాతుకుపోయాయి. సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాలకు పనుల కోసం వెళ్లినప్పుడు అక్కడ అవినీతిపరులతో తీవ్ర ఇబ్బందులకు గురవడం చూస్తున్నాం. వారి చేయి తడపకపోతే ఏదొక సమస్యను సృష్టించి, వారిపనిని వాయిదా వేస్తుంటారు. నాయకులు అవినీతిని అంతంచేస్తామని చెబుతారేకాని, ఇలాంటి అవినీతి పరుల ఆగడాలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు చేసేదిలేక వారు అడిగినంత ఇచ్చి తమ పనులను చేయించుకోవడానికి అలవాటుపడిపోయారు. ఈ అవినీతి భూతాన్ని అంతంచేయడానికి ఒకబలమైన స్వయం ప్రతిపత్తిగల చట్టం రావాలి. ఆ చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు పరిచేవారు కావాలి. అవినీతి లేని సమాజాన్ని చూడాలంటే ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీగా ఉండాలి. వృత్తిపరంగా అవినీతిని ఎంతవరకు నిరోధిస్తున్నామన్నది ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

కేరళలో విలయతాండవం జరిగింది. ప్రకృతి ప్రకోపించింది. వరద ఉధృతికి వయనాడ్ విలవిల్లాడింది. ఈ విలయానికి దాదాపు మూడు వందల మంది ప్రాణాలు కోల్పోయారు. కేంద్రం హెచ్చరిక జారీ చేసింది అని అమిత్‌షా తెలిపారు. కానీ అది నిజం కాదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొనడం గమనార్హం. ఇది ముమ్మాటికీ మానవకల్పితం అని అధికారులు తెలిపారు. విపరీతంగా మైనింగ్ చేపట్టడంవల్ల కూడా ఈ విపరీతానికి కారణంగా చెప్పుకోవచ్చు. దీన్ని జాతీయ విపత్తుగాప్రకటించాలి. కేంద్రం కేరళను అన్ని విధాల ఆదుకోవాలి.

-శ్రిష్టిశేషగిరి, సికింద్రాబాద్

## ఆదర్శపాఠశాలల సమస్యలు పరిష్కరించండి

ఆదర్శపాఠశాలలు164పై ప్రభుత్వందృష్టిపెట్టాలి. ఆదర్శ పాఠశాలలు ప్రారంభం 2013నుండి శాశ్వత సిబ్బందికు సర్వీసు నిబంధనలు లేకపోవడం వలన అనేక న్యాయమైన హక్కులను, ఆర్థికప్రయోజనాలను కోల్పోతున్నారు. ప్రభుత్వం, మంత్రిమండలిలో విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల అంశాన్ని కూడా చేర్చి సమస్యలకు పరిష్కారం చూపించాలి.

-బి. సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## రైతులకు తోడ్పాటు కీలకం

రాష్ట్రంలో ఎగువరాష్ట్రాల్లో సమృద్ధిగా వర్షాలు పడటంతో, జలాశయాలు నిండుకుండల్లా మారడంతో వ్యవసాయరంగం ఆశావహంగామారింది. అయితే రైతాంగానికి ఏపంటలు వేసుకోవాలి, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం, పెట్టుబడులకు రుణసౌకర్యం కల్పించడం, సాగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవడంపై ప్రభుత్వం శ్రద్ధ చూపాలి. వ్యవసాయశాఖ, జలవనరుల శాఖ సమన్వయంతో పనిచేస్తూ, రైతులకు అందుబాటులోఉండాలి. మరోవైపు గ్రామాల్లో రహదారులు, వాగులు, వంకలు, చెక్‌డ్యాంలు, ఎత్తిపోతల పథకాలు గతపాలకుల నిర్వాకంతో శిథిలావస్థలో ఉన్నాయి. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలవాలి. అప్పుడే గ్రామీణ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుపడతాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ధాన్యం సొమ్ముకోసం ఎదురుచూపు

ఎన్నో ఆశలతో గత రబీ పంటను రైతు భరోసా కేంద్రాలకు తరలించిన రైతులకుఎదురుచూపులు తప్పడంలేదు. ఈ నగదు కోసం సుమారు 75రోజులుగా 25వేల మంది రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా రైతుల పరిస్థితి రోజురోజుకి మరింత దయనీయంగా మారుతుంది. ప్రతియేడాది సాగులోకష్టనష్టాలను ఎదుర్కొని ముందుకు సాగిన రైతుకు ధాన్యం సొమ్ముసకాలంలో అందక విసుగు చెందుతున్నారు. ఒకపక్క కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలేక సతమతమవుతుంటే మరోపక్క ధాన్యం అమ్మి రెండున్నర నెలలుకావస్తున్నా పూర్తిస్థాయిలో సొమ్ములు అందకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఈ విషయంలో పౌరసరఫరాల శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, ఉరదాళ్లపాలెం, ప.గో.జిల్లా

## పర్యావరణానికి ప్లాస్టిక్ ముప్పు

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్‌ల వినియోగం అసలు తగ్గడం లేదు. ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి చాలా ముప్పు ఉన్నప్పటికీ వాటినే యధేచ్ఛగా వాడుతున్నారు. ఈ ప్లాస్టిక్ కవర్లను తిన్న మూగజీవాలు మృత్యువాతపడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో బట్టసంచులు, జూట్ బ్యాగులు, పేపర్ కవర్లను వినియోగించే అలవాటు చేసుకోవాలి. ఈ తరహా బ్యాగుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నాగార్జునసాగర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**విజయపురిసౌత్, ఆగస్టు 2 ప్రభాతవార్త:**
పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ శుక్రవారం నాగార్జునసాగర్‌ను సందర్శించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం సాగర్‌లో నూతనంగా 1800 ఎకరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన నేపథ్యంలో కలెక్టర్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. కలెక్టర్ సాగర్‌లోని ఫ్లైటెక్



విమానాశ్రయం ఏర్పాటుకు కావలసిన భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్

ఏవియేషన్‌కు చేరుకొని ఆ సంస్థ ఎండీ కెప్టెన్ మమతతో చర్చించారు. అనంతరం విమానాశ్రయం ఏర్పాటుకు కావలసిన భూములను పరిశీలించారు. కలెక్టర్ వెంట గురజాల రెవెన్యూ డివిజనల్ అధికారి రమణాకాంత్ రెడ్డి, మాచర్ల ఎంపీడీఓ సరోజిని, డీటీఓ శ్రీనివాసరావు, కెప్టెన్ నాని, విజయపురిసౌత్ ఎస్సై పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

# నగర కమీషనర్ క్షేత్రస్థాయి పర్యటన

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఔట్‌ఫాల్ డ్రైన్లలో మురుగునీరు నిల్వకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సిల్ట్ ఉంటే సదరు కాంట్రాక్టరే తీసేలా ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకోవాలని నగర కమీషనర్ ఎస్.హరికృష్ణ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమీషనర్ ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలసి లక్ష్మీపురం, జిటిరోడ్డు, సంపత్ నగర్, నల్లచెరువు ప్రాంతాల్లో నగరానికి ప్రధాన ఔట్‌ఫాల్ డ్రైయిన్ పీకలవాగుని పరిశీలించి అధికారుల కు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రధాన ఔట్‌ఫాల్ డ్రైన్లలో మురుగునీరు, వ్యర్థాలు నిల్వ ఉండకుండా ఉంటే వర్షం నీరు ఆగకుండా వెళ్తుందన్నారు. ఎక్కడైనా పూడిక



పీకలవాగును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ కమీషనర్

ఉంటే, పూడికతీత పనులు చేపట్టిన కాంట్రాక్టరే తొలగించేలా ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. తొలగించిన పూడికను వెంటనే తరలించాలని, లేకుంటే వర్షాలకు డ్రైన్‌లో పడుతుందన్నారు. ఇంటింటి చెత్తసేకరణ నూరుశాతం జరగాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్‌లైన్ వెంబడి తెలగించే సమయంలో తప్పనిసరిగా వారే సదరు కొమ్మలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ శ్యామ్ సుందర్, ఎంహెచ్ఓ మధుసూధన్, ఈఈ సుందర్రామి రెడ్డి, డిఈఈ రమేష్‌బాబు, ఏఈలు రాంబాబు, శ్రీకాంత్, సచివాలయ ఎమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పులిచింతలకు 27,586 క్యూసెక్కుల నీటి విడుదల

**రెంటచింతల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మించిన నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్ట్‌లో సోమవారం రాత్రి నుంచి విద్యుదుత్పత్తి ప్రారంభమైనట్లు ఎస్ఈ వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజులు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2023 మార్చి 31 తరువాత విద్యుత్ ఉత్పత్తి చేయడం ఇదే ప్రథమమన్నారు. ఎగువన ఉన్న సాగర్ నుంచి విద్యుదుత్పత్తి అనంతరం 23475 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌కు వస్తుందన్నారు. దీంతో రిజర్వాయర్‌లో 7530 మీటర్లు అంటే 7011 టీంఎసీల నీరుందన్నారు. డ్యాంకు సంబంధించి 4 క్రస్ట్ గేట్లలో 2 గేట్లు 1 మీటరు, 2 గేట్లు 1.25 మీటర్లు మేర ఎత్తి పులిచింతలకు 19288 క్యూసెక్కులు, విద్యుత్ తయారీ తనంతరం 8288 క్యూసెక్కులు, మొత్తం 27,586 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. రెండు టర్బ్రయన్లు మంగళవారం సాయంత్రం వరకు 0.9 ఎంయూ (మిలియన్ యూనిట్) విద్యుత్ తయారైందన్నారు.

# 12న జిల్లా అండర్-23 అథ్లెటిక్ జట్టు ఎంపిక

**గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అథ్లెటిక్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో స్థానిక బి.ఆర్.స్టేడియంలో ఈనెల 12వ తేదిన అండర్-23 పురుషుల, మహిళల జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక జరుగుతాయని సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు జిరాక్స్, వయస్సు ధృవీకరణ పత్రంతోపాటు బి.ఆర్.స్టేడియంలో ఉదయం 10గంటలకు అథ్లెటిక్స్ సంఘ కార్యాలయంలో రిపోర్టు చేయాలని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18వ తేదిన జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు.

# జలశక్తి అభయాన్ కార్యక్రమంపై సమీక్ష

నూజెండ్ల, ఆగస్టు2, ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో జలశక్తి అభయాన్ కార్యక్రమంపై ఎంపిడివో టి. వీరభద్రాచారి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఏపీవో, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, వెలుగు సీసీలు, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పుతో తెదేపా కార్యాలయంలో సంబరాలు

-ఎస్సీ వర్గీకరణపై అత్యున్నత న్యాయస్థానం తీర్పు చారిత్రాత్మకం

**మంగళగిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ అంశంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్‌బాబు అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో దళిత నాయకులు శుక్రవారం సంబరాలు



నిర్వహించారు. కేక్ కట్ చేసి పలువురికి పంపిణీచేశారు. అనంతరం బస్టాండ్ కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంద కృష్ణమాదిగ, న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మైనర్‌బాబు మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. మాదిగల దశాబ్ధాల కుల వర్గీకరణ అని అది సుప్రీంకోర్టు తీర్పుతో నెరవేరబోతుందని పేర్కొన్నారు. మాదిగ ఉపకులాలకు చెందిన 59కులాలకు ఎస్సీ రిజర్వేషన్ సమపాళ్ళల్లో ఉండి అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో ఎస్సీల్లో వెనకబడి ఉన్న వారికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్సీ వర్గీకరణకు 30ఏళ్ళకు ముందే ఒక కమీషన్ వేశారని, తిరిగి ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ వర్గీకరణ అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వడం ఆనందదాయకమని పేర్కొన్నారు. యర్రగుంట్ల భాగ్యరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు హర్షణీయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అనివార్యం అన్నారు. మాదిగల అభ్యున్నతి, సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యమన్నారు. మాదిగలు అంతా సుప్రీంకోర్టు తీర్పుకు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఈపూరి పెద్దబ్బాయి, పట్టణ కార్యదర్శి కొదమల సురేష్, తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు వల్లభాపురం పీటర్‌పాల్, తాడేపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వడ్డేశ్వరం అబ్రహాం, తాడేపల్లి మండల మహిళా కార్యదర్శి తెనాలి ఎస్సీ సెల్ కార్యదర్శి కుక్కమళ్ళ దానియేలు, వడ్డేశ్వరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఈపూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కులాల మధ్య చిచ్చు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం

**మంగళగిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు అధికారం ఉందని సు ప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుర్రం రామారావు శుక్రవారం మంగళగిరి పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమని బిజెపి ప్రభుత్వం కేవలం రాజకీయం కొరకే కుట్రపూరితమైన అంశానికి తెరలేపారని ఆరోపించారు. ఈ తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకమని ఇది కేవలం కులాల మధ్య చిచ్చు పెట్టడానికి మాత్రమే బిజేపి ఉపయోగించిన ఒక అస్త్రం దీన్ని అడ్డుపెట్టుకొని బిజేపి రాజ్యాంగాన్ని మార్చే దిశగా కూడా ప్రయాణం చేస్తుందని, మనుధర్మశాస్త్రాన్ని మళ్ళీ భారతదేశంలో అమలుచేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2004లో వర్గీకరణ చెల్లదని చెప్పిన సుప్రీంకోర్టు ఇప్పుడు 2024లో రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకోవచ్చని చెప్పటం ఏంటని మాల మహానాడు ఐక్యవేదికగా మేము అడుగుతున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తిగా ఆపే విధంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం రామారావు కేంద్ర



ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వర్గీకరణ బిల్లును నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఈటె హానోక్, దార ప్రసాద్, గుర్రం ప్రకాష్, దొప్పల అభినాష్, జాన్, కోటేశ్వరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకయ్య జయంతి

**రెంటచింతల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ఒక జాతికి, ఆ జాతి నిర్వహించే ఉద్యమానికి ఒక పతాకం అవసరమని గుర్తించి ఆ దిశగా అందర్నీ ఒప్పించి దేశానికి మువ్వన్నెల జెండా అందించిన ఘనత పింగళి వెంకయ్యదని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ మోహన్ కొనియాడారు. రెంటచింతలలో స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతిని స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోహన్ మాట్లాడుతూ స్థల కాలాలకు సంబంధం లేకుండా అందరినీ ఉత్తేజపరిచే గాంధీజీ సూచనలతో త్రివర్ణ పతాకాన్ని రూపొందించడంలో పింగళి వెంకయ్య కృషి, కష్టం అనిర్వచనీయమని పేర్కొన్నారు. అటువంటి మహనీయుడి స్ఫూర్తితో మనం మన దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొన్నారు. ఈ మేరకు పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీనివాసరావు, పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కోఆర్డినేటర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 2, ప్రభాతవార్త :** వర్సిటీ పరిధిలో ఈనెల 1వ తేదిన ప్రారంభమైన డిగ్రీ 5,6సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాలను కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.వి.కృష్ణారావు తనిఖీచేశారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలో ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం మంగళగిరిలోని విటిజేఎం అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. కేంద్రాల్లో పరీక్షలు రాసే విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను కల్పించడంలో అధికారులను అడిగి తెలుసుకున్నారు.



# దేశమాత కోసం సర్వస్వం త్యాగం చేసిన మహామనిషి పింగళి వెంకయ్య

గుంటూరు కల్చరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త : జాతీయ పతాక రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య ఆంధ్రుడు కావడం తెలుగు వారందరికీ గర్వకారణమని, దేశమాతకోసం తన సర్వస్వం త్యాగం చేసిన మహామనిషి పింగళి వెంకయ్య అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో పింగళి వెంకయ్య ఫోటోతోపాటు జాతీయ జెండాలతో కార్యక్రమం




నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ త్రివర్ణ పతాక రూపకర్తగా ఆంధ్రప్రదేశ్ వాసి పింగళి వెంకయ్య జాతి జనుల గుండెల్లో నిలిచిపోయారన్నారు. విద్యావేత్త, అధ్యాపకులు ఆర్.రామచంద్రరావు మాట్లాడుతూ పింగళి వెంకయ్యను గాంధీజి బాగా అభిమానించే వారన్నారు. కృష్ణాజిల్లాకు పింగళి వెంకయ్య పేరుపెట్టాలని, రాష్ట్రప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో భాస్కరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడేగా పాటించాలి

నూజెండ్ల, ఆగస్టు2, ప్రభాతవార్త: మండలంలోని కంభంపాడు గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి గడ్డం రవికుమార్, ఎంఈవో రవిచంద్ర, సచివాలయ



సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమల నివారణకు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

# ముప్పరాజువారిపాలెంలో తల్లిపాల వారోత్సవాలు.

నూజెండ్ల, ఆగస్టు2, ప్రభాతవార్త: మండలంలోని ముప్పరాజువారిపాలెం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో



సూపర్‌వైజర్ విన్యాసమ్మ, కార్యకర్తలు రాధా, సుబ్బారత్నం, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తల్లులకు అవగాహన కల్పించారు.

# ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పద్మావతి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పి.పద్మావతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమెకు పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపరాణి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వీరయ్య, అడ్మిషన్ల ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ పి.బ్రాహ్మజీరావు, దూరవిద్య పరీక్షల ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.రామచంద్రన్, సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు తదితరులు పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు.

# తెదేపా కార్యాలయంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

**మంగళగిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి వేడుకలను టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకం దేశ సార్వభౌమత్వాన్ని తెలియజేస్తుందన్నారు. ఆయన తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణ మన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఆయన చేసిన సేవల పట్ల గుర్తెరగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్ధసారధి, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, గుంటూరు పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్‌బాబు, గుంటూరు పార్లమెంటరీ సగర సాధికార కన్వీనర్ పందేటి తిరుపతయ్య, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఎర్రగుంట్ల భాగ్యరావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పేరం ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.




# 8న ఎస్ఎంసీ ఎన్నికల నిర్వహణ: ఎంఈవో

రెంటచింతల, ఆగస్టు 2 ప్రభాతవార్త:ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కమిటీలు (ఎస్ఎంసీ) ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ విడుదలైంది. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఓటర్ల జాబితాలను నోటీసు బోర్డులో ఉంచారు. ఈనెల 5వ తేదీ ఉదయం 9 నుంచి ఒంటిగంట వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. అదే రోజు సాయంత్రం తుది ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు పరిష్కరించి తుది జాబితా విడుదల చేస్తారు. 8వ తేదీ మధ్యాహ్నం వరకు ఎన్నికలు, 3 నుంచి 4 గంటల సమయంలో ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి తొలి సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముగ్గురు చొప్పున ఎన్నుకుంటారు. తరగతుల వారీగా తల్లిదండ్రులను సమావేశపరిచి చేతులు ఎత్తే పద్ధతిలో సభ్యులను ఎన్నుకుంటారు. పోటీ తీవ్రంగా ఉంటే రహస్య ఓటింగ్ నిర్వహిస్తారు. అలా ఎన్నికైన సభ్యుల నుంచి చైర్మన్, వైస్ చైర్మన్లను ఎంపిక చేస్తారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల వారికి కమిటీల్లో ప్రాధాన్యం ఉంటుంది. ఎక్స్ అఫిషియో సభ్యులుగా పాఠశాల హెచ్ఎంలు ఉంటారు. ఎన్నికల ప్రక్రియను విద్యాశాఖ అధికారులతోపాటు ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల అధికారులు పర్యవేక్షిస్తారు. మండలంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలను పగడ్బందీగా నిర్వహిస్తామని ఎంఈవో 2 శివనాగేశ్వరరావు తెలిపారు.

# దుర్గిలో గంజాయి స్వాధీనం

**దుర్గి, ఆగస్టు 2, ప్రభాతవార్త :**
దుర్గి ఎస్సీ కాలనీకి చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులు అతని వద్ద నుంచి గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కాలనీకి చెందిన బొల్లెదుల కళాసాగర్ వద్ద గంజాయి ప్యాకెట్లు పోలీసులకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు కళాసాగర్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 14 గంజాయి ప్యాకెట్లలోని సుమారు 150 గ్రాముల గంజాయిను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.



# పేదల డాక్టర్ శ్రీరామ్మూర్తి మృతి

గురజాల, ఆగస్టు 2 ప్రభాతవార్త: ఎందరో పేదలకు ఉచితంగా వైద్య సేవలందించి అందరి మన్ననలు పొందిన ప్రముఖ వైద్యుడు చల్లగుండ్ల శ్రీరామ్మూర్తి శుక్రవారం మృతిచెందారు. ఈయన అనారోగ్య కారణాలతో కొద్ది రోజులుగా వడ్డమూడిలోని డీవీసీ హాస్పిటల్ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. డాక్టర్ శ్రీరామ్మూర్తి మరణంతో చాలా మంది శోకసంద్రంలో మునిగిపోయారు. పేదల డాక్టర్‌గా పేరొందిన శ్రీరామ్మూర్తి నర్సింగ్ హోం ద్వారా 35 యేళ్లుగా వైద్య సేవలందిస్తున్నారు. ఎంతో మందికి ఈయన జీవనోపాధి కల్పించడంతోపాటు చాలా మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దారు. తండ్రి ఆశయాలను పునికిపుచ్చుకున్న డాక్టర్ శ్రీనివాస్ తన భార్య మీనాలతో కలిసి శ్రీకాంత్ నర్సింగ్ హోం ద్వారా ఎంతో మంది పేదలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మరో కుమారుడు శ్రీకాంత్ అమెరికాలో వైద్యరంగంలో ఉన్నారు. డాక్టర్ శ్రీరామ్మూర్తి ప్రజలకు మరింత సేవ చేసేందుకు టీడీపీలో కొనసాగారు. చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యసేవలు, మెడిక్యాంపులతోపాటు పేద విద్యార్థులకు సైతం తమ వంతు ఆర్థికసాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. శ్రీరామ్మూర్తి మృతదేహాన్ని గురజాలకు తీసుకురాగా పట్టణ ప్రముఖ్యులు, విద్యా, వ్యాపార, రాజకీయ వేత్తలు ఆయన భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర గురజాలకు చేరుకొని శ్రీరామ్మూర్తి భౌతికకాయం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగివైరు చోరీ

దుర్గి, ఆగస్టు 2, ప్రభాతవార్త :
నిదానంపాడు పంట పొలాల్లోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల రాగివైరు చోరీకి గురైంది. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అడిగొప్పలకు చెందిన గొంది వెంకటనారాయణ, గొంది శ్రీనివాసరావు పంట పొలాల్లోని 2/16కెవి ట్రాన్స్ ఫార్మర్లను పగలకొట్టి అందులోని రాగివైరును ఎత్తుకెళ్లారు. ప్రక్కనే ఉన్న మరో ట్రాన్స్ ఫార్మర్‌లోని వైర్‌ను కూడా చోరీ చేసి విఫలమయ్యారు. తరుచూ పంట పొలాల్లోని ట్రాన్స్ ఫార్మర్ల రాగివైరు చోరీకి గురవుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తిరిగి కొత్తగా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవాలంటే ఒకొక్క దానికి సుమారు రూ.60వేలు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. తరుచూ జరుగుతున్న చోరీ సంఘటనలు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నా సరిగా స్పందించకపోవటం వలనే తరుచుగా చోరీలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. బాధితుల ఫిర్యాదుమేరకు సంఘటనా స్థలాన్ని విద్యుత్‌అధికారులు పరిశీలించారు.

# జంగమహేశ్వరపాడులో నాటుబాంబు స్వాధీనం

**దుర్గి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** దుర్గి మండలం జంగమహేశ్వరపాడులో శుక్రవారం నాటుబాంబును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల గ్రామంలో నాటుబాంబు పేలిన కేసులో నిందితుడ్ని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడ్ని సమాచారం మేరకు పోలీసులు బాంబును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. గ్రామంలో బాంబు స్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బాంబు దొరికిన ప్రదేశం గ్రామానికి సమీపంలో పంట పొలాల్లో ఉండటంతో గతంలో ఈ ప్రాంతంలో బాంబులు తయారు చేయటం గాని, దాచి ఉంచటం గాని ఉండవచ్చునని, ఆ సమయంలో వదిలివెళ్ళిన బాంబు అయ్యే ఉండవచ్చునని అనుమానిస్తున్నారు.



తనిఖీలు చేస్తున్న బాంబు స్క్వాడ్ సిబ్బంది

# ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ: గరా మల్లయ్య

**వెల్దుర్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** తరతరాలుగా అణగద్రొక్క బడుతున్న దళిత సమాజానికి వెలుగులు వచ్చాయని నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గరా మల్లయ్య అన్నారు. ఎస్సీల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగలలో సంతోషాన్ని నింపిందని మండాదిలో జరిగిన అభినందన సభలో అన్నారు. 20 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి సాధించిన విజయాన్ని అందరూ ఒక పండుగలా చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల మద్ధతుతో ఈ వర్గీకరణ సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రావినూతల సురేష్, దాసరి పెదయాకోబు, పి.ప్రసాద్, పులిమెల అన్నారావు, తాళ్లూరి యాకోబు, కోట వరదానం, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూటరన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**తెనాలి, ఆగస్టు 2 (ప్రభాతవార్త :** సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విధానం యూటరన్ విధానమని తల్లికి వందనం ఈ సంవత్సరం అమలయ్యేనా అంటూ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



పాలకుల తీరుపై తమదైన శైలిలో విమర్శలు చేశారు. శుక్రవారం ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తెనాలి వచ్చిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్థానిక గంగానమ్మ పేటలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పార్టీ శ్రేణులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని దుశ్శాలువాతో, పూల బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా తనకు అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అప్పిరెడ్డి పార్టీకి అందించిన సేవలను మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టామని, ప్రజలను మభ్యపెట్టి చంద్రబాబు నాయుడు గోబెల్ ప్రచారం చేశారని అన్నారు. వాస్తవంగా రాష్ట్రంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమానికి, వివిధ అభివృద్ధి పథకాలకు ఏ నిధులు ఎలా ఖర్చు చేసింది రికార్డు పరంగా విపులీకరించారని ఆ లెక్కల్లో రూ.7లక్షల కోట్లుగా చూపించారని దీన్ని చంద్రబాబునాయుడు రూ.14లక్షల కోట్లు అని నమ్మబలికించారని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ తల్లికి వందనం ఈ సంవత్సరం అమలయ్యేనా అంటూ ప్రశ్నించారు. ఉచిత గ్యాస్ అంశం కూడా తెరమీద కనబడటం లేదన్నారు. రానున్న రోజుల్లో మరలా వైసిపి జెండా తెనాలిలో రెపరెపలాడుతుందని, ఈ ప్రాంతంలో శాసన సభ్యుడిగా అన్నాబత్తుని శివకుమార్ క్రియాశీల కంగా సేవలు అందించారని అన్నారు. తనకు లభించిన అవకాశం ద్వారా రాష్ట్రంలో ప్రజల పక్షాన తమ పోరాటం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు ఎం.శేషగిరి రావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, బూరెల దుర్గ, తదితర వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డుల ద్వారా రైతు ప్రయోజనాలకు ప్రాధాన్యత పెంచుతాం

### -వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమీషనర్ విజయ్‌సునీత

**తెనాలి, ఆగస్టు 2 (ప్రభాతవార్త :** రైతులకు ప్రయోజనకరంగా రాష్ట్రంలోని ప్రతి మార్కెట్ యార్డును తీర్చిదిద్దుతామని వ్యవసాయ మార్కెట్ యార్డు విభాగం రాష్ట్ర కమీషనర్ విజయ్‌సునీత అన్నారు. శుక్రవారం తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డును కమీషనర్ విజయ్‌సునీత పరిశీలించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణనాన్ని పరిశీలించిన క్రమంలో యార్డులో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు దశల వారీగా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. నిమ్మకాయల కమీషన్ వ్యాపారులు, కార్మికులు, రైతులు కమీషనర్ దృష్టికి మౌలిక సదుపాయాల అంశాలను వివరించారు. ప్రధానంగా సిసి రోడ్ల ఏర్పాటు, మంచినీటి సరఫరా, సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టాలని కోరారు. రైతులకు లాభసాటిగా నిమ్మకాయల కొనుగోలు అమ్మకాలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. యార్డు అభివృద్ధి విషయంలో అంచనాలను సిద్ధం చేసి తమకు పంపిన నేపథ్యంలో పనుల ప్రాధాన్యతను గుర్తించి దశల వారీగా అభివృద్ధి పనులను చేపడతామన్నారు. కమీషనర్ వెంట ఆర్‌జెడి కాకుమాను శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు కార్యదర్శి రామసుబ్బారావు, కమీషన్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు, రైతులు ఉన్నారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేద్దాం

**కర్లపాలెం, ఆగస్టు02, ప్రభాతవార్త:** రెడ్‌క్రాస్ సొసైటీ ఆశయ సాధనకు కృషి చెద్దామని కర్లపాలెం గౌరవ తహశీల్దార్, మండల రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎస్ వెంకటరత్నం అన్నారు. శుక్రవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌ను మండల రెడ్‌క్రాస్ యూనిట్ గౌరవ భాగంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అధిక సభ్యులు చేర్పించి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెల్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్‌క్రాస్ యూనిట్ ఛైర్మన్ ఈపోలీస్‌రావు, ఎం పరమానందకుమార్, పి.ధనుంజయ్, బి.రాకేష్, జి.వెంకటరెడ్డి, పి.వెంకట్, నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన తెదేపా నాయకులు

**అమృతలూరు ఆగష్టు 2, ప్రభాత వార్త:** అమృతలూరు మండలం నూతన తహశీల్ధార్‌గా బాధ్యతలు చేపట్టిన కూచిపూడి నెహ్రుబాబును శుక్రవారం మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శరణు శేషగిరి రాజేంద్రప్రసాద్, పాములపాటి వెంకట సుబ్బారావు, కొత్తపల్లి రవీంద్రబాబు, కొసరాజు దేవకుమార్, నార్ల శ్రీనివాసరావు, అచ్చన వెంకటేశ్వరరావు, ఉదత బాలాజీ, బెనర్జీ, బేతాళ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## సిల్ట్ తొలగింపు

పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: వర్షాకాలం సమీపించడంతో మురునీరు పారుదలకు ఆటంకం లేకుండా మునిసిపల్ అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి నిత్యం కొన్ని వార్డులను ఎంచుకొని, ఆయా వార్డుల్లోని కాలువల్లో సిల్ట్‌ను తొలగించి డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. కాలువల్లో దోమల నివారణకు రసాయనాలను పిచికారి చేస్తున్నారు. ప్రజలు కూడా చెత్తా చెదారాలను కాలువల్లో పడవేయవద్దని శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం షరాఫ్ బజార్, చిన్న రామమందిరం, తుకాం మిల్లు తదితర ప్రాంతాల్లో కాలువలను శుభ్రం చేశారు. ఈ కార్యక్ర మాన్ని జనసేన పార్టీ నాయకులు షేక్ కరీ ముల్లా, యరసాని నాగ భూషణం, నాగిశెట్టి సుబ్బా రావు తదితరులు పరిశీలించారు.



## రేపు ఉచిత డయాబెటిక్ శిబిరం

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్, ఫ్రెండ్లీ వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లేగ్రౌండ్‌లో ఈ నెల 4వ తేదీ ఉదయం 7గంటలకు ఉచిత డయాబెటిక్ శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.నరసింహాచారి, కె.కిషోర్ తెలిపారు. శిబిరంలో ఉచితంగా షుగరు నిర్ధారణా పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. పరగడుపున, అల్పాహారం చేశాక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పట్టణ నూతన సీఐగా శోభన్‌బాబు



**వినుకొండ, ఆగస్టు2, ప్రభాతవార్త:** వినుకొండ పట్టణ సీఐగా యు.శోభన్‌బాబు శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అమ్మకాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే పౌరులు ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పౌరులు వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## అంగన్‌వాడీ సెంటర్‌కు కుర్చీలు, ఫ్యాన్లు అందజేత

**ఈపూరు, ఆగస్టు2, ప్రభాతవార్త:** యంగ్‌స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కొచ్చర్ల, ఉప్పరపాలెం గ్రామాల్లోని అంగన్‌వాడీ పాఠశాలలకు కుర్చీలు, ఫ్యాన్లు అందజేశారు. కార్యక్రమంలో పెనుమల వెంకటేష్, ఫౌండేషన్ ప్రెసిడెంట్ పమిడిపల్లి అనిల్, సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ కూరాకుల శ్రీదేవి, యోగేశ్వరరావు, ఇశ్రాయేలు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ముప్పరాజువారిపాలెంలో తల్లిపాల వారోత్సవాలు

నూజెండ్ల, ఆగస్టు2, ప్రభాతవార్త: మండలంలోని ముప్పరాజువారిపాలెం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ విన్యాసమ్మ, కార్యకర్తలు రాధా, సుబ్బారత్నం, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తల్లులకు అవగాహన కల్పించారు.



# బాపట్ల జిల్లా వార్త



## 9న వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య

**తెనాలి, ఆగస్టు 2 (ప్రభాతవార్త :** బ్రాహ్మణ సంఘీయ పురోభివృద్ధికి కోసం అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ వేద పాఠశాల ద్వారా వేద విద్యకు తగు ప్రాధాన్యం కల్పించాలని సంకల్పంతో వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య ముందుకు వెళుతుందని ఆ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమ్మణ్ణి సుబ్రమణ్యం, తాడేపల్లి సూర్యనారాయణమూర్తిలు పేర్కొన్నారు. శుక్రవారం నాజరుపేట సంకావారి కొట్ల బజారులో నూతనంగా నిర్మాణంలో ఉన్న విద్యా శంఖర బారతి నరసింహా సదనం నందు ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సంస్థ ప్రతినిధులు ఈనెల 9వ తేదిన నిర్వహించే సేవా కార్యక్రమాల గురించి వెల్లడించారు. ప్రధానంగా ఎల్‌కేజీ నుండి పిజీ వరకు చదివే విద్యార్ధులకు విద్యా అవసరాలు తీర్చే నోట్ పుస్తకాల పంపిణీ ఉంటుందని ఆ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. సంఘ విద్యార్ధులు నోట్ పుస్తకాల కోసం ముందుగా సంస్థ కార్యాలయంలో టోకెన్‌లు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతిరోజు సాయంత్రం సంఘ కార్యాలయంలో టోకెన్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సమాఖ్య ఉపాధ్యక్షులు భాగవతుల కామేశ్వరరావు, తాడేపల్లి ఆంజనేయులు, కె.వి.సుబ్రమణ్యం, తురిమెళ్ళ దక్షిణామూర్తి, రావినూతల రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక స్టాక్ పాయింట్‌లో అక్రమాలకు పాల్పడితే చర్యలు : సబ్‌కలెక్టర్

**కొల్లిపర, ఆగష్టు 2 ప్రభాతవార్త:** ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని, దీనిపై ఎటువంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి ఇసుక స్టాక్ పాయింట్‌ను ఆకస్మిక తనిఖీ చేసారు. స్టాక్ పాయింట్ వద్ద నిర్వహిస్తున్న రిజిష్టర్లు, రికార్డులు ..క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ విధానాన్ని పరిశీలించారు. వాహనదారుల సమస్యలు విన్న సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్ మాట్లాడుతూ ఇసుక స్టాక్ పాయింట్‌లో దళారులకు. నాయకులకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వవద్దన్నారు. టోకెన్లు ప్రతి రోజూ ఇవ్వాలని వరుస క్రమంలో వాహనాలకు ఇసుక నింపాల న్నారు. వాహనదారుల నుండి ఎటువంటి ఆరోపణలు రాకుండా చూచుకోవాలన్నారు. సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్ వెంట తహశీల్ధార్ జి.సిద్దార్ధ, తెనాలి రూరల్ సిఐ వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ పోతురాజు, ఆర్ఐ శ్రీనివాస రావు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

## కొల్లిపర తహశీల్దార్‌గా సిద్దార్ధ

కొల్లిపర, అగష్టు 2 ప్రభాతవార్త: కొల్లిపర నూతన తహశీల్ధార్‌గా గుమ్మడి సద్దార్ధ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టా రు. ఎన్నికల బదిలీలలో భాగంగా కొల్లిపర తహశీల్దార్ గా పనిచేసిన శ్రీనివాసరావును నెల్లూరు జిల్లాకు బదిలీపై వెళ్ళారు. పదవీ బాధ్యతలు చేపట్టిన తహశీల్ధార్ సిద్దార్ధను అధికారులు. .నాయకులు పుష్పగుచ్ఛం. .శాలువాతో ఘనంగా సత్కరించారు.



## ప్రభుత్వ వైఫల్యాలను గమనిద్దాం!!

### -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఆ ప్రభుత్వ వైఫల్యాలను గమనిద్దామని, కార్యకర్తలు ధైర్యాన్ని కల్పోకుండా నిబ్బరంగా ఉండాలని వెఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారు పెడుతున్న ఇబ్బందులను అంబటి దృష్టికి తీసుకెళ్ళారు. టిడిపి నాయకులు మన నాయకులకు సంబంధించిన ఆర్ధిక మూలాలపై దెబ్బకొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అంబటికి సూచించారు. మనం అధికారంలో వున్నప్పుడు ఇలాంటి దురాగతాలకు పాల్పడలేదని, అయితే టిడిపి మాత్రమే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అంబటి స్పష్టం చేశారు. యానిమేటర్లను తొలగించడంతోపాటు ఔట్ సోర్సింగ్ సేవలు అందిస్తున్న పలువురిని ఇప్పటికే తొలగించారని, ఇంకెవరైనా ఉంటే వారిని కూడా తొలగించేందుకు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని అంబటికి పలువురు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు సూరిశెట్టి శ్రీనివాసరావు, అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, షేక్ నాజర్, దాసరి శివరామకృష్ణ, చింతలపూడి మురళీకృష్ణ, కందుల వెంకటసుబ్బారావు, సోమన్నదొర, మూకిరి జాకబ్‌పాల్ తదితరులున్నారు.



## మలేరియాపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### - మలేరియా అధికారి ప్రభాకర్‌రెడ్డి

**తెనాలి, ఆగస్టు 2 (ప్రభాతవార్త :** ప్రజలు మలేరియా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని చినరావూరు తోట, పోతురాజు కాలనీలో మలేరియా, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఆరోగ్య సిబ్బంది సచివాలయ శానిటరీ సెక్రటరీలు సంయుక్తంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ దోమలు గ్రుడ్లు పెట్టే నీటి నిల్వలను తొలగించాలన్నారు. మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నీటి నిల్వలు వలన దోమలు తమ సంతతిని పెంచుకుని తద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధకాలు, మెదడువాపు వ్యాధి, జికా వైరస్ తదితర వ్యాధులు వ్యాప్తికి కారణమవుతున్నాయని ప్రజలు అవగాహన కల్పించుకొని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వాడుక నీటిపై మూతలు పెట్టుకోవాలని సూచించారు. తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులని, చిన్న దోమ పెద్ద ప్రమాదమని, ఈ దోమలకు కారణమైన నీటి నిల్వలు లేకుండా చూచటలో ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమన్నారు. వివిధ వీధులలో దోమలపై వివిధ కాల నినాదములు చదువుతూ ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దివి అనిత సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు షేక్ రషీద్, షేక్ నవీద్, ఏఎన్ఎం రావూరి దేవి, మాధవి, ఫైలేరియా లెప్రసీ కో ఆర్డినేటర్ ఎస్.రమణ, ఆషా కార్యకర్తలు, జి.మెర్సి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మొక్క నాటుదాం

**తెనాలి, ఆగస్టు 2 (ప్రభాతవార్త :** కుటుంబ బంధంలో అమ్మకు ఉన్న ప్రాధాన్యత అత్యున్నతమైదని, అదే విధంగా పర్యావరణ పరిరక్షణ కూడా అవసరమని అమ్మను తలుచుకుంటూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలనే ప్రధాని నరేంద్రమోదీ పిలుపును స్వాగతిస్తున్నామని పట్టణ బిజెపి అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కొత్తపేటలోని పాత గవర్నమెంట్ హాస్పటల్ వెనుక వీధిలో బిజెపి నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వాములు చేసే అంశమే అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమం అని పట్టణ బిజెపి అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు ఈ సందర్భంగా అన్నారు. అదే విధంగా ఎంఆర్‌పిఎస్ పోరాటాల ఫలితంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సముచితంగా ఉందని ఎబిసిడి వర్గీకరణ ద్వారా అనేక ఉప కులాలకు అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన సౌకర్యాలు లభిస్తాయని ఇదో శుభపరిణామం అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు తమిరిశ రఘు మాట్లాడుతూ భారతదేశానికి జాతీయ జెండాను రూపొందించిన రూపశిల్పి పింగళి వెంకయ్యకు నివాళి అర్పించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంత అవసరమో, దేశం కోసం విలువలతో కూడిన సేవలను అందించిన వారిని స్మరించుకోవడం అంతే అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గాజుల వెంకయ్యానాయుడు, పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కఠారి వాసుదేవనాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు తుమ్మల సాయి, టి.వెంకటేశ్వరరావు, శిఖా రవీంద్రబాబు, కుశల్‌రాజ్‌జైన్, డి.వీరయ్య, జనసేన నాయకులు పసుపులేటి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జిల ఏర్పాటుకు కసరత్తు

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరిగాక రైల్వేలో అనేక మార్పులు వచ్చాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందాక అతి వేగంగా నడిచే రైళ్ళు అందుబాటులోకి వచ్చాయి. అందులో భాగంగా రైల్వే లైన్లను ఆధునీకరించడం, రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, ప్రయాణీకులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించడంతోపాటు రైల్వే గేట్ల పరిధిలో ఫ్లయిఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు, అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు రైల్వే శాఖ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మండల పరిధిలోని మాచవరం, చింతలపూడి, నిడుబ్రోలు, ఆలూరు, తాళ్ళపాలెం, ఆరెమండ గ్రామాల పరిధిలో ఉన్న రైల్వే గేట్ల స్థానంలో రైల్వే గేట్లను ఎత్తేసి అండ్ బ్రిడ్జిల ఏర్పాటుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. అందులోభాగంగా శుక్రవారం రెవెన్యూ, రైల్వేశాఖాధికారులు సంబంధిత ప్రదేశాలను పరిశీలించి అక్కడి ప్రజలు, రైతుల యొక్క అభిప్రాయాలను స్వీకరించారు. మాచవరం రైల్వే గేట్ వద్ద ఫ్లయిఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేసేవిధంగానూ, మిగిలిన చోట్ల అండ్ బ్రిడ్జిలను నిర్మాణం చేసే విధంగా రైల్వే శాఖ ప్రణాళిక రూపొందించింది. దీనిపై రైతుల అభిప్రాయాలను సేకరించింది. ఆలూరు గేట్ వద్ద ఆ గ్రామ ప్రజలు మూడు మీటర్ల ఎత్తులో అండర్ బ్రిడ్జి నిర్మాణం చేస్తే తాము పండించిన ఉత్పత్తులను ఇండ్లకు తెచ్చుకునేందుకు ఇబ్బందిగా ఉంటుందని ఎత్తు పెంచాలని అధికారులను కోరారు. అందుకు స్పందించిన అధికారులు నాలుగు మీటర్ల ఎత్తున బ్రిడ్జి నిర్మాణం చేస్తామని చెప్పడంతో రైతులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిట్లు అధికారులు తెలిపారు. మిగిలిన చోట్ల ఎలాంటి అభ్యంతరాలు తమ దృష్టికి తీసుకురాలేదని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి, విజయవాడ డివిజన్ ఎస్ఎస్ఇ గురు, బాపట్ల డివిజన్ ఐఒడబ్ల్యు కిరణ్ తదితరులున్నారు.



## కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి

### - ఏపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపుకార్డులు మంజూరు చేయాలని, తద్వారా పంట రుణాలు, అన్నదాత సుఖీభవ అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోసం రైతుల వద్ద నుంచి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. సేకరించిన సంతకాలను త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేస్తామని చెప్పారు. కౌలు రైతులందరికీ గుర్తింపుకార్డులు రావాలంటే ప్రస్తుతం ఉన్న సీసీఆర్సీ చట్టాన్ని రద్దు చేసి భూ యజమానితో అంగీకారంతో సంబంధం లేకుండా కౌలు రైతులను నేరుగా గ్రామ సభల ద్వారా ప్రభుత్వమే గుర్తించాలన్నారు. ప్రభుత్వం అందజేసే పెట్టుబడి సాయం కౌలు రైతులకు అందకుండా పోతుందన్నారు. ఓసి కౌలు రైతులకు కూడా ఈ సాయం అందేవిధంగా చూడాలన్నారు. డిమాండ్ల సాధనకు కౌలు రైతుల సంఘం కార్యాచరణను ప్రకటిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వాకా ఏడుకొండలు, బొద్దులూరి నరసింహారావు, వాకా శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాపించండి

### ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంపూర్ణ

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపించాలని, తద్వారా బిడ్డలో రోగ నిరోధకశక్తిని పెంపొందింపచేయవచ్చని ఐసిడిఎస్ సెక్లార్ సూపర్ వైజర్ సంపూర్ణ సూచించారు మండల పరిధిలోని ములుకుదురు అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అన్ని విధాలుగా శ్రేష్టమన్నారు. డబ్బాపాలు బిడ్డకు అంత మంచిదికాదని చెప్పారు. ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యను తెలియజేసే ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం ప్రశాంతి, ఆశావర్కర్ పి.జానకీరావమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి, అంగన్‌వాడీ టీచర్ల కృష్ణకుమారి, నిర్మల, శారదా, సుజాత, మహిళా పోలీసు, బాలింతులు, గర్భవతులు, ఇతర తల్లులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు రుచిగా ఆహారపదార్ధాలు వడ్డించాలి

### -మునిసిపల్ ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు తయారుచేసి వడ్డించే భోజనం వేడిగా, రుచి, శుచిగా ఉండే విధంగా చూడాలని మునిసిపల్ ప్రత్యేకాధికారి, జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. స్థానిక శెట్టి కోటయ్య మునిసిపల్ పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎంత మంది విద్యార్థులున్నారు...?ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారు..?విద్యార్థుల హాజరు శాతం ఏ విధంగా ఉంది..? మెనూ ప్రకారం ఆహార పదార్థాలు తయారు చేసి వడ్డిస్తున్నారా..?లేదా..?అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకాధికారికి వివరాలను తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని చేతిలో పెట్టించుకొని రుచి చూశారు.

## భవాని శంకర్‌ను పరామర్శించిన అంబటి


**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు దాసరి భవానిశంకర్ కుమారుడు సాయి నిఖిల్ ఇటీవల హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ములుకుదురు వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సాయి నిఖిల్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంబటి వెంట వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మైనార్టీ నాయకుడు షేక్ నాజర్, కందుల వెంకటేశ్వర్లు, దాసరి శివరామకృష్ణ తదితరులున్నారు.




## వాహనదారులు పత్రాలు తప్పని సరి

### - అర్బన్ ఎఎస్సై షేక్ మహబూబ్ సుబాని

**పొన్నూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** వాహన చోదకులు తప్పని సరిగా సంబంధిత పత్రాలను చూపించాల్సి ఉంటుందని అర్బన్ ఎఎస్సై షేక్ మహబూబ్ సుబాని సూచించారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో శుక్రవారం రాత్రి వాహనాలను తనిఖీ చేశారు. సంబందిత పత్రాలు లేనివారికి, ట్రిబుల్ రైటర్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడిపేవారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. లైసెన్సు లేకుండా, సంబంధిత పత్రాలు లేకుండా వాహనాలను నడుపరాదని సూచించారు. మైనర్లకు వాహనాలను ఇచ్చినట్లయితే వారి తల్లిదండ్రులను బాధ్యులు చేసి జరిమానాలు విధిస్తామన్నారు. రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు తప్పవని సరిగా ధరించాలన్నారు. రహదారి సూచనలు పాటిస్తూ ప్రయాణాన్ని సుఖంగా సాగేవిధంగా చూసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం చట్టరీత్యానేరమన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## గణపవరం మంచినీటి చెరువును, వాటర్ ట్యాంక్ ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగష్టు2, ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు మంచినీరు అందించే వాటర్‌ట్యాంక్‌ల వద్ద ఫిల్టర్ బెడ్ వ్యవస్థ పనితీరును శుక్రవారం స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి, మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. చెరువునుంచి వచ్చే నీరు పరిశుభ్రంగా ఫిల్టర్



గణపవరం మంచినీటి చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

అవుతున్నాయా లేదా అని వారిని ప్రశ్నించారు. అక్కడనుంచి గణపవరం మంచినీటి చెరువును ప్రత్తిపాటి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం లాంటి కార్యక్రమాలు యుద్ధప్రాతిపదికన చేయాలని అధికారులను ఆదేశించారు. దీనిలో బాగంగా పట్టణంలో ప్రతిరోజు ఉదయం 6గంటలకే మున్సిపల్ కమీషనర్, పారిశుధ్య అధికారులు పట్టణంలో పర్యటించి ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది ఆ వనిలో నిమగ్నమైఉన్నారు. ప్రత్తిపాటి కూడా పట్టణంలో ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం చిలకలూరిపేట మున్సిపాలిటీకి ప్రత్తిపాటి కోరికమేరకు రూ90లక్షల నిధులను కేటాయించిన సంగతి విదితమే. ఆ నిధుల తో పట్టణంలోని అన్ని ప్రధాన మురుగుకాలువల లో పూడిక తీసే కార్యక్రమాన్ని ఇప్పటికే చేపట్టారు. ఆ కాలువలలో పూడిక తీస్తేనే పట్టణం లోని మురుగునీరు త్వరితగతిన బయటకు వెళ్లే అవకాశం ఉంటుందని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు పారిశుధ్యలోపం వలన ఎటువంటి వ్యాధులు రాకుండా తక్షణమే అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ప్రతినిత్యం ప్రత్తిపాటి ఆదేశాలు ఇస్తున్నారు. వార్డులలో ఆ వార్డుకు సంబంధించిన పార్టీ నాయకులను కూడా ప్రతిరోజు తమ వార్డు పరిధిలో పారిశుధ్యం, మంచినీటి సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తెలియచేసి వాటిని పరిష్కరించేవిధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, పారిశుధ్య అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట తహశీల్దార్‌గా మహ్మద్ హుస్సేన్



**చిలకలూరిపేట, ఆగష్టు 2, ప్రభాతవార్త:** చిలకలూరిపేట తహసిల్దార్‌గా ముప్పాళ్ల మండలంనుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన షేక్ మహ్మద్ హుస్సేన్ శుక్రవారం పదవీ భాద్యతలు చేపట్టారు. బదిలీలలో బాగంగా చిలకలూరిపేట తహసిల్దార్‌గా భవానీ శంకర్‌ను కేటాయించింది. కాగా డిప్యూటేషన్‌పై ముప్పాళ్ల తహసిల్దార్‌గా వేసిన షేక్ మహ్మద్ హుస్సేన్ చిలకలూరిపేట తహసిల్దార్‌గా వచ్చి భాద్యతలు చేపట్టారు. చిలకలూరిపేట తహసిల్దార్‌గా నియమించిన భవానీ శంకర్ డిప్యూటేషన్‌పై ముప్పాళ్ల తహసిల్దార్‌గా వెళ్లారు. కాగా తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసిల్దార్ రవికుమార్, కార్యాలయ సిబ్బందితో నూతన తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్ సమావేశాన్ని నిర్వహించారు.

## టిడ్కో గృహలలో అసాంఘీక కార్యక్రమాలను పూర్తిగా కట్టడి చేస్తున్నాం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగష్టు2, ప్రభాతవార్త:** పట్టణంలోని పేద ప్రజలకోసం 52 ఎకరాలలో నిర్మించిన 5,212 టిడ్కో గృహలను గత 5 సంవత్సరాలలో అప్పటి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆ గృహలు అసాంఘీక కార్యక్రమాలకు, అరాచక శక్తులకు నిలయంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే టిడ్కో గృహలపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పటికి 2సార్లు ఈ నెలరోజులలోపు టిడ్కో గృహలను సందర్శించి వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. కాగా శుక్రవారం మరోసారి టిడ్కో గృహలను మున్సిపల్, పోలీస్ అధికారులతో కలసి ప్రత్తిపాటి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ అసాంఘీక కార్యక్రమాలను పూర్తిగా కట్టడి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అక్కడ పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ సిఐ ఆధ్వర్యంలో ఆ గృహలలో ఇటీవల పల్లెనిద్ర కార్యక్రమాన్ని పట్టణ సిఐ,ఎస్ఐలు నిర్వహించారు. కొంతమంది గంజాయి అమ్మేవారు కూడా ఆ గృహలలో ఉంటున్నట్లు తెలిసి అన్నింటిపై పోలీసులు రైడ్ చేయడం జరిగిందని, కొంతమందిని అదుపులోకి తీసుకొని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు పంపడం జరిగిందని తెలిపారు. టిడ్కో గృహల సముదాయంలో ఇప్పటికే పెరిగిన పిచ్చిచెట్లు అన్నింటిని తొలగించడం జరిగిందన్నారు. వారికి కావలసిన మంచినీటి సదుపాయం, శానిటేషన్, వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. అక్కడ ప్రభుత్వ డిస్పెన్సరీ, అక్కడ ఉండేవారి పిల్లలు చదువుకోవడానికి పాఠశాల, పట్టణంలోకి వెళ్లి రావడానికి బస్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రత్తిపాటి వివరించారు. టిడ్కో గృహలు కేటాయించినవారు వారు ఆ గృహలను అమ్ముకోవటానికి వీలులేదని తేల్చి చెప్పారు. ఇకమీదట ఆ గృహలను ఎవరూ అమ్మడానికి వీలులేకుండా, రిజిస్ట్రేషన్లు జరగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎవరికి కేటాయించిన గృహలలో వారే వచ్చి నివసించాలని అన్నారు. నూతన టెక్నాలజీతో నిర్మించిన ఈ గృహలను పేద ప్రజలు వారికోసమే సద్వినియోగం చేసుకోవాలని మరోసారి ప్రత్తిపాటి వివరించారు. ప్రత్తిపాటితో పాటు పట్టణ సిఐ పి రమేష్, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



టిడ్కో గృహల వద్ద లబ్దిదారుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్తిపాటి, పట్టణ సిఐ పి రమేష్

## చిలకలూరిపేట రూరల్ సిఐగా భాద్యతలు చేపట్టిన బి సుబ్బనాయుడు

**చిలకలూరిపేట, ఆగష్టు2, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రూరల్ సిఐగా బదిలీపై వచ్చిన బి సుబ్బనాయుడు శుక్రవారం పదవీ భాద్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ సిఐగా పనిచేసిన శ్రీనివాసరెడ్డిని ప్రభుత్వం విఆర్‌కు పంపించింది. రూరల్ సిఐ సుబ్బనాయుడు గతంలో చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో నాదెండ్ల, చిలకలూరిపేట రూరల్ ఎస్ఐగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారు. నియోజకవర్గ ప్రజలతో సుబ్బనాయుడుకు మంచి సంబందాలు ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలలో శాంతి భద్రతలను కాపాడటమే తన ప్రధమ లక్ష్యమని ఈ సందర్భంగా సుబ్బనాయుడు తెలిపారు. అనంతరం చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును వారి నివాసంలో సుబ్బనాయుడు మర్యాదపూర్వకంగా కలసి బోకే అందచేశారు.



## నాదెండ్ల తహశీల్దార్‌గా ఎవి రమణ

**నాదెండ్ల, ఆగష్టు2, ప్రభాతవార్త:** నాదెండ్ల తహసిల్దార్‌గా ఆలపాటి వెంకటరమణ శుక్రవారం భాద్యతలు చేపట్టారు. ఇటీవల బదిలీలలో బాగంగా వెంకట రమణను యడ్లపాడు తహసిల్దార్‌గా కేటాయించారు. కాగా యడ్లపాడు నుంచి డిప్యూటేషన్‌పై నాదెండ్ల తహసిల్దార్‌గా శుక్రవారం బాధ్యతలు రమణ చేపట్టారు. కాగా నాదెండ్ల తహసిల్దార్‌గా వేసిన విజయశ్రీ డిప్యూటేషన్‌పై యడ్లపాడు తహసిల్దార్‌గా వెళ్లి అక్కడ భాద్యతలు చేపట్టారు. ఎన్నికల ముందు గతంలో రెండు సంవత్సరాల పాటు ఎవి రమణ నాదెండ్ల తహసిల్దార్‌గా పనిచేశారు.



## యడ్లపాడు తహశీల్దార్‌గా విజయశ్రీ

**యడ్లపాడు, అగష్టు 2, ప్రభాతవార్త :** యడ్లపాడు మండల తహశీల్దార్‌గా జె విజయశ్రీ శుక్ర వారం బాధ్యతలు చేపట్టారు. అమరావతి మండలం లో విధులు నిర్వహించుతూ ఉన్నారు. సాదారణ బదిలీలలో భాగంగా యడ్లపాడు రావటం జరిగింది. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించుతున్న అష్రపున్నీసా బేగం విజయవాడ సీసీఎల్ నుండి ఇక్కడకు రావటం జరిగింది. మరలా సీసీఎల్‌కు వెళ్లిపోయారు. తహశీల్దార్‌గా విధులు చేపట్టిన విజయశ్రీని కార్యాలయ సిబ్బంది, అధికారులు అభినందనలు తెలిపారు.




## గార్డ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

**చిలకలూరిపేట, ఆగష్టు2, ప్రభాతవార్త:** స్వచ్ఛంద సేవాసంస్థ జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ(గార్డ్స్) ఆధ్వర్యంలో పట్టణంలోని నరసరావుపేటరోడ్‌లో ఉన్న ప్రశాంతి వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానంతో పాటు వృద్ధులకు పండ్లు పంపిణీచేశారు. మాజీ ఎజిపి దాసరి చిట్టిబాబు తండ్రి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయంసిఎ జిల్లా అధ్యక్షుడు చుక్కా విన్సెంట్‌పాల్, గార్డ్స్ సంస్థ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి, సభ్యులు దాసరి చిట్టిబాబు, వి చంద్రం, బి రవి, యస్ దానయ్య, దార్ల బుజ్జిబాబులు పాల్గొన్నారు.

## బిడ్డకు అమృతంతో సమానం తల్లి పాలు

**యడ్లపాడు, అగష్టు 2, ప్రభాతవార్త :** తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని, అరోగ్యంగా ఎదగటంతోపాటు అయుష్షు ఎంచడంలో ఎంతగానో ఉపయోగ పడతాయని ఐసిడిఎస్ ప్రాజెక్టు



సెక్టార్ సూపర్‌వైజర్ జోజమ్మ తెలిపారు. మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని ఓసీ, ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం తల్లిపాల వార్సోవాలను నిర్వహించిన సందర్భంగా అమె ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తల్లిపాల విశిష్టతపై బాలింతలకు, తల్లులకు అవగాహన కలుగజేసారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి పున్నమ్మ, పి సుధారాణి, కె అనురాధ పాల్గొన్నారు.

## సింథటిక్ పైరోత్రాయిడ్ మందులు పిచికారీ చేయటం నష్టదాయకం : డీడీఏ

**యడ్లపాడు, అగష్టు 2, ప్రభాతవార్త :** ప్రత్తిపంట తొలిదశలో సింథటిక్ పైరోత్రాయిడ్ మందులు పిచికారి చేయటం నష్టదాయకమని జిల్లా వనరుల కేంద్రం డీడీఏ శివకుమారి తెలిపారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ప్రత్తి పంట పొలాలను క్షేత్రస్థాయిలో శుక్రవారం వ్యవసాయ అధికారులతో కలసి అమె పరిశీలించారు. సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. 30-40 రోజుల వసయస్సులో ప్రత్తిని అశించే తామర పురుగు, పచ్చదోమ నివారణ వేపగింజల కషాయం 5శాతం ఎసిఫెట్ 1.5గ్రాములు లీటరు నీటికి పిచికారి చేయాలన్నారు. తదుపరి నర్సరావుపేట ఏడీఏ మస్తానమ్మ మాట్లాడుతూ పంట వేసిన 45 రోజుల తర్వాత లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బుట్టలోని పురుగు ఉధృతి అధారంగా రసాయన మందులు పిచికారీ చేసుకోవాలన్నారు. అధిక వర్షాలకు దెబ్బతిన్న పంట నష్ట నివారణకు కోపర్ అక్సీక్లోరైడ్ 3గ్రాములు లీటరు నీటికి పిచికారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సిహెచ్ సరిత, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## రూరల్ సి.ఐ.గా రామకృష్ణ

**నరసరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త :** నరసరావుపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శుక్రవారం పసుపులేటి రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉద్యోగ బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఆయనకు సర్కిల్ పరిధిలోని పలువురు ఎస్.ఐ.లు, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సి.ఐ. రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పలు గ్రామాల్లో ఘర్షణలు జరిగాయన్నారు. ఘర్షణలకు అవకాశం ఉన్న గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. వివాదాస్పద గ్రామాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలను తీసుకుంటున్నామన్నారు. గుట్కా, గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, అమ్మకాలను సహించబోమన్నారు. రోడ్లపై పుట్టినరోజు వేడుకలు, డిజే పాటలు, కేక్ కటింగ్‌లు బహిరంగంగా నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. తనకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు, ఎస్పీ కంచేటి శ్రీనివాసరావులకు సి.ఐ.రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.



## కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త :** పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ మైదానంలో అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలు రెండవ రోజు కొనసాగాయి. వివరాలను గ్రౌండ్ ఇన్‌చార్జి సీతాపతిరావు తెలియజేశారు. మెన్స్ అండర్-19 అంతర్‌జిల్లాల పోటీలు రెండవ రోజులో భాగంగా తూర్పు గోదావరి జిల్లా జట్టు - కర్నూలు జిల్లా జట్లు తలపడ్డాయి. మొదటి ఇన్నింగ్స్‌లో కర్నూలు జట్టు 145 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 127 పరుగులు చేసింది. ప్రత్యర్థి తూర్పు గోదావరి జిల్లా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 176 పరుగులు చేసి రెండవ ఇన్నింగ్స్‌లో 56 పరుగులను చేసి తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## అనధికార లేఅవుట్లు వేసి ప్రజలను మోసం చేస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగష్టు2, ప్రభాతవార్త: పట్టణ పరిసర ప్రాంతాలలో అనధికార లేఅవుట్లు వేసి ప్రజలను మోసగిస్తే సహించేది లేదని శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. గత 5 సంవత్సరాలలో జరిగిన దోపిడికి అడ్డుకట్ట వేయడానికి ధృడమైన నిర్ణయం తీసుకున్నామని ప్రత్తిపాటి వివరించారు. అధికారికంగా అన్ని అనుమతులతో వేసిన లేఅవుట్ల ద్వారా ఇకనుండి స్థిరాస్థి వ్యాపారులు వారి వ్యాపారాలను స్వేచ్ఛగా చేసుకోవచ్చునని ప్రత్తిపాటి వివరించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలుచోట్ల మురుగుకాలువలలో పూడికతీసే కార్యక్రమాలను పరిశీలించారు. రిజిష్టార్ కార్యాలయం రోడ్‌లో ఉన్న హీరోహోండా షోరూం దగ్గర మంచినీటి పైప్‌లైన్‌కు చేస్తున్న మరమ్మత్తులను ఆయన పరిశీలించారు. అదేవిధంగా రిజిష్టార్ కార్యాలయం వద్దనున్న సులభా కాంప్లెక్స్‌ను కూడా పరిశీలించారు. సులభ కాంప్లెక్స్ ద్వారా వచ్చే వ్యర్థాలను మురుగుకాలువనీటిలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న కాలంలో మెరుగైన శానిటేషన్‌ను పట్టణ ప్రజలకు అందించి ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తామని ప్రత్తిపాటి వివరించారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

**నరసరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త :** నరసరావుపేటలో శుక్రవారం ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంఏఎం మహిళా కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్ .శేషగిరిరావు, డైరెక్టర్ శ్రావ్య, పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పల్నాడు రోడ్డు నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ జాతీయ పతాకం రూపశిల్పి పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వంద అడుగుల జాతీయ జెండా ర్యాలీ నిర్వహించిన ఎంఏఎం విద్యాసంస్థలను ఆయన అభినందించారు. బాల్యం నుండే దేశం కోసం పింగళి వెంకయ్య అడుగులు వేశారన్నారు. ఎంతో దేశభక్తి కలిగిన మహనీయుని జయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు, ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ ర్యాలీని విజయవంతం చేసిన విద్యార్థులు, పట్టణ ప్రముఖులతో పాటు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.జిలానీమాలిక్, కనుమూరి అనంతలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.




ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తదితరులు

## నరసరావుపేట క్లీన్ అండ్ గ్రీన్ లక్ష్యమే స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేట క్లీన్ అండ్ గ్రీన్ లక్ష్యమే స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 6,9,18,27 వార్డులలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను ఎమ్మెల్యే అరవింద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో కాలువలలో సిల్ట్ తొలగింపుతో పాటు వీధుల్లో పారిశుధ్యం మెరుగుదలకు సంబంధించి రోడ్లు శుభ్రం చేయడం, చెత్తను ఎత్తడం తదితర కార్యక్రమాలను స్వయంగా మున్సిపల్ సిబ్బంది, అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరవింద్‌బాబు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. సచివాలయ, మున్సిపల్ సిబ్బంది అధికారులకు ప్రత్యేక ఆదేశాలను శానిటేషన్ డ్రైవ్‌కు సంబంధించి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి రోజూ మూడు నాలుగు వార్డులను ఎంపిక చేసుకొని శానిటేషన్ డ్రైవ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణతో పాటు సాయంత్రం పూట దోమల నివారణకు సంబంధించి ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజలు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌కు తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సి.రవిచంద్రారెడ్డితో పాటు పార్టీ నాయకులు వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, క్రాంతికుమార్, పోకా శ్రీను, ఏవిఆర్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, ఆగష్టు 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీనిచ్చారు.



## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

**నరసరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త :** మండలంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. శుక్రవారం ఉప్పలపాడు గ్రామంలో పార్టీ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు కనకా పుల్లారెడ్డి మాతృమూర్తి కనకా ఆదిలక్ష్మి 3వ వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదిలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మండల నాయకులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి వెంట పార్టీ నాయకులు యన్నం రాధాకృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటప్పారెడ్డి, భవనం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులు సమయపాలన పాటించాలి:తహశీల్దార్

**రెంటచింతల, ఆగష్టు 2 ప్రభాతవార్త:** ఉద్యోగులు సమయపాలన పాటించాలని, వచ్చిందే టైం.. చేసిందే డ్యూటీ అన్న చందంగా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తే చర్యలు



తప్పవని తహసీల్దార్ జి కరుణకుమార్ సున్నితంగా హెచ్చరించారు. శుక్రవారం రెంటచింతల తహసీల్దార్‌గా కరుణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉదయం 10 గంటలకు కార్యాలయాన్ని తెరిచి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సర్కారు కార్యక్రమాలను పగడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉంటుందన్నారు. సిబ్బంది వ్యక్తిగత విధుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## సత్యనారాయణకు అమెరికా హోప్ థియాలాజికల్ యూనివర్శిటీ డాక్టరేట్

**నరసరావుపేట, ఆగష్టు 2 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన పరిటాల సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్‌ను అమెరికా హోప్ థియాలాజికల్ యూనివర్శిటీ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఎంతో మందికి సేవలందించిన కార్యక్రమాలకు గుర్తింపు లభించడం సంతోషంగా ఉందన్నారు. తనకు డాక్టరేట్ రావడం, సేవా కార్యక్రమాలకు సంబంధించి బాధ్యతను మరింత పెంచిందన్నారు. పేదలకు రానున్న రోజుల్లో తన చేయూతను ఖచ్చితంగా అందిస్తామన్నారు. మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి, హైకోర్టు జడ్జి డాక్టర్ మధుసూదన్, విశ్రాంత ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రమోహన్, ప్రముఖులు రాజేంద్ర, జ్యోతి తదితరులు కార్యక్రమంలో పాల్గొని తనకు అభినందనలు తెలిపారన్నారు. వారితో పాటు తన సేవా కార్యక్రమాలకు సహకారం అందించిన వారికి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.




## తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం: పీహెచ్‌సీ డాక్టర్ కృష్ణారెడ్డి

**రెంటచింతల, ఆగష్టు 2 ప్రభాతవార్త:** తల్లిపాలతోనే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని వైద్యాధికారి కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిచారు. తల్లిపాల వల్ల బిడ్డలకు కలిగే ప్రయోజనాలను బాలింతలకు వివరించారు. పుట్టిన గంట నుంచే బిడ్డలకు తల్లిపాలు తాపించాలని సూచించారు. తల్లిపాలు బిడ్డల మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ప్రతి తల్లీ తన బిడ్డకు జన్మనిచ్చిన గంట నుంచే పాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ శర్మ, ఆంజనేయులు, హెల్త్ సూపర్‌వైజర్ నిర్మల, లక్ష్మి ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## అర్థరాత్రి స్కూటీ దగ్ధం

మాచర్ల, ఆగష్టు 2 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని 27వ వార్డుకు చెందిన షేక్ సమద్ పట్టణంలో వాచ్ మెకానిక్‌గా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి వ్యాపార పనులు ముగించుకొని తన స్కూటీని ఇంటి వద్ద పార్కింగ్ చేశాడు. అర్థరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీకి నిప్పంటించారు. మంటలు వ్యాపించడంతో బయటకు వచ్చిన సమద్ మంటలను ఆర్పివేశారు. దీనిపై పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



## 5న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కారంపూడి, ఆగష్టు 2 ప్రభాతవార్త: కారంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 5వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరగనున్నట్లు ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు గ్రామ సర్పంచులు పాల్గొనాలని ఆయన తెలిపారు. సమావేశంలో వివిధ అంశాలపై చర్చ జరగనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## దుర్గి తహశీల్దారుగా ఫణింద్రకుమార్

**దుర్గి, ఆగష్టు 2, ప్రభాతవార్త :** దుర్గి తహశీల్దారుగా ఇమ్మినేని ఫణింద్రకుమార్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. దుర్గి డిప్యూటి తహశీల్దారుగా పనిచేస్తున్న ఫణింద్రకుమార్‌కు పూర్తి అదనపు బాధ్యతలతో తహశీల్దారుగా నియమిస్తూ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందాయి. ఎన్నికల సమయంలో తహశీల్దారుగా వ్యవహరించిన రజనికుమారి సొంత జిల్లా ప్రకాశం జిల్లాకు వెళ్ళటంతో దుర్గి తహశీల్దారుగా జి.వేణు గోపాల్‌ను నియమించారు. అయితే ఆయన బాధ్యతలు స్వీకరించకపోవటంతో డిప్యూటి తహశీల్దారు ఫణింద్రకుమార్‌కు అదనపు బాధ్యతలతో తహశీల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు అందాయి. బాధ్యతలు స్వీకరించిన ఫణింద్రకుమార్‌ను కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## ఎమ్మార్పీఎస్ నేతలు ర్యాలీ

**మాచర్ల, ఆగష్టు 2 ప్రభాతవార్త:** పట్టణంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ర్యాలీ జరిపారు. గులాంలు చల్లుకుంటూ బాణాసంచా కాల్చుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మందాకృష్ణ మాదిగకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు.

# లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ 'అలనాటి రామచంద్రుడు'

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ, మోక్ష లీడ్‌రోల్స్‌లో నటిస్తున్న లవ్ ఎంటర్‌టైనర్ 'అలనాటిరామచంద్రుడు' చిలుకూరి ఆకాష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. టాప్ ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్‌విసి (శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్) ఈ చిత్రాన్ని ఆగస్ట్ 2న గ్రాండ్‌గా విడుదలైంది. ఈ నేపథ్యంలో హీరో కృష్ణ వంశీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.




**మీకు సినిమాపై ఆసక్తి ఎప్పుడు ఏర్పడింది? మీ జర్నీ గురించి చెప్పండి?** మాది కడప. చిన్నప్పటి నుంచి సినిమాలంటే పిచ్చి,ఫాషన్. ముఖ్యంగా మాస్ సినిమాలంటే చాలా ఇష్టం. బాలయ్య, ఎన్టీఆర్, ప్రభాస్ సినిమాలు.. ఇలా మాస్ సినిమా ఏదున్నా ఫస్ట్‌డేనే చూసేవాడిని. కాలేజ్‌లో వున్నప్పుడు ఒక షార్ట్‌ఫిల్మ్‌లో నటించాను. ఇంజనీరింగ్ చేశాను. కోవిడ్ సమయంలో సత్యనంద్ దగ్గన నటలో శిక్షణ తీసుకున్నాను. హైదరాబాద్‌కు వచ్చి సినిమా ప్రయత్నాలు చేశాను. ఈ క్రమంలో డైరెక్టర్ ఆకాష్ అడిషన్ నచ్చి ఈ సినిమా చేయడం జరిగింది.

**'అలనాటి రామచంద్రుడు' కథలో మీకు నచ్చిన పాయింట్ ఏమిటి?**
డైరెక్టర్ ఆకాష్ చాలా అద్భుతమైన కథ చెప్పారు. మ్యూజిక్, విజువల్స్ రెఫరెన్స్‌తో సహా చెప్పారు. ఆయన చెప్పినపుడే మంచి సినిమా చూసిన అనుభూతి కలిగింది. ఇందులో నా పాత్ర పేరు సిద్ధు. తనది ఇంట్రోవర్ట్ క్యారెక్టర్. చాలా కాంప్లెక్స్ క్యారెక్టర్.

**ఈ సినిమా కోసం మీరు చేసిన హోం వర్క్ ఏమిటి?** ఇందులో నాది ఇంట్రోవర్ట్ క్యారెక్టర్. హాలీవుడ్‌లో ఒరెండు సినిమాలు చూశాను. అవి చూసి కొన్ని నేర్చుకున్నాను. అలాగే ఈపాత్రకు చాలా దగ్గరైన నాఫ్రెండ్ వున్నాడు. వాడిని గుర్తు చేసుకున్నాను. తను నాకు మంచి రిఫరెన్స్‌గా యూజ్ అయ్యాడు.

**'అలనాటి రామచంద్రుడు' యూత్‌కి కనెక్ట్ అయ్యే సినిమానా?**
యూత్ థౌసెండ్ పెర్సెంట్ కనెక్ట్ అవుతారు. అలాగే ఫ్యామిలీ కూడా కనెక్ట్ అవుతుంది.

**'అలనాటి రామచంద్రుడు' టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?** ఇందులో సిదుధ పాత్ర నిజాయితీగా గల మనిషి. రాముడులాంటి మనిషి. ఒక్క అబద్ధం కూడా చెప్పడు. తనలో తనే ఘర్షణ పడుతుంటాడు. బ్యూటీఫుల్, పొయిటిక్‌గా వుంటుంది.

**ఇందులో డ్యాన్స్, ఫైట్స్ ఉన్నాయా?**
వున్నాయి. డ్యాన్స్ చిన్నప్పటి నుంచి చేసేవాడిని. ఫైట్స్ చేయడం ఫస్ట్ టైం. ఎమోషన్‌కి తగ్గట్టే ఫైట్స్ వస్తాయి. కొన్ని స్టంట్స్ నేర్చుకున్నారు.

**హీరోయిన్ మోక్షతో వర్కింగ్ గురించి?**
మోక్ష నా కంటే సినీయర్, ఇప్పటికే కొన్ని సినిమాలు చేసింది. అయినప్పటికీ తను చాలా డౌన్ టు ఎర్త్ వుంటుంది. మా పాత్రలకు తగ్గట్టు కెమిస్ట్రీ చాలా కుదిరింది. తను చాలా అద్భుతంగా పెర్ఫారెన్స్ చేశారు. డైరెక్టర్ ఆకాషన ఇంత గొప్ప అవకాశం ఎప్పటికీ రుణపడి ఉంటాను. అలాగే దిల్ రాజు సపోర్ట్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేను.

**కొత్త కథలు విన్నారా?**
'అలనాటి రామచంద్రుడు' హీరోగా నా మొదటి మెట్టు. ప్రస్తుతం ఈ సినిమాపై నా దృష్టి ఉంది. కొన్ని కథలు విన్నాను.

# 'సరిపోదా శనివారం' పవర్ ప్యాక్డ్ యాక్షన్ పోస్టర్

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్సెస్,సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. రీసెంట్‌గా రిలీజైన నాట్ ఏ టీజర్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే సినిమాలోని ఇంపార్టెంట్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేస్తూ రిలీజ్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా సరిపోదా శనివారం మేకర్స్ ఓ బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజైంది. ఈ పోస్టర్ నాని పవర్ ప్యాక్డ్ లుక్‌లో అదరగొట్టాడు. రగ్గడ్‌లో లుక్‌లో చేతిలో వెపన్ పట్టుకుని పవర్‌ఫుల్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్‌లో కనిపించారు. మూవీలో హై ఆక్టేవ్ యాక్షన్ వుండబోతోందని ఈ పోస్టర్ చూస్తే అర్థమౌతోంది. ఈ చిత్తాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్‌దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్ - అడ్వెంచర్‌కు కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఆగస్ట్ 29, 2024 తెలుగు,



తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: నాని, ప్రియాంక అరుల్ మోహన్, ఎస్‌జె సూర్య, సాయి కుమార్, అజయ్, అదితిబాలన్, మురళీశర్మ, అజయ్‌ఘోష్, హర్షవర్ధన్, శుభలేక సుధాకర్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వివేక్‌ఆత్రేయ, నిర్మాతలు: డివివి దానయ్య, కళ్యాణ్‌దాసరి, బ్యానర్: డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం:జేక్స్ బిజోయ్, డీవోపీ: మురళిజి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్స్ తదితరులు.

# 'సిఎం రేవంత్'తో భరత్ భూషణ్ భేటీ

తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందున భరత్‌భూషణ్ తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి తెలుగు సినీ ఇండస్ట్రీ సమస్యలు, గద్దర్ అవార్డ్స్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు భరత్ భూషణ్ మాట్లాడుతూ, ఎంతో బిజీ షెడ్యూల్ ఉండి కూడా కలవడానికి అవకాశం ఇచ్చి ముచ్చటించినందుకు సిఎంరేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటు



న్నాను. ఇండస్ట్రీలో ఉన్న సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వం నుంచి ఎప్పుడు సహాయం అందుతుందని ఆయన చెప్పడం చాలా ఆనందంగా ఉంది. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు భరత్ భూషణ్‌కి అభినందనలు. నా అమెరికా పర్యటన తర్వాత తెలుగు సినీ ఇండస్ట్రీలో మీటింగ్ ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం తరపు నుంచి ఎలాంటి సపోర్ట్ కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉనామన్నారు.

# 'వేద' ట్రైలర్ విడుదల

జాన్ అబ్రహం, శర్వారి ప్రధాన పాత్రధారులుగా నిఖిల్ అద్వానీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ థ్రిల్లర్ 'వేద'. జీ స్టూడియోస్, ఎమ్మాయ్ ఎంటర్‌టైన్‌మెంట్, జె.ఎ.ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై రూపొందిన ఈ చిత్రం ఇండిపెండెన్స్‌డే సందర్భంగా ఆగస్టు15న విడుదలవుతుంది. "వేద' లాంటి సినిమాలో భాగం కావడం నాకెంతో ఎగ్జయిటింగ్‌గా అనిపిస్తోంది. మంచి వైపు నిలబడాలని, పోరాటం చేయాలని అందరినీ ప్రేరేపించే కథంశంతో సినిమా తెరకెక్కింది' అన్నారు జాన్ అబ్రహం. చిత్ర దర్శకుడు నిఖిల్ అద్వానీ మాట్లాడుతూ, 'సినిమా అంటే కేవలం వినోదాన్ని అందించే మాధ్యమేకాదు. మంచి సందేశాన్ని కూడా అందిస్తుందని నమ్ముతాను. వేద సినిమా చూసిన తర్వాత మంచి ప్రేక్షకుల మనసుల్లో గుర్తుండిపోయే సినిమా అని విశ్వసిస్తున్నానని అన్నారు. ఉమేష్ కె.ఆర్. బన్సాల్, సీబీఓ, జీ స్టూడియోస్ మాట్లాడుతూ, 'వేద' అనేది



బలమైనపాత్రలతో కూడిన శక్తివంతమైన కథ. ప్రేక్షకుల మనసులకు హత్తుకునే సినిమా అని నమ్ముతున్నానని అన్నారు. ఎమ్మాయ్ ఎంటర్‌టైన్మెంట్ మధు జోజ్వానీ మాట్లాడుతూ, 'వేద' వంటి సినిమా ప్రేక్షకులకు అందించటం మా అందరికీ ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది. దీన్ని ఆగస్టు 15న విడుదల చేస్తుండటం మాకెంతో గర్వకారణంగా అనిపిస్తోందని అన్నారు. జాన్ అబ్రహం, శర్వారి ప్రధాన పాత్రల్లో నటించిన 'వేద' చిత్రంలో అభిషేక్ బెనర్జీ కీలక పాత్రను పోషించారు. తమన్నా భాటియా స్పెషల్ అప్పియరెన్స్ అలరించబోతున్నారు.

# 'విడి12' టైటిల్, ఫస్ట్ లుక్

అభిమానులు రౌడీ అని అభిమానంతో పిలుచుకొనే విజయ్ దేవరకొండ, తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో స్టార్‌గా ఎదగడమే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రేక్షకులకు చేరువయ్యారు. విజయ్ దేవరకొండ



సినిమా వస్తుంటే దేశవ్యాప్తంగా ప్రేక్షకుల దృష్టి ఉంటుంది. అలాంటి విజయ్, 'మళ్లీరావా', 'జెర్సీ' చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు, జాతీయ అవార్డు విజేత గౌతమ్ తిన్ననూరి చేతులు కలిపారు. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంలో అందరికీ థ్రిల్ చేయడానికి సిద్ధమతున్నారు. 'విడి12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. విజయ్‌దేవరకొండ, గౌతమ్ నూరి కలయికలో వస్తున్న మొదటి సినిమా కావడంతో 'విడి12'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలుఉన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ చిత్రాన్ని అద్భుతంగా మలుస్తున్నారు. థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడమే లక్ష్యంగా, ఎక్కడా రాజీ పడకుండా ఎంతో శ్రద్ధతో, అవిశ్రాంతంగా పనిచేస్తోంది చిత్రబృందం. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ శ్రీలంకలోని సుందరమైన ప్రదేశాల్లోజరిగింది. ఇప్పటిదాకా 60శాతం చిత్రీకరణ పూర్తయింది. ఈక్రమంలో చిత్రం విడుదల తేదీని ప్రకటించారు నిర్మాతలు. 2025, మార్చి 28వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఈ ఆగస్టులో ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

# '35-చిన్న కథకాదు' స్పెషల్ గ్లింప్స్

నివేత థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. '35 - చిన్న కథకాదు'. సురేష్‌ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్ చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ లెక్కల మాస్టారు ఎమ్. చాణక్యవర్మగా యాక్టర్ ప్రియదర్శిని పరిచయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. లెక్కలు మాస్టారుగా ప్రియదర్శి క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. లుక్ పెర్ఫార్మన్స్ చాలా నేచురల్‌గా వున్నాయి. ఈ గ్లింప్స్ ప్రియదర్శి క్యారెక్టర్, సినిమా క్యూరియాసిటీని పెంచింది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైన్ మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా సిద్ధమైంది. పెళ్లిచూపులు, సమ్మోహనం, అంటే సుందరానికీ తదితర చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించిన వివేక్ సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. ఆకాశం నీ హద్దు రా, అంటే సుందరానికి, సర్పిరా, కుబేర తదితరచిత్రాలకు గ్రేట్ విజువల్స్‌తో మంచి పేరు తెచ్చుకున్న నికేత్ బొమ్మి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ డిజైన్‌ను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టి.సి ప్రసన్న ఎడిటర్. '35 - చిన్న కథకాదు' ఆగస్టు 15న తెలుగు,



తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. నటీనటులు: నివేదాథామస్, పియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్. రచన, దర్శకత్వం: నందకిషోర్ ఈమాని, నిర్మాతలు: రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి, బ్యానర్: సురేష్ ప్రొడక్షన్స్.ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ సంగీతం: వివేక్‌సాగర్, డీవోపీ: నికేత్ బొమ్మి, ఎడిటర్: టిసి ప్రసన్న, డైలాగ్స్: నందకిషోర్ ఈమాని, ప్రశాంత్ విఘ్నేష్ అమరావతి. ప్రొడక్షన్ డైజైనర్: లతానాయుడు, పబ్లిసిటీ డిజైనర్: శక్తి గ్రాఫిక్స్, అనీష్‌పెంటి. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్ సౌమిత్రి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: శివానిదోభాల్, లిరిక్స్: కిట్టు విస్సాప్రగడ, భరద్వాజ్‌గాలి, కాస్ట్యూమ్‌డిజైనర్: ప్రిన్సి వైద్, లైన్ ప్రొడ్యూసర్: విన్సెంట్ ప్రవీణ్.

# 'ప్రొడక్షన్ నం.3' స్పెషల్ పోస్టర్

డిఫరెంట్ సబ్జెక్ట్స్‌తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరోఅశ్విన్‌బాబు మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో రాబోతున్నారు. మెడికో థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతిరెడ్డి లావిష్‌గా నిర్మిస్తున్నారు. అశ్విన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా, చిత్ర యూనిట్ అశ్విన్‌బాబుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ అదిరిపోయింది. సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈచిత్రంలో అశ్విన్‌బాబుకి జోడిగా రియా సుమన్ నటిస్తుండగా అయేషాఖాన్ మురళీశర్మ, సచిన్‌ఖేడేకర్, అజయ్, విటివి గణేష్, యెష్మాచౌదరి, సుదర్శన్, శకలకశంకర్, రాఘవ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం హైదరాబాద్, వైజాగ్, కొడయ్ కెనాల్‌ల్లో 75% షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సంవత్సరం చివరిలో ప్రేక్షకులు ముందుకి రాబోతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. గౌరిహరి మ్యూజిక్ అందిస్తుండగా, ఎం ఎన్ బాల్ రెడ్డి డీవోపీ, విప్లవ నైషదం ఎడిటర్, సురేష్ (బేబీ సురేష్) ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. నటీనటులు: అశ్విన్‌బాబు, రియాసుమన్, అయేషాఖాన్, మురళీశర్మ, సచిన్‌ఖేడేకర్, అజయ్, విటివి గణేష్, యెష్నాచౌదరి, సుదర్శన్, శకలక శంకర్ రాఘువ. స్టోరీ-స్క్రీన్‌ప్లే - డైరెక్షన్: మామిడాల ఎం.ఆర్. కృష్ణ, నిర్మాత:టి. గణపతి రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: టి. బద్రినాథ్‌రెడ్డి, బ్యానర్: అరుణ శ్రీ ఎంటర్టైన్మెంట్స్, డీవోపీ:ఎం.ఎన్ బాల్ రెడ్డి. మ్యూజిక్:గౌరహరి, ఎడిటర్: విప్లవ్ నైషదం, ఫైట్స్: పృథ్వి, ఆర్ట్: సురేష్ (బేబీ సురేష్).



# 'ప్రొడక్షన్ నంబర్ 2' అక్టోబర్‌లో షూటింగ్

యారో సినిమాస్, దోలాముఖి సబ్‌బల్టాన్ ఫిల్మ్స్ తమ లేటెస్ట్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాయి. ఇది రెండు నిర్మాణ సంస్థలకు సెకండ్ ప్రొడక్షన్‌వెంచర్. వెరీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్‌రోల్‌లో చేస్తున్న ఈ కంప్లీట్ ఎంటర్‌టైనర్‌తో వంశీరెడ్డి దొండపాటిని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రముఖ రైటర్, డైరెక్టర్ వేణు ఊడుగుల అడిషనల్ కంట్రిబ్యూషన్‌తో బూసం జగన్ మోహన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషనల్ డెప్త్‌తో కూడిన అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బ్యానర్స్‌పై రెండో ప్రొడక్షన్‌గా ఈ చిత్రం కథపరంగా, ప్రొడక్షన్ క్వాలిటీలో న్యూ స్టాండర్డ్స్‌ని సెట్ చేయడానికి సిద్ధంగాఉంది. శ్రీనివాస్‌గౌడ్ అనే పాత్రను అతని భార్యశ్రీలత నుంచి విడాకులు తీసుకున్నట్లు సూచించే స్టాంప్ పేపర్‌తో యూనిక్ స్టయిల్‌లో అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ సినిమా షూటింగ్ అక్టోబర్‌లో ప్రారంభం కానుంది. కొత్త టాలెంట్‌ని డిస్కవర్ చేయడానికి నటీనటుల కోసం టీమ్ ఓపెన్ కాస్టింగ్ కాల్‌ని అనౌన్స్ చేసింది. ఈ సినిమా టెక్నికల్ టీం, ఇతర వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియచేస్తారు. నటీనటులు: తరుణ్ భాస్కర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వంశీ రెడ్డి దొండపాటి, నిర్మాతలు: బూసం జగన్ మోహన్ రెడ్డి అండ్ వేణు ఊడుగుల, బ్యానర్స్: యారో సినిమాస్ అండ్ దోలాముఖి సబ్‌బల్టాన్ ఫిల్మ్స్, పిఆర్‌వో: వంశీ-శేఖర్.



# 'పొట్టేల్' స్పెషల్ పోస్టర్ రిలీజ్

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్కూరి డైరెక్ట్ చేస్తున్న పొట్టేల్ రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్‌హానెస్ట్ నావల్ కాన్సెప్ట్ మూవీ. ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ సినిమాలోని ఇప్పటిదాకా విడుదలైన 4పాటలు చాట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి. అనన్య నాగళ్ల బర్త్ డే సందర్భంగా మేకర్స్ స్పెషల్‌పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో అనన్య రూరల్ ట్రెడిషనల్ లుక్‌లో చాలానేచురల్‌గా కనిపించారు. ఇందులో పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. బుజ్జమ్మగా అనన్య క్యారెక్టర్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉండబోతోంది. ఈ మూవీలో అజయ్ ఒకపవర్ ఫుల్ రోల్‌లో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్ టెర్రిఫిక్‌గా ఉండబోతోంది. ఈచిత్రాన్ని నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్నారు. శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ మోనిష్‌భూపతి రాజు, ఎడిటింగ్ కార్తీక శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్షన్ నార్ని శ్రీనివాస్. త్వరలోనే ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నటీనటులు: యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్ ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శక త్వం: సాహిత్ మోత్కూరి, నిర్మాతలు: నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగే, బ్యానర్లు: నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్ సంగీతం: శేఖర్ చంద్ర, సినిమాటోగ్రాఫర్: మోనిష్ భూపతి రాజు, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, లిరిక్స్: కాసర్ల శ్యామ్, ఆర్ట్ డైరెక్టర్: నార్ని శ్రీనివాస్, ఫైట్స్: పృథ్వీ, రబిన్ సుబ్బు, పిఆర్ఒ: వంశీ శేఖర్, డిజిటల్ మీడియా: హాష్‌ట్యాగ్ మీడియా.





3-8pg5.qxd:3-8pg5.qxd 01/01/01 8:32 AM Page 1





# పాపులారిటీలో ప్రధాని మోడీ నం.1

## గతం కంటే 7% తగ్గి మళ్లీ వరించిన టాప్ ర్యాంక్

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్‌లో వరుసగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ఇండియా కూటమి పేరుపై పోటీ చేసినప్పటికీ బిజెపి సీట్లు తగ్గించారే కానీ అధికారంలోకి రాకుండా అడ్డుకోలేకపోయారు. మరోవైపు ప్రధానిమోడీ అంతర్జాతీయ పరిణామాలపై కూడా తనదైన ముద్ర వేస్తున్నారు. ఏకకాలంలో ఇటు రష్యాతోపాటు అటు అమెరికాతో స్నేహసంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ హమాస్, ఉక్రెయిన్, రష్యా యుద్ధాలు జరుగుతున్న సమయంలో విడుదలైన గ్లోబల్ లీడర్స్ అప్రూవల్ రేటింగ్స్‌లో ప్రజాదరణ పరంగానూ ప్రధాని నరేంద్రమోడీకి ఎదురులేదని మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలయిన జాబితాలో ప్రపంచ దేశాధినేతల్లో మోడీ తొలిస్థానంలో నిలిచారు. నరేంద్ర మోడీ మరోసారి 69శాతం ఆమోదం రేటింగ్‌లతో అత్యంతప్రజాదరణ పొందిన గ్లోబల్ లీడర్‌గా అవతరించారని మార్నింగ్ కన్సల్ట్ ఇటీవలి సర్వేలో తేల్చింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రముఖ నేతగా మోడీ కొనసాగారని, గతంతో పోలిస్తే కొంత అంటే ఏడు శాతం ఆమోదిత రేటింగ్ తగ్గిందని వెల్లడించింది. అత్యధికంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ 20శాతం, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ 39శాం, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో 29శాతం ఆమోదిత రేటింగ్ దారుణంగా క్షీణిస్తున్నట్లు సర్వే వెల్లడించింది. ఇక యుకె ప్రధాని కీర్ స్టార్మర్, మాజీ ప్రధాని రిషిసునాక్ స్థానంలోప్రపంచ ప్రముఖ నేతల జాబితాలో టాప్ పదిమందిలో చోటు దక్కింది. జులై 2024లో ఉన్న ఆమోద రేటింగ్‌తో ఈ జాబితాను వెలువరించింది. ప్రపంచ వ్యాప్తంగా టాప్ పదిమంది నేతల్లో మొదటి వ్యక్తిభారతప్రధాని నరేంద్రమోడీ కాగా మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యువల్ లోపెజ్ ఒబ్రెడార్‌రెండోస్థానంలోను, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, స్విట్జర్లాండ్ ఫెడరల్ కౌన్సెలర్ వియోలా అమ్హెర్డ్, ఐర్లాండ్ మంత్రి సైమన్ హారిస్, యుకెప్రధాని కీర్ స్టార్మర్,పోలండ్ మాజీ ప్రధాని డోనాల్డ్ టస్క్, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్, స్పెయిన్‌ప్రధానమంత్రి పెడ్రో సాంచెజ్, ఇటలీప్రధాని జార్జియా మెలోనీలు టాప్ పది మంది జాబితాలో నిలిచారు.

# సుదీర్ఘ లైంగికబంధాన్ని అత్యాచారంగా భావించలేం!

## కేసును కొట్టివేసిన బాంబే హైకోర్టు



**ముంబయి,ఆగస్టు 2:** ఇరువురి మధ్య పరస్పర అంగీకారంతోనే జరిగిన లైంగిక బంధాన్ని అత్యాచారంగా చూడలేమని 1987 నుంచి ఇప్పటివరకూ జరిగిన ఈ బంధం అత్యాచారంకిందకు రానేరాదని బాంబే హైకోర్టు ఒక మహిళ దాఖలుచేసిన కేసును కొట్టివేసింది. 73ఏళ్ల వ్యక్తి ఒకరు తనను 1987 నుంచి అత్యాచారం చేస్తున్నారంటూ కేసులు నమోదు చేసింది. దీనిపై విచారణ చేసిన బాంబే హైకోర్టు డివిజన్ బెంచ్ జస్టిస్ ఎఎస్ గడ్కరీ, నీలా గోఖలేలు ఈ తీర్పు పాఠం చదువుతూ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఇద్దరి మధ్య ఏకాభిప్రాయంతో జరిగిన సంబంధంగా సూచించారని స్పష్టం చేసారు. 2018లో ఈ ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసారని, ఇందుకు సంబంధించి జాప్యానికి కూడా గల కారణాలు చెప్పలేదని అన్నారు. 31 ఏళ్లుగా ఈ జంట లైంగిక సంబంధంతో గడుపుతున్నట్లు తేలిందని, ఫిర్యాది తన సంబంధానికి సంబంధించి ఈ 31 ఏళ్లలో ఎప్పుడూ అభ్యంతరం చెప్పినట్లుగా లేదని అన్నారు. ఇరువురిమధ్య సంబంధం తెగిపోయినపుడే పార్టీలు ఇలా ఫిర్యాదులు చేస్తున్నారని, పోలీసు ఫిర్యాదులుచేసి కోర్టుల వరకూ వస్తున్నట్లు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. 1987లో ఈ వ్యక్తి కంపెనీలో ఆ మహిళ చేరిందని, ఆసమయంలోనే నిందితుడు తనను బలవంతంగా లైంగికంగా లోబరుచుకున్నాడని ఆమె చెపుతోంది. ఆ తర్వాత 1987 జులై నుంచి 2017 వరకూ 30ఏళ్లపాటు నిందితుడు ఆమెను అత్యాచారంచేస్తూ వచ్చాడని, ఇందుకోసం కల్యాన్, భివాండి మరికొన్ని ఇతర ప్రాంతాల్లోని హోటళ్లను వాడుకున్నట్లు ఆమె ఫిర్యాదులో వివరించింది. కేసు వివరాలను పరిశీలిస్తే ఆతడు ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించాడని, ఆమె మెడలో ఒక మంగళసూత్రం కూడా 1993లో ధరింప చేసినట్లు ఆమె చెపుతోంది. ఆమెను తన రెండో భార్యగా స్వీకరిస్తున్నట్లు చెప్పాడని పోలీసుల ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. అయితే మరొకరినెవ్వరినీ ఆమె వివాహం చేసుకోనీయలేదు. 1996లో నిందితుడికి గుండెపోటు వచ్చిందని అప్పటినుంచి కంపెనీ వ్యవహారాలు ఆమె చక్కబెడుతుండేదన్నారు. 2017 సెప్టెంబరులో ఆమె తల్లి కేన్సర్‌తో బాధపడిందని, అందువల్ల ఉద్యోగం వీడాల్సి వచ్చిందని ఆమె తన ఫిర్యాదులో వివరించింది. తిరిగి మళ్లీ సర్వీసులో చేరేందుకు వస్తే ఆమె ఆఫీసు మూసివేసి ఉన్నట్లు,గేటు తాళం వేసి ఉందని వివరించింది. తనను లోబరుచుకున్న వ్యక్తిని మళ్లీ కలిస్తే ఆమెను వివాహం చేసుకునేందుకే తిరస్కరించాడని, బ్యాంకింగ్, ఆదాయపు పన్ను,మెడికల్‌షాపు, బంగారపు మంగళ సూత్రం వంటి వాటిని ఆమెకు ఇచ్చేందుకు కూడా నిరాకరించాడు. తనను కలిసేందుకు సైతం నిరాకరించాడని ఆమె వాపోయింది. అయితే కేసు విచారణలో ఎఫ్ఐఆర్‌ను పరిశీలించిన జడ్జిలు నిందితుడికిగతంలోనే పెళ్లయిందని బాధితురాలికి తెలుసునని అయితే హామీలు ఇచ్చాడని చెపుతున్నట్లు గుర్తించారు. ఈ 31 ఏళ్లలో తమ బంధం వీడి ఫిర్యాదులు చేసే అవకాశం బాధితురాలికి ఎన్నోసార్లు వచ్చినా అలా చేయలేదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఏకాభిప్రాయంతో కూడిన లైంగిక బంధాన్ని అత్యాచారంగా పరిగణించలేమని కేసును కొట్టివేసారు.



## డెయిఫ్‌ను చంపేశాం: ఇజ్రాయెల్ ప్రకటన!

**జెరూసలెం, ఆగస్టు 2 :** హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. ఇరాన్‌లో అగ్రనేత ఇస్మాయిల్ హనియా హత్య నుంచి ఇంకా ఆ మిలిటెంట్ సంస్థ తేరుకోకముందే ఇజ్రాయెల్ హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్ (58) హతమార్చినట్లు ప్రకటించింది. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంపై గత నెల 13న తాము చేసిన దాడిలో డెయిఫ్ మరణించినట్లు తెలిపింది. ఆ దాడిలో 90 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ అప్పట్లో పేర్కొంది. ఇజ్రాయెల్ మాత్రం డెయిఫ్ సహా హమాస్ కీలక నేతలు ఆ ప్రాంతంలో ఉన్నారని అందుకే దాడి చేసినట్లు తెలిపింది. ఆ దాడి తర్వాత డెయిఫ్ మరణించాడా లేదా అనే విషయాన్ని ధ్రువీకరించుకోవడానికి తమకు సమయం పట్టిందని ఇజ్రాయెల్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్ హమాస్ మిలిటెంట్లు జరిపి దాడి వెనుక కీలకసూత్రధారుల్లో డెయిఫ్ ఒకరు. ఈ దాడిలో దాదాపు 1,200 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతోనే గాజా ఇజ్రాయెల్ గాలిస్తోంది. హమాస్ కీలక సైనిక విభాగం అల్ కస్సామ్ బ్రిగేడ్ వ్యవస్థాపకుడు డెయిఫ్ ఒకరు. గాజాలోని సొరంగ మార్గాల నిర్మాణం వెనుక కూడా ఈయన పాత్ర ఉంది. ఇజ్రాయెల్‌లో జరిగిన అనేక ఆత్మాహుతి దాడుల్లో ప్రధాన నిందితుడు డెయిఫ్‌ను అంతమొందించడానికి ఇజ్రాయెల్ గూఢచర్య సంస్థ మొస్సాద్ ఏడు ఆపరేషన్లు చేపట్టింది. ప్రతీ సారి వెంట్రుకవాసిలో తప్పించుకున్నారు. ఈ క్రమంలో ఒక కన్ను, కాలును కూడా పోగొట్టుకున్నారు. 2014లో ఇజ్రాయెల్‌లో జరిపినదాడిలో ఆయన భార్య,పిల్లలలు ప్రాణాలు కోల్పోయారు. డెయిఫ్ మృతిపై హమాస్ ఇంకా స్పందించలేదు.

## అక్బర్, సీత సింహాల పేర్లు మారాయి!

**కొల్‌కత్తా, ఆగస్టు 2 :** ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచిన అక్బర్ సీత సింహాల పేర్లను సూరజ్, తాన్యాగా మార్చారు.పశ్చిమ బెంగాల్‌లోని శిలిగుడి సఫారీ పార్కులోని అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం తీవ్ర వివాదానికి దారి తీసిన విషయం విదితమే. తాజగా వాటి పేర్లు సూరజ్, తాన్యాగా మారుస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సింహాల పేర్లు మార్చడంతో ఈ కేసు వివాదం ఇంతటితో ముగిసినట్లు అదనపు అడ్వకేట్ జ్యోతి చౌదరి పేర్కొన్నారు. త్రిపుర నుంచి బెంగాల్‌కు అప్పగించే సమయంలో సింహాలు ఈ పేర్లు కలిగివున్నాయని రుజువయ్యిందన్నారు. సింహాల పేర్లు మారడం విశ్వహిందుపరిషత్ హర్షం వ్యక్తం చేసింది.



## 2 నెలల ముందే బాంబు పెట్టి..

# పక్కా ప్లాన్‌తో హమాస్ చీఫ్ హత్య!

**టెహ్రాన్,ఆగస్టు 2 :** హమాస్ ఛీఫ్ ఇస్మాయిల్ హనియా హత్యకు పక్కా ప్రణాళికతో చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం రెండు నెలల ముందే గెస్ట్ హౌస్‌లోకి రహస్యంగా బాంబులు తరలించినట్లు సమాచారం. అగ్రనేత ఇస్మాయిల్ హనియా (62)ను ఇటీవల ఇరాన్‌లో హత్యకు గురైన సంగతి తెలిసిందే. టెహ్రాన్‌లో అతడు ఉంటున్న ఇంటిపై ఇజ్రాయెల్ క్షిపణులతో దాడి చేసినట్లు తొలుత వార్తలు వచ్చాయి. అయితే, బాంబు పేలుడులో హనియా మృతి చెందినట్లు తాజాగా బయటికొచ్చింది. పక్కాప్లాన్‌తో అతడి హత్యజరిగిందని, ఇందుకోసం రెండు నెలల ముందే ఆ ఇంట్లో బాంబును అమర్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ది న్యూయార్క్ టైమ్స్ సంచలన కథనం ప్రచురించింది. టెహ్రాన్‌లోని విలాసవంతమైన ప్రాంతంలో ఉన్న ఓ గెస్ట్ హౌస్‌లో హనియా హత్యకు గురయ్యారు. ఈ అతిథి గృహం ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన ఓ పెద్ద భవన సముదాయంలో ఉంది. దీన్ని ఐఆర్‌జీసీ తమ రహస్య సమావేశాలకు, ముఖ్యమైన నేతలకు ఆతిథ్యం ఇచ్చేందుకు ఉపయోగిస్తుంది. ఇక్కడ నిత్యం ఐఆర్‌జీసీ బలగాలను పహారా కాస్తుంటాయి. అత్యంత భద్రత నడుమ ఉంటే ఈ గెస్ట్‌హౌస్‌కు హనియా వస్తాడని తెలుసుకుని దాదాపు రెండు నెలల క్రిందటే ఓ బాంబును రహస్యంగా తీసుకొచ్చి దాచిపెట్టినట్లు వెల్లడైంది. అప్పటి నుంచి సరైన సమయంలో కోసం హంతకులు వేచి చూసినట్లు పేర్కొంది. హనియా ఆ గెస్ట్‌హౌస్‌లోని తన గదిలో ఉన్నట్లు పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే హంతకులు రిమోట్‌లో బాంబు పేల్చినట్ల సదరు కథనం తెలిపింది. పేలుడులో భవనం తీవ్రంగా ధ్వంసమైందట. కిటీకీ పూర్తిగా పగిలిపోయి గోడలు కొంతభాగం కూలినట్లు తెలుస్తోంది. ఈ పేలుడు హనియాతోపాటు అతని వ్యక్తిగత సహాయకుడు కూడా మృతి చెందినట్లు టెహ్రాన్ వెల్లడించింది. హనియా హత్యతో పశ్చిమాసియా మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.ఈ దాడిని ఇజ్రాయిల్ చేయించిందని హమాస్ ఆరోపించింది. ఈ క్రమంలో టెల్ అవీవ్‌పై ప్రత్యక్షదాడికి ఇరాన్ సుప్రీం నేత అలా ఖమేనీ ఆదేశించినట్లు సమాచారం. అటు హమాస్ మరో కీలక నేత డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ వరుస పరిణామాల తర్వాత హమాస్, ఇరాన్ నుంచి ముప్పు పొంచి వున్న నేపథ్యంలో ఐడీఎఫ్ హై అలర్ట్ ప్రకటించింది, మైరోవైపు, అమెరికా జో బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహూతో మాట్లాడారు. ఇరాన్ ముప్పు నుంచి టెల్ అవీవ్‌కు భద్రత కల్పిస్తామని అగ్రరాజ్యాధినే హామీ ఇచ్చినట్లు వైట్ హౌస్ వెల్లడించింది.



# పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు..

## ఇజ్రాయెల్ పైకి హిజ్‌బొల్లా రాకెట్లు

**టెల్ అవీవ్, ఆగస్టు 2 :** పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం, మధ్యలో హెజ్‌బొల్లా జోక్యంతో పరిస్థితులు రోజురోజుకీ ఆందోళనకరంగా మారుస్తున్నాయి. ఇజ్రాయెల్ భూభాగ దిశగా లెబనాన్ పలు రాకెట్లను ప్రయోగించింది. 'ఇజ్రాయెల్ రక్షణ దళ్లం ప్రకటించింది. వీటిలో కేవలం ఐదు మాత్రమే తమ భూభాగంలోకి ప్రవేశించగలిగాయని పేర్కొంది.

దీనివల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని తెలిపింది. ఈ దాడులు చేసినంది తామేని హెజ్‌బొల్లాప్రకటించింది. తమ అత్యంత సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతి చెందారని ధ్రువీకరించిన 48 గం.వ్యవధిలో ఈ దాడులు జరగడం గమ నార్హం. బీరుట్



ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఆయన ప్రాణాలు కోల్పోయారని హెజ్‌బొల్లా వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రతికారం తప్పదని హెచ్చరించింది. లెబనాన్‌లోని చమా గ్రామంపై ఇజ్రాయెల్ దాడులకు ప్రతీ కారంగాను తాము రాకెట్లు ప్రయోగించినట్లు హెజ్‌బొల్ల ప్రకటించింది. ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో నలుగురు సిరియావాసులు మృతిచెందినట్లు తెలిపింది. పలువురు పౌరులు తీవ్రంగా గాయ పడినట్లు వెల్లడించింది. మరోవపు హెజ్‌బొల్లా దాడులకు ప్రతీకారంగా తాముకూడా వెంటనే రాకెట్లు ప్రయోగించినట్లు ఐడీఎఫ్ తెలిపింది. యాతర్‌లోని వారి రాకెట్ల ప్రయోగ కేంద్రాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొంది.

## ఢిల్లీ హోంలో మిస్టరీ మరణాలు..

# 20 రోజుల్లో 14 మంది చిన్నారుల మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశ రాజధానిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఓ ఆశ్రమంలో చిన్నారుల అనుమానాస్పద మరణాలు చర్చనీయాంశమయ్యాయి. గడిచిన 20 రోజుల్లోనే 14 మంది ప్రాణాలు కోల్పోవడం కలవరపెడుతోంది. అందులో ఎక్కువ మంది మానసిక వికలాంగులే కావడం కలచివేస్తోంది. మొత్తంగా ఈ యేడాది జనవరి నుంచి ఇప్పటివరకు 27 మంది చనిపోగా, మరణాలకు గల కారణాలు తెలియపకపోవడం సంచలనంగా మారింది. దీనిపై వార్తలు రావడం, విపక్షాలు ఆందోళనతో స్పందించిన ఆప్ ప్రభుత్వం పూర్తి స్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. దేశ రాజధానిలో ఇటువంటి పరిణామం చోటుచేసుకోవడం షాక్‌కు గురిచేసిందని మంత్రి అతీశీ పేర్కొన్నారు. ఇటువంటి నిర్లక్ష్యాలను సహించేదిలేదని, పూర్తిస్థాయిలో దర్యాప్తు తర్వాత బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. 48 గంటల్లోగా దీనిపై దర్యాప్తు జరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖాశర్మ నిజనిర్ధారణ బృందాన్ని అక్కడికి పంపించినట్లు చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై ఆందోళనకు దిగిన బిజెపి ఆశ్రమం ముందు ధర్నా చేపట్టింది. ప్రాంగణంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించింది. తమకు ఉన్న సమాచారం ప్రకారం పిల్లలకు మురికి నీరు అందుతోందని, ఆహారం, చికిత్స కూడా సరిగా ఇవ్వడం లేదని బిజెపి నేతలు ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలోని రోహిణీ ప్రాంతంలో ఆశా కిరణ్ పేరుతో మానసిక వికలాంగుల ఆశ్రమం ఉంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ హోం సాంఘిక సంక్షేమ శాఖ కిందకు వస్తుంది. ఇటీవల ఆ విభాగాధిపతి రాజీనామా చేయడంతో అది ఖాళీగా మారింది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీహార్ జైల్లో ఉండటంతో ఆ శాఖ బాధ్యతలను వేరే మంత్రికి అప్పగించలేకపోయారు.



# పాకిస్థాన్‌లో వరదలకు 30 మంది మృతి

## లాహోర్‌లో రికార్డు స్థాయిలో వర్షపాతం

**ఇస్లామాబాద్, ఆగస్టు 2:** పొరుగు దేశమైన పాకిస్థాన్‌ను భారీ వర్షాలు ముంచెత్తాయి. కుండపోత వర్షాలకు వరదలు సంభవించాయి. వారం రోజులుగా కురుస్తున్న ఈ వర్షాలకు 30 మందికిపైగా మరణించారని అధికారులు శుక్రవారం తెలిపారు. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. వందలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. దేశవ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ముఖ్యంగా ఆ దేశంలోని రెండో అతిపెద్ద నగరమైన లాహోర్ పూర్తిగా నీటమునిగింది. ఇక్కడ నాలుగు దశాబ్దాల రికార్డు బద్దలైంది. 44 యేళ్ల తర్వాత లాహోర్‌లో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. లాహోర్‌లోన ఆరు మరణాలు నమోదైనట్లు తెలిపారు. ఇక ఖైబర్ ఫఖ్తుంక్వా ప్రావిన్స్‌లో గత మూడు రోజుల్లో రెండు డజన్ల మంది ప్రాణాలు కోల్పోయినట్లు విపత్తునిర్వహణ సంస్థ ప్రతినిధి అన్వర్ షెహజాద్ వెల్లడించారు. అందులో 12 మంది చిన్నారులు ఉన్నట్లు చెప్పారు. కాగా, 2022లోనూ పాకిస్థాన్‌ను వరదలు ముంచెత్తాయి. ఈ విధ్వంసానికి సుమారు 1,700 మందికిపైగా మరణించగా దాదాపు లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారు.



# వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తాం

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ

**తిరువనంతపురం, ఆగస్టు 2:** కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి భారీఎత్తున ప్రాణనష్టం సంభవించింది. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ అగ్రనేతలు వయనాడ్ మాజీ ఎంపి రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా రాహుల్ ఒక హామీ ఇచ్చారు. తమ పార్టీ తరఫున బాధితులకు 100కు పైగా ఇళ్లను కట్టిస్తామని తెలిపారు. స్థానిక అధికారులతో సమావేశం తర్వాత రాహుల్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఒకే ప్రాంతంలో ఇంతటి భయానక విషాదాన్ని మునుపెన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా వాటి మాదిరిగా కాకుండా దీనిని భిన్నంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతానని అన్నారు. అలాగే ఈ ఘటనను పార్లమెంట్‌లో లేవనెత్తుతామని చెప్పారు. ఈ సందర్భంగా 100 ఇళ్లకు హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో జరిగిన ప్రాణ, ఆర్థిక నష్టం గురించి అధికారులు ఆయనకు వెల్లడించారు.

ఈ విషాదం జాతీయ విపత్తని రాహుల్ అభివర్ణించిన సంగతి తెలిసిందే. వెంటనే సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పునర్నిర్మాణం చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఆయన తన సోదరి,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీతో కలిసి గురువారం కొండ చరియలు విరిగిపడిన చురాల్‌మలలో పర్యటించారు. వీరిద్దరూ తాత్కాలికంగా చెక్కతో ఏర్పాటు చేసిన వంతెనను దాటి బురద పేరుకుపోయిన ప్రాంతాల్లో వర్షంలోనే తిరిగారు. శుక్రవారం కూడా వయనాడ్‌లోని ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.ఇదిలా ఉంటే.. ఈ విలయంలో సర్వం కోల్పోయిన వారికి మానసికంగా భరోసా కల్పించేందుకు కేరళ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 121మంది మానసిక నిపుణుల బృందాన్ని వయనాడ్ పంపినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు.

# నాపై దాడులకు ఇడి సిద్ధమవుతోంది..

## రాహుల్ గాంధీ ఆరోపణ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** లోక్‌సభలో తన చక్రవ్యూహ ప్రసంగం కొంతమందికి నచ్చలేదని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో తనపై ఈడీ దాడులు జరగొచ్చని కాంగ్రెస్ ఎంపీ, లోకసభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు.ఆ సంస్థలో పనిచేస్తున్న కొందరు విశ్వసనీయ వ్యక్తులు తనకు సమాచారం తెలియజేశారని వెల్లడించారు. 'సాధారణంగానే ప్రతి ఇద్దరిలో ఒకరికి నా 'చక్రవ్యూహం ప్రసంగం నచ్చలేదు. నాపై సోదాలకు సిద్ధమవుతున్నట్లు ఈడీలో పని చేస్తున్న కొంతమంది వ్యక్తులు తెలిపారు. వారిని ఆహ్వానించేందుకు సిద్ధంగా వున్నా అని రాహుల్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. కేంద్ర బడ్జెట్ 2024-25పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలలో భాగంగా రాహుల్‌గాంధీ ప్రసంగించారు. ఆరుగురు వ్యక్తులు దేశం మొత్తాన్ని 'పద్మ వ్యూహంలోకి నెట్టివేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాభారతంలో కురుక్షేత్ర సంగ్రామంలో కీలక ఘట్టమైన పద్మవ్యూహాన్ని, వీరమరణం పొందిన అభిమన్యుడిని ప్రస్తావిస్తూ ప్రధాని, మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తదితరులపై విమర్శలు సంధించారు. అభిమన్యుడిని చక్రవ్యూహంలో ఎలా హత్యచేశారో.. ఇప్పుడు దేశాన్ని అదే చేయబోతున్నారన్నారు. దేశ సంపద మొత్తాన్ని కబళించాలని చూస్తున్న ఇద్దరు వ్యక్తులు మొదటి శక్తికాగా, దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ ఆదాయపన్నుశాఖ రెండోదని తెలిపారు. రాజకీయ కార్యనిర్వాహక వర్గాన్ని మూడో శక్తిగా అభివర్ణించారు ఇవి దేశాన్ని విధ్వంస చేస్తున్నాయని దుయ్యపట్టారు.

# పైరసీలతో యేటా రూ.20వేల కోట్ల నష్టం

## ఆప్ ఎంపి రాఘవ చద్దా



**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** పైరసీ రక్కసి రోజురోజుకూ విజృంభిస్తుండటంతో చిత్రపరిశ్రమ అనేక సవాళ్లు ఎదుర్కొంటోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి రాఘవచద్దా పేర్కొన్నారు. ఒకప్పుడు చిత్ర పరిశ్రమకే పరిమితమైన పైరసీ ప్రస్తుతం అంటువ్యాధిలా ఒటిటిలకూ పాకిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా ఫిల్మ్ ఇండస్ట్రీకి యేడాదికి రూ.20వేల కోట్లు నష్టం వాటిల్లుతోందన్నారు. ఈ మేరకు శుక్రవారం రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. కొవిడ్ మహమ్మారి తర్వాత ఒటిటిల పైరసీ 62 శాతం పెరిగిందని రాఘవ్ చద్దా వెల్లడించారు. ఇది కళాకారుల సృజనాత్మకను దెబ్బ తీయడంతోపాటు చిత్ర పరిశ్రమ ఆర్థిక స్థితిగతులు బలహీనం చేస్తోందన్నారు. గతేడాది సినిమాటోగ్రఫీకి సంబంధించి పాస్ చేసిన బిల్లులో థియేటర్లలో కెమెరా రికార్డింగ్ నిషేధంపై మాత్రమే దృష్టి సారించారు. ఆ బిల్లు ఇతర పైరసీలతో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొలేదన్నారు. ఈ సమస్యను సమర్థంగా పరిష్కరించేందుకు కేంద్రం ప్రత్యేక చట్టాలు ప్రవేశపెట్టాలని కోరారు.

## ఢిల్లీ సివిల్స్ అభ్యర్థుల మృతి కేసుపై సిబిఐ విచారణకు హైకోర్టు ఆదేశం




**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశ రాజధాని ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లో రావూస్ కోచింగ్ సెంటర్‌లో వరదల కారణంగా ఇటీవల ముగ్గురు సివిల్ సర్వీస్ అభ్యర్థులు మరణించిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఢిల్లీలోని కోచింగ్ సెంటర్‌లో సివిల్స్‌కు ప్రిపేరవుతున్న అభ్యర్థుల మృతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనపై సిబిఐ విచారణకు ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీలోని కోచింగ్ సెంటర్ల పరిస్థితిపై అధికార యంత్రాంగం తనిఖీలు చేపట్టింది. అక్రమంగా బేస్‌మెంట్స్‌లో కొనసాగుతున్న కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. కాగా, ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లో గల ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం తెలిసిందే. రావూస్ ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లో జరిగిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రావూస్ స్టడీ సర్కిల్ బేస్‌మెంట్‌లోకి ఒక్కసారిగా వరద నీరు చేరింది. ఈ సమయంలో బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో దాదాపు 18 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 15 మంది ఎలాగోలా బయటపడగా, ముగ్గురు మాత్రం నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఢిల్లీ అగ్నిమాపక శాఖ, ఎన్డీ ఆర్ఎఫ్ సిబ్బంది వచ్చి వారిని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది.

3-8Pg6exHMNWJQE.qxd:3-8Pg6exHMNWJQE.qxd 01/01/01 9:12 AM Page 1



# రాష్ట్రంలో ఆప్కో, చేనేత సంఘాల ఎన్నికల నగారా



బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**ఎన్నికల నిర్వహణకు ఉన్నతాధికారుల సన్నాహాలు**

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేత సంఘాల బలోపేతానికి చంద్రబాబు సర్కార్ కసరత్తు చేస్తోంది. చేనేత కార్మికులను ఆదుకునే విధంగా చేనేత సంఘాలను బలోపేతం చేసే దిశలో రాష్ట్ర బిసి వెల్ఫేర్, ఇడబ్ల్యూ వెల్ఫేర్ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ప్రత్యేకచొరవ తీసుకుని గట్టిగా కసరత్తు చేస్తోంది. వైకాపా ప్రభుత్వంలో చేనేత సంఘాలకు, ఆప్కో పాలక వర్గాలకు ఎన్నికలు లేక అధ్వాన స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం ప్రభుత్వం చేనేత సంఘాలను, ఆప్కోను ఒక దారిలోకి తెచ్చేందుకు ప్రస్తుతం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల పాలక వర్గాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో ఆప్కో పాలక వర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో సహకార సంఘాల పాలక వర్గాల ఎన్నికలకు నగరా మోగినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం మెమో నెంబర్ 1909099 నెంబర్ ప్రకారం ఈ నెల జులై 25న రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.సునీత అధికారిక ఉత్తర్వులు జారీచేస్తూ చేనేతజౌళిశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో చేనేత జౌళిశాఖ అధికారులు ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మంత్రి సవిత ప్రత్యేక చొరవ తీసుకోవడంతో చేనేత సంఘాలకు ఆప్కో పాలక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు సంబంధిత ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో చేనేత సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో దాదాపు 950 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక చేనేత జౌళిశాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేయడంతో ఎన్నికల షెడ్యూల్‌కు సంబంధించి కసరత్తు జరుగుతోందని తెలియవచ్చింది. గత వైసీపీ ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా వివిధ కారణాలతో చాలా కాలం వాయిదా వేస్తూ వచ్చింది. గత ప్రభుత్వం సహకార సంఘాలకు కొంతకాలం అనధికార పర్సన్ ఇన్‌చార్జ్‌లను నియమించింది. మరికొంత కాలం చేనేత, జౌళిశాఖ అధికారులతో ప్రతిఆరు నెలలకోసారి అధికార పర్సన్ ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ వచ్చింది. దాదాపు గత మూడేళ్ల నుంచి చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా గత ప్రభుత్వం పర్సన్‌ఇన్‌చార్జ్‌లతో కాలం గడిపింది. దీంతో చేనేత సహకార సంఘాలు గాడి తప్పాయని, సరైన నిర్వహణ ఉండేది కాదని విమర్శలు ఉన్నాయి. చేనేత సహకార సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు సరైన మార్కెట్ లభించక ఇక్కట్లకు గురయ్యేవారు. పాలక వర్గాలకు ఎన్నికలు జరగనందున సరైన నిర్ణయాలు తీసుకోలేక సహకార సంఘాలు అస్తవ్యస్థంగా తయారవుతూ వచ్చాయి. ఇదే సమయంలో చేనేత సహకార సంఘాల నుంచి ప్రతి జిల్లా నుంచి ఒక డైరెక్టర్‌ను ఆప్కో పాలక వర్గానికి ఎంపిక చేసేవారు. గత మూడేళ్లుగా చేనేత సంఘాలకు ఎన్నికలు జరగనందున ఆప్కో డైరెక్టర్‌ను కూడా నియమించలేని పరిస్థితి గతంలో నెలకొంది. ఈ నేపథ్యంలో ఆప్కో పాలక వర్గానికి కూడా ఎన్నికలు లేవు. గత ఐదేళ్ల నుంచి ఆప్కో పాలక వర్గానికి ఎన్నికలు లేకపోవడం, వైసీపీ అసమ్మతీయులకు ఇన్‌చార్జ్‌లుగా నియమించడం తదితర కారణాల వల్ల ఆప్కో పనితీరు కూడా దెబ్బతింటూ వచ్చింది. ఆప్కోలో గతంలో వేలాది మంది సిబ్బంది ఉండేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆప్కోలో దాదాపు 60 మంది రెగ్యులర్ సిబ్బంది మాత్రమే ఉన్నారంటే పరిస్థితిఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో అధికార తెలుగుదేశం ప్రభుత్వం చేనేత సంఘాలను గాడిలోకి తెచ్చేందుకు చేనేత సంఘాల పాలక వర్గాలకు ఆప్కో పాలక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.

# జోన్లు, ప్రాజెక్టుల వారీగా రైల్వే నిధుల కేటాయింపు

## సాగుతున్న ప్రక్రియ: రైల్వే బోర్డు వర్గాలు



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2 ప్రభాతవార్త** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల ప్రక్రియ కొనసాగుతుందని రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జులై 23న పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో రైల్వేశాఖకు రూ.2,62,200 లక్షల కోట్ల రూపాయలను కేటాయించిన విషయం విధితమే. భారతీయ రైల్వేమంత్రిత్వ శాఖ మాత్రం జోన్‌లు ఉత్పత్తి కర్మాగారాలు, విద్యుదీకరణ, డబ్లింగ్, ట్రిప్లింగ్, ఫోర్ వే రైలు మార్గాల నిర్మానాలు వంటి ప్రధానమైన ప్రాజెక్టు నిర్మాణాలు,ప్రయాణికుల సిబ్బంది సదుపాయాలు, సిగ్నలింగ్, రైలు మార్గాల పునర్నిర్మాణం, భద్రతా వంటి పనులను చేపట్టే విషయంలో ఏ మేరకు నిధులు కేటాయించవలసిన విషయంలో ప్రాజెక్టు నిర్మాణాలు, పనులను సమీక్షలో రైల్వే బోర్డు వర్గాలు నిమగ్నమైనట్లు అధికార వర్గాల సమాచారం. ఏది ఏమైనా నిధుల కేటాయింపుల ప్రక్రియ వచ్చే వారంలో ఓ కొలిక్కి వస్తుందని, కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం వాటిని అమలులోకి తెస్తామని వారు తెలిపారు.

# విఆర్ఓ, విఆర్ఎ వ్యవస్థను తిరిగి ప్రారంభించడంపై హర్షం

**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాత'వార్త' :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణలో గ్రామస్థాయిలో మూల స్తంబాలైన విఆర్ఓ, విఆర్ఎ వ్యవస్థని రద్దు చేయడంతో, మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో మరల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే విఆర్ఓ, విఆర్ఎ వ్యవస్థను మరల గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మేరకు, నిన్నటి రోజు తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో 10,954 గ్రామాల్లో జూనియర్ రెవెన్యూ ఆఫీసర్లను నియమించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.

# దుర్గమ్మకు భద్రాచలం నుండి ఆషాఢం సారె

## - సారె తీసుకొచ్చిన సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఇఒకు ఘనస్వాగతం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 2, ప్రభాత'వార్త' :** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె ను భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివార్ల దేవస్థానం నుండి ఆషాడం సారె అందింది. శుక్రవారం ఈ మేరకు శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల దేవస్థాని ఇఒ ఎల్ రమాదేవి, ఆలయాధికారులు, పండితులు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్తానానికి ఆషాడం సారెను తీసుకురాగా వారికి ఇఒ కెఎస్ రామారావు, వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికి శ్రీ అమ్మవారి వద్దకు తోడ్కొని వెళ్లారు. అక్కడ శ్రీ అమ్మవారి వద్ద పూజలాచరించిన అనంతరం మహా మండపం లోని 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్దకు వారు వెళ్ళి అక్కడ ఆషాడం సారెను శ్రీ అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు ఆషాడం సారెకు పూజలు నిర్వహించి భద్రాచలం దేవస్థానం వారికి వేదాశీర్వచనాలు అందించారు. ఇఒ కెఎస్ రామారావు వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.


భద్రాచలం దేవస్థానం ఇఓకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- వైభవంగా ఆషాడం సారె:** దుర్గమ్మకు ఆషాడమాసం సందర్భంగా భక్తబృందాలు వేభవంగా ఆషాడం సారెను సమర్పించుకున్నారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలవారికి ఆలయాధికారులు మంగళ స్వాగతాలు పలికి శ్రీ అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లుచేశారు. అనంతరం వారు తమ ఆషాడం సారెను మహామండపం లోని 6వ అంతస్థులోని దుర్గమ్మవారి వద్ద వుంచి పూజించారు. భక్తబృం దాలకు వేదాశీర్వ చనం అందించారు. అదేవిధంగా పెద్దఎత్తున తరలి వచ్చిన భక్తులు క్యూలైన్ ద్వారా దుర్గమ్మ దర్శనానికి వచ్చి అక్కడ దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం మహా మండపంలోని 6వ అంతస్థులో దుర్గమ్మవారి వద్దకు వారు తెచ్చిన ఆషాడం సారెను తీసుకెళ్ళగా వేదపండితులు ఆషాడం సారెను అందుకుని శ్రీ అమ్మవారి వద్ద వుంచి పూజించారు. భక్తబృందాల వారికి వేదా శీర్వచనాలందించారు.

**- ఆషాడంసారెతెచ్చిన భక్తబృందాల వివరాలు:** దుర్గమ్మకు శుక్రవారం ఆషాడం సారె అందించిన భక్తబృందాలలో అనంత్ డైమండ్స్ బృందం 50 మంది, వైజాగ్ నుండి వల్లూరి మహేష్ బృందం 30 మంది, హైదరాబాద్ నుండి వెంకటనారాయణ బృందం 26 మంది, విజయవాడ నుండి శ్రీ లక్ష్మీనగర్ కాలనీ బృందం 50 మంది, రాజరాజేశ్వరిపేట కె సునీత బృందం 30 మంది, నరసరావుపేట నుండి పావని బృందం 25 మంది, మరియు వివిధ ప్రాంతాలకు చెందిన 25 బృందాల వారు కలిపి మొత్తం 550 మంది పైగా బృంద సభ్యులతో శ్రీ కనకదుర్గమ్మకు సారె సమర్పించారు.


భద్రచాలం దేవస్థానం ఇఓకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- దుర్గమ్మ సేవలో నిహారిక :** దుర్గమ్మను సినీనటి నిహారిక శుక్రవారం దర్శించుకున్నారు. ఆమెకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేద ఆశీర్వచనాలందించారు.

**- స్వర్ణతాపడం పనులకు విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే స్వర్ణతాపడం పనులకు అనంతపురంకు చెందిన బి క్రియాన్స్ లోక్‌రెడ్డి మరియు ఆయన కుటుంబసభ్యులు ఇఒ కెఎస్ రామారావుకు రు.1,01,116ల విరాళాన్ని శుక్రవారం అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- అలరించిన ప్రవచనామృతం:** దుర్గమ్మ వైభవాన్ని ప్రస్తుతిస్తూ శుక్రవారం చింతా వెంకట శివరామకృష్ణకుమార్ శర్మ అందించిన ప్రవచనామృతం శ్రీ దేవి వైభవం భక్తులను ఎంతగానో అలరించింది. దుర్గమ్మ చేసిన లీలలు, దుర్గమ్మ కరుణా కటాక్షాలు భక్తులకు కనులకుకట్టినట్లు ఆయన వివరించారు.

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ: ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాత'వార్త' :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయోత్సవ సంబరాలు విజయవాడ క్రీస్తు రాజపురంలో ఘనంగా శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా బిఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రాం, మందాకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాబిషేకం నిర్వహించి స్వీట్స్ పంచారు. అనంతరం మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యంగా వెన్ను చూపని 30 ఏళ్ళ సుదీర్ఘపోరాట పటిమ గణనీయమని అన్నారు. 1999లో వర్గీకరణ జరిగే సమయానికి ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్, సిఎంగా చంద్రబాబు నాయుడు వున్నారని, మరలా ఇప్పుడు రామ్మోహన్ ఎమ్మెల్యేగా, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడం హర్షణీయ అంశం అని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణ సామాజిక న్యాయం కనుక గతంలో చేసిన చరిత్ర వుంది. మరలా ఖచ్చితంగా చేస్తారు అని అన్నారు. పేరెల్లి ఎలీషా మాదిగ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మామిడి రాంబాబు, దేవానందం, జై బాబు, సొంగ సంజయ్ వర్మ మరియు తదితరులు పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు

# స్కిల్ యూనివర్సిటీతో కలిసి పనిచేసేందుకు పోటీపడుతున్న అంతర్జాతీయ వర్సిటీలు

## వరల్డ్ తెలుగు ఐటి కౌన్సిల్ చైర్మన్ సందీప్ మఖ్తాల

### అంతర్జాతీయ అంగీకార పత్రాలను మంత్రి శ్రీధర్‌బాబుకు అందించిన చైర్మన్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్కిల్ యూనవర్సిటీతో కలిసి పనిచేసేందుకు అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలు పోటీపడుతున్నాయని వరల్డ్ తెలుగు ఇన్మఫర్‌మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ చైర్మన్ సందీప్ మఖ్తాల అన్నారు. గురువారం అంతర్జాతీయ యూనివర్సిటీల అంగీకార పత్రాలను మంత్రి శ్రీధర్‌బాబుకు అందించి మాట్లాడారు. స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు వృద్ధి చెందుతాయన్నారు. టి కన్సల్ వేదికగా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్, దర్బన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, సిలికాన్ ఆంధ్రా యూనివర్సిటీ, కేఫ్ పెనివస్యూలా యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, సుల్తాన్ ఖబూస్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ షార్జా, మలేషియా యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలు స్కిల్స్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకుంటున్నాయన్నారు. గ్లోబల్ క్యాంపస్‌లో తెలంగాణ విద్యార్థులు అభ్యసించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ఎంతో ఉపకరిస్తుందన్నారు. నైపుణ్యాలు వృద్ధి చెందిన తరువాత సునాయాసంగా యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్ డైరక్టర్ డా.జెతో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీకి తమ సహకారం అందిస్తామని డా.జె తెలిపారు. మంత్రిని అమెరికాలోని తమ వర్సిటీకి రావాలని ఆహ్వానించారు. టీటీ, డబ్ల్యుటిఐటిసితో కలిసి ప్రభుత్వం చేపడుతున్న ఏఐ ఇంటర్నేషనల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రా గురించి డా.జెకి మంత్రి వివరించారు. మంత్రి కలిసిన వారిలో డబ్ల్యుటిఐటిసి హెచ్‌టిఐటిసి హెచ్ఆర్ కౌన్సిల్ చైర్మన్ మద్దెల రాంచందర్, ఈశ్వర్ కొండుకూరి, శివప్రసాద్ ఉన్నారు.


అంతర్జాతీయ వర్సిటీల అంగీకార పత్రాలను మంత్రి శ్రీధర్‌బాబుకు అందించిన వరల్డ్ తెలుగు ఇన్మఫర్‌మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ చైర్మన్ సందీప్ మఖ్తాల తదితరులు

# శ్రీలంక వర్సెస్ భారత్ వన్డే తొలిమ్యాచ్‌డ్రా

**కొలంబో, ఆగస్టు 2:** భారత్ శ్రీలంక జట్లమధ్య మొదలయిన వన్డేసిరీస్ డ్రాతో మొదలయింది. శునరకవారం జరిగిన ఈమ్యాచ్‌లో రెండు జట్లు కూడా సరిగ్గా 230 పరుగులుచేసాయి. ఈమ్యాచ్‌కు సూపర్‌ఓవర్ లేకపోవడంతో మ్యాచ్ ఫలితం తేలకుండా డ్రాగా ముగిసింది. ఓదశలో ఈజీగా గెలిచేలా కనిపించిన భారత్‌చివరకు నిరాశాజనకమైన ఫలితం అందుకుంది. స్కోర్లు సమం అయిన తర్వాత అదే స్కోరువద్దరెండు వికెట్లుకోల్పోయి విజయం దూరంచేసుకుంది. 67పరుగులు చేయడంతోపాటు రెండు వికెట్లు తీసిన దునిత్ వెల్లలాగే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 230 పరుగులుచేసింది. శ్రీలంకపేరుచెబితేనే చెలరేగిపోయే టీమిండియా పేసర్‌మహ్మద్ సిరాజ్ ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే ఓపెనర్ అవిష్క ఫెర్నాండోను ఒకే ఒక్కపరుగు ఇచ్చి ఔట్‌చేసాడు. ఆ తర్వాత శివమ్‌దూబె అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లు కుశాల్ మెండిస్‌ను 14 పరుగులవద్ద, సమర విక్రమ 8 పరుగులవద్ద సమరవిక్రమ ఎనిమిది, అసలంకలను 14 రుగులకే పెవిలియన్ పంపించారు. దీనితో 101 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన శ్రీలంక కష్టాల్లోపడింది కానీ దునిత్ వెల్లలాగే 65 బంతుల్లో 67 పరుగులుచేస్తే ఓపెనర్ పథుమ్ నిసంక 75 బంతుల్లో 56 పరుగులు చేయండంతో పోరాడే స్కోరుచేసింది. భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ రెండు, అక్షర్‌పటేల్ రెండు వికెట్లు తీయగా మహ్మద్ సిరాజ్, శివమ్‌దూబె, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్‌లుఒక్కో వికెట్ తీసారు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బారత్‌కు ఓపెనర్లు మంచి ఆరంభం అందించారు. రోహిత్‌శర్మ 47 బంతుల్లో 58 పరుగులుచేయడంతో భారత్ 12.3 ఓవర్లలో 75 పరుగులుచేసింది. రోహిత్ ఔట్ అయ్యాక భారత్ బ్యాటింగ్ గతి తప్పింది. వరుసగా వికెట్లు నష్టపోయింది. చివరిలోస్కోర్లు సమమైననాటికి భారత్‌చేతిలో రెండు వికెట్లు ఉన్నాయి. అయితే అదే స్కోరువద్ద శివమ్‌దూబె, అర్షదీప్‌సింగ్ ఔట్ కావడంతో భారత్ 47.5 వోర్లలో 230 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో గెలిచేమ్యాచ్‌లో భారత్‌కు మ్యాచ్ డ్రా అయింది.




# ధరణి, నగర అభివృద్ధిపై మాట్లాడే అవకాశం ఇవ్వలేదు

## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ధరణి ,హైదరాబాద్ నగర అభివృద్ధిపై అసెంబ్లీలో జరిగిన షార్ట్ డిస్కర్షన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 7మందికి మాట్లాడే అవకాశం ఇస్తే తమపార్టీకి కేవలం ఒక్కరికే అవకాశం ఇచ్చారని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మామాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ లేకుండా చేసిన ప్రాజెక్ట్ కాబట్టి ధరణి విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దానికి ఏపేరు పెట్టినా పర్వాలేదు కానీ రైతులకు న్యాయం జరిగే విధంగా ఉండాలన్నారు. కెసిఆర్ ధరణిలో తీసేసిన కబ్జా కాలమ్‌ను ఖచ్చితంగా ఉంచాలన్నారు. అలాగే విఆర్‌వో, విఆర్ఏ వ్యవస్థను తిరిగి తీసుకురావాలన్నారు. అలాగే నిజాం నవాబును సిఎం రేవంత్‌రెడ్డి పొగడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్దంగా మెట్రో స్టేషన్లపై హోర్డింగ్‌లు పెడుతున్నారని ఇది ఐదువందల కోట్ల స్కాం అన్నారు. దీనిపై చర్యలు అవసరమన్నారు. ఇలా రంధ్రాలు పెట్టి బ్రిడ్జికి హోర్డింగ్‌లు పెడితే అంది ఉంటుందా అని ప్రశ్నించారు. దీనివల్ల జిహెచ్ఎంసికి లాభం లేదని దాన్ని తీసేయాలన్నారు.

# కొత్త హైకోర్టు అక్కడొద్దు: కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రానికి సంబంధించి హైకోర్టు భవనం ఆధునికంగా కడుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కానీ రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కాకుండా మరోచోట కట్టాలని కోరుతున్నామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ అన్నారు. శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ప్రొ.జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ భూముల్లో హైకోర్టు భవనం నిర్మించవద్దని, ఆ యూనివిర్సటీ విద్యార్థులు నెల రోజుల పాటు ఆందోళన చేసినట్టు చెప్పారు. వ్యవసాయ విద్యాలయంలో పరిశోధనలతో ఫీల్డ్ ఎక్సపరిమెంట్ పరిశోదనలు జరగాలన్నారు. ఆ పరిశోధనలకు భూమి అవసరం అన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఉపయోగపడే విధంగా కొత్త వంగడాలు తీసుకురావాలన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన యూనివర్సిటీ భూములను తీసుకోవద్దని కోరుతున్నామన్నారు. అగ్రికల్చర్ వర్సిటీకి చెందిన 100ఎకరాల భూమిని తీసుకుంటామన్న ఆలోచనను విరమించుకోవాలన్నారు. అక్కడ ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారన్నారు. మరో ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నానన్నారు. కేంద్ర చట్టాల విషయంలో కర్నాటక, పశ్చిమబెంగాల్, తమిళనాడు సిఎంలు ముగ్గురు కూడా తమ తమ రాష్ట్రాల్లో సవరణలు తీసుకొస్తామన్నారు. ఈ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం కూడా నేరం అన్నారు. గతంలో మీ పార్టీ వారు చాలా సార్లు చేశారు. కాబట్టి ఇబ్బందులు జరుగుతాయి, ప్రజాస్వామ్యంలో ప్రజల తరుపున ప్రతిపక్షాలు నిరసన చేయడం పరిపాటి, వీటికి సవరణలు తీసుకొస్తారో లేదో చెప్పాలని కెటిఆర్ ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం వారు సభ పెట్టుకుంటామంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏ చట్టం ఉపయోగించి నిరాకరించారో తెలియడం లేదన్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

సోషల్ మీడియాలో పోస్టులు పెడితే డిలీట్ చేయమని ఒత్తిళ్లు వస్తున్నాయన్నారు.

3-8PDg7exHMNWJQE.qxd:3-8PDg7exHMNWJQE.qxd 01/01/01 9:07 AM Page 1





శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యేలు సత్యనారాయణ, లక్ష్మణ్ తదితరులు

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసానికి వెళ్లారు. సిఎంను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్, మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ తదితరులు ఉన్నారు. కృష్ణమోహన్‌రెడ్డి జులై 6న కాంగ్రెస్‌లో చేరారు. కానీ ఇటీవల బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్‌తో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన మారతారనే ప్రచారం ఊపందుకుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగింది. ఈ మేరకు గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావు, కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికి వెళ్లి మాట్లాడారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయన సిఎంను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మంత్రి కృష్ణారావు తెలిపారు. గద్వాల రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పారు.



ప్రజావాణికి వచ్చిన వారి నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, దివ్య

## సారూ.. మా సమస్యలు పరిష్కరించండి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి హామీ

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 2, ప్రభాతవార్త:** సారూ మా సమస్యలు పరిష్కరించి మాకు న్యాయం చేయండి అంటూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, గ్రేటర్ హైదరాబాద్ నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలకు విజ్ఞప్తి చేసారు. ఫిర్యాదుల (సమస్యల)ను తప్పకుండా పరిష్కరిస్తామంటూ వారు హామీ ఇచ్చారు. శుక్రవారం నాటి ప్రజావాణికి మొత్తం 472 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సబంధించి 107దరఖాస్తులు, పౌర సరఫరాల శాఖకు సంబంధించి 64 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 59 దరఖాస్తులు, సాంఘిక సంక్షేమానికి సంబంధించి 31 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్‌కు సంబంధించి 26 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 165 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

## యాదాద్రి థర్మల్‌లో అక్టోబరు నుండి విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** యాదాద్రి థర్మల్ కేంద్రంలో త్వరలో విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఇందులో భగంగా ఈ విద్యుత్ యూనిట్ నిర్మాణం పనులు స్పీడందుకున్నాయి. అక్టోబరు నెలకల్లా విద్యుత్ ఉత్పత్తి చేయాలనే పట్టుదలతో థర్మల్ యూనిట్ల నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో 4 వేల మెగా వాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్లాంటు పనులను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ నిర్వహిస్తోంది. 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లు దాదాపు విద్యుత్ ఉత్పాదనకు సిద్ధమవడతో బాయిలర్ల లైటప్ ప్రక్రియ మే 15న విజయవంతంగా నిర్వహించారు. కీలకమైన బాయిలర్లు, చిమ్నీల నిర్మాణాలతో పాటు, యాష్ పాండ్ పనులు నిర్ణీ గడువులోగా పూర్తి చేసేందుకు వేగవంతం చేశారు. మిగిలిన మూడు యూనిట్ల నిర్మాణాలు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే 70 శాతం మేర పనులు జరగ్గా, వచ్చే మార్చి నెలాఖరుకు ముగుస్తాయని అంచనా వేస్తున్నారు.

## నేటితో ముగియనున్న దోస్త్ స్పెషల్ ఫేస్ వెబ్‌ఆప్షన్లు

### మూడో విడతలో 73,662 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024లో స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి నేటి(శనివారం)తో గడువు ముగియనుంది. స్పెషల్ ఫేజ్‌లో జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు దరఖాస్తులకి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లను జులై 27 నుంచి నేటి(శనివారం) వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 6న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈనెల 7 నుంచి 9 వరకు కాలేజీల్లో చేరడం కోసం సెల్ఫ్ రిపోర్ట్ చేయడానికి అవకాశం కల్పించారు. మూడో విడతలో 73,662 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేసిన విషయం తెలిసిందే. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 66,976 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొదటి, రెండు, మూడో విడతలో దరఖాస్తు చేసుకున్న వారిలో కలపి 80,312 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 73,662 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. రాష్ట్రంలో 886 కాలేజీల్లోన 3,84,748 సీట్లు ఉన్నాయి.

## జాబ్ క్యాలెండర్‌పై బిఆర్ఎస్ మోకాలు అడ్డు

### కాంగ్రెస్ 'ఎక్స్' వేదికపై ట్వీట్

**హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ అధికార "ఎక్స్"వేదికపై స్పందించింది. కెసిఆర్ నాడు యువత నడ్డి విరిచి ఉద్యోగాలు భర్తీ చేయకుండా నాటకాలు ఆడారని విమర్శించింది. నేడు ప్రజా ప్రభుత్వం జాబ్ కాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామంటే మోకాలు అడ్డుపెడుతన్నారని ఆరోపించారు. తెలంగాన యువత రాజకీయాలకు ఎలా వాడుకోవాలో,వారి జీవితాలను నాశనం చేసి నీ కాల్మొక్తా బాంచన్ అంటూ దొర దగ్గర బానిసలుగా ఎలా బ్రతుకాలో పక్కా ప్రణాళికలు బిఆర్ఎస్ రచిచంచిందని వెల్లడించారు. తెలంగాణ యువత మేలుకొని కేసిఆర్ కుట్రలను ఛేదించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొంది . ఒక్క గ్రూప్ 1 ఉద్యోగం భర్తీ చేయకుండా ఒక్క ఉపాధ్యపోస్టు భర్తీచేయకుండా ప్రభుత్వాన్ని నడిపి వేసిన నోటిఫికేషన్ల ప్రశ్నా పత్రాలు అమ్ముకొని నిరుద్యోగుల ఆశలపై నిప్పు పెట్టిందని ఆరోపించారు.

# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు : సిఎం రేవంత్‌రెడ్డి

## పేరు పెట్టడం సంతోషకరం, స్వాగతిస్తాం

### మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడానికి సభ్యులు సమ్మతిస్తే ఎలాంటి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నాంపల్లిలోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి పేరు మార్పును సభలో సిఎం రేవంత్‌రెడ్డి లేవ నెత్తారు. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని ప్రతిపాదించారు. రాష్ట్ర విముక్తిలో సురవరం పాత్రను ప్రభుత్వం కీర్తిస్తుందని అన్నారు. అందరూ అంగీకరిస్తే తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని గత ప్రభుత్వంలో కెసిఆర్ నిర్ణయం తీసుకొన్నారనని సిరిసిల్ల ఎమ్మెల్యే గుర్తు చేసుకుంటూ ఆయన పేరు విశ్వవిద్యాలయానికి పెట్టడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు. తెలుగు విశ్వ విద్యాలయం పదేళ్లపాటు పాటు విభజన జరగకపోవ డంతో పేరు పెట్టడానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పుడు విభజన జరిగిపోయిందని కాబట్టి తెలుగు



యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడితే స్వాగతిస్తామని కెటిఆర్ స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మార్పుచేసి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టేందుకు ఎలాంటి భేషజాలు తమకు లేవు అని సిం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో కెటిఆర్ మాట్లాడుతూ పదేళ్లలో విభజన జరగకపోవడంతో పేరు పెట్టలేకపోయామని కెటిఆర్ సభ దృష్టికి తెచ్చారు. సురవరం పేరుతో 394 మంది కవులతో గోలకొండ కవులు సంచిక తెచ్చామని కెటిఆర్ గతంను మననం చేసుకున్నారు. తెలంగాణ మహనుభావులు ఏ రాజకీయపార్టీకి చెందినవారైన వారిని సముచిత స్థానంలో గౌరవించామని కాక వెంకటస్వామి విగ్రహం ట్యాంకుబండ్‌పై పెట్టామని తెలిపారు. ఈశ్వరీభాయి జయంతి నిర్వహించామని కాళోజి పేరు మీద హెల్త్ యూనివర్సిటీ,పివి నర్సింహారావు పేరు మీద వెటర్నరీ యూనివర్సిటీ,కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు మీద హార్టికల్చర్‌వర్సిటీ, జయశంకర్ సర్‌పేరుతో అగ్రికల్చర్ యూనివర్సిటీ బాబుజగ్జీవన్‌రామ్ పేరుతో వ్యవసాయ కళాశాల ఏర్పాటుచేసుకున్నామని జాబితాను కెటిఆర్ విప్పారు. బషీర్‌బాగ్‌లో దేశోద్ధారకభవన్ (ప్రెస్‌క్లబ్)లో రూ.5 కోట్లుతో సురవరం ప్రతాపరెడ్డి పేరు మీద ఉన్న ఆడిటోరియంను అత్యాధునికంగా తీరిదిద్దామని మహనుభావులను రాజకీయాలకు అతీతంగా గౌరవిం చుకునే సంస్కృతి తెలంగాణలో ఉందని అదే ఒరవడి కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకొచ్చిన స్పోర్ట్ పాలసీని కూడా స్వాగతిస్తామని ఆయన తెలిపారు.

**శాసనసభ్యులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు : సిఎం**

శాసనసభ్యులకు కూడా క్రీడా, సాంస్కృతికపోటీలు నిర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి స్పీకర్‌ను కోరారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి స్పూర్తి దాయకమైన పోటీలు ఉండేవని గత పదేళ్లుగా అవి లేవని ఆయన అన్నారు. స్పీకర్ గారు శాసనసభ్యులకు పోటీలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా నాటకాలు పాటల పోటీలు వంటి కూడా నిర్వహించాలని ఆయన అన్నారు. దీనివల్ల క్రీడాస్పూర్తి పెరుగుతుందని మానసికంగా అందరం దగ్గరయ్యే భావన ఉంటుందని ఆయన తెలిపారు.

**షాదీఖానాలుగా మారిన స్టేడియంలు : మల్‌రెడ్డి రంగారెడ్డి**

సరూర్‌నగర్‌లోని స్టేడియం షాదీఖానాగా మార్చినారని అక్కడ క్రీడాకారులకు వసతులు కల్పించకపోగా వారు ఆడుకొనే వాతావర్ణంను పూర్తిగా దూరం చేశారని మేం న్యాయస్థానం వెళ్లి అక్కడ క్రీడాయేతర వినియోగం అడ్డుకు న్నామని ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి తెలిపారు. తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా స్టేడియంలను క్రీడాయేత అంశాలకు వినియోగించకూడదని ఆయన సూచించారు. క్రీడాపాలసీ తీసుకురావడం ఔత్సాహిక క్రీడాకారులకు గొప్ప వరమని ఆయన తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు డైట్ ఇవ్వడంలో కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలు నాగరాజు, శంకరయ్యలు కూడా అభినందించారు.

## ధరణి నాలుగు గోడల మధ్య పుట్టిందనడం తగదు

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ పేరును నాలుగు గోడల మధ్య పుట్టిందని అనడం తగదని, ఎంతోమందితో మేథోమధనం చేసి అందరి సమక్షంలోనే భూముల రికార్డుల ప్రక్షాళనకు ధరణి పేరుతో నిర్ణయిం చారని, అందులో ఈనాటి మంత్రి ఆనాడు మా పార్టీలో ఉంటూ ఆయన కూడా పాల్గొన్నారని ఇది పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూడా తెలుసని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రెవెన్యూ చట్టాలను మార్చేందుకు నిర్వహించిన పలు సమావేశాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాటి సిఎంతో కూడా ఉన్నారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తుచేశారు. మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి కెసిఆర్ పట్ల చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నాని పల్లా రాజేశ్వర్‌రెడినడ పేర్కొన్నారు. ధరణి పేరు బాగా లేదని భూమాత అని పెట్టుకోవడం కేవలం కేసిఆర్ ఆనవాలు కూడా ఆ సంస్కరణలో కనపడకుండా చేయడమే అని అన్నారు. 2017లో ఎల్ఆర్‌యుపి తీసుకొన్నాం, 584 మండలాల్లో 10,828 గ్రామాల్లో 15,700 బృందాలు భూ రికార్డులను పరిశీలించాయి. ఇందుకోసం 10,809 రెవెన్యూ ఉద్యోగులు 24వేల విఆర్ఏలు 535 సర్వేయర్లు కలిసి గ్రామాల్లో రికార్డులు పరిశీలించి సమాచారం తీసుకున్న తర్వాత పార్ట్-ఏ పార్ట్-బి అని పెట్టారు. పార్ట్-ఏ లో 90శాతం భూములు రికార్డు అయ్యాయి. ఇలాంటి చరిత్రాక నిర్ణయం ఏ ముఖ్యమంత్రి కూడా తీసుకోలేదని రాజేశ్వర్‌రెడ్డి సభకు వివరించారు. ధరణి బాగలేకపోతే అదే ఎందుకు వాడుతున్నారని అన్నారు. 82 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వానికి సంబంధించిన గ్రామ కంఠాలు ఫారెస్ట్ ఇతర సంస్థలదిగా నిర్ధారణ చేశామని తెలిపారు. ప్రభుత్వభూమిని ప్రొహిబిటెడ్‌లో పెట్టామని తెలిపారు.



పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

## అద్భుతంగా రాణిస్తోన్న భారతీయ వివాహ వ్యవస్థ

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 2, ప్రభాతవార్త:** దాంపత్య జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగడం వల్ల నేడు భారతీయ వివాహ వ్యవస్థ అద్భుతంగా రాణిస్తోందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. శుక్రవారం రాత్రి ఆరాధన కల్చరల్ అసోసియేషన్ అధినేత లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో 'విజయంలో భార్యాభర్తల భాగస్వామ్యం' పేరుతో ఉత్తమ దంపతులకు పురస్కారాల ప్రదానోత్సవ సభ గంగోత్రి గోనిలయం చైర్మన్ జి.హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జస్టిస్ రాధారాణి, మాజీ రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సంయుక్త కమిషనర్ సిఎల్ఎన్ హాజరై పురస్కారాలను ఉమర్‌ఖాన్ దంపతులు (సేవారంగం), డాక్టర్ పద్మజ-డాక్టర్ శ్రీనివాసరాజు(వైద్యం), టీవీ.రంగయ్య మాస్టారు (నాటకం), జి.శ్రీని వాసన్-ములుగు శివజ్యోతి(పంచాంగకర్తలు), తిరుమల గుదిమెళ్ల యతీంద్ర ప్రవణాచార్యులు-రంగనాయకి(ఆధ్యాత్మిక), రమేశ్-పార్వతి(సేవ) అందించి గౌరవించారు. నృత్యగురువు నిర్మల ప్రభాకర్, స్వర్ణగిరి దేవస్థానాచార్యులు, ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్‌స్వామి- భార్గవి ఆదర్శ ఫౌండేషన్ జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి కారణంగానే బిఆర్ఎస్ ఓటమి

### భూసంస్కరణలు ఏ రూపంలో జరిగినా ముస్లింలు భూములు కోల్పోయారు

### అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసి

**హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణాల్లో ఒకటి ధరణి పోర్టల్ కూడా అని అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసి అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ మిత్రులు అంగీకరించాలని సూచిం చారు. ధరణి కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేసుకు న్నారు. వీలైనంత త్వరలో ధరణి పోర్టల్ మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అక్బరుద్దీన్ కోరారు. ధరణి వచ్చాక ఎవరిపై ఎన్ని భూములు రిజిస్ట్రేషన్ అయ్యాయో తాను వివరాలతో సహా వివరిస్తాను అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ధరణిపేరును భూమాతగా మార్చిందని ఆయన తెలిపారు. నైజాం స్టేట్ బ్రిటీష్ ఇండియాలో విలీనం



అయినప్పటి నుంచి ముస్లింలు భూములు పలు దఫాలుగా కోల్పోతూ నిర్వాసితులవుతూనే ఉన్నారని ఆయన ఆవేదన చెందారు. ప్రపంచ ప్రఖ్యాత మల్టినేషన్ కంపెనీ లకు ఇచ్చి భూములు కూడా ముస్లింలకు చెందిన వేల ఎకరాలే అని ఆయన అన్నారు. చంద్రబాబుశంషాబాద్ ఏయిర్‌పోర్టుకు ఎన్టీఆర్‌పేరు పెట్టుకుంటారని కాంగ్రెస్ రాజీవ్‌గాంధీ పేరు పెట్టుకుంటారని కానీ ఆ భూమి అక్కడ ప్రముఖ దర్గాకు చెందిన భూములు తీసుకొని వాటిని నిర్మించారని పేరు మాత్రం సం బంధంలేని వ్యక్తులది పెట్టారని ఆవేదన చెందారు. లాంకో హిల్స్ వక్ఫ్‌బోర్డు భూముల విషయంలో ఏపార్టీ కూడా చొరవ తీసుకొని న్యాయం చేయలేదని దుయ్యబట్టారు. ఉదయం శాసనసభ ఎజెండాను అర్ధరాత్రి ఇవ్వడం పట్ల ప్రతిపక్షనేతలతోపాటు అక్బరుద్దీన్ ఒవైసి నిరసన వ్యక్తం చేశారు.

**ధరణిని సిబిఐకి అప్పగించండి: బిజెపిఎల్‌పి లీడర్ మహేశ్వర్‌రెడ్డి**

ధరణి పోర్టల్ కేసును సిబిఐకి అప్పగించాలని బిజెపి ఎల్‌పి లీడర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. కాకి లెక్కలు చెప్పిన కాంగ్రెస్ తప్పించుకొం టున్నదని 2,40లక్షల ఎకరాలభూమిని అన్యాక్రాంతం చేసి అనుయాయులపేరుతో రిజిష్టర్ చేయించుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎందుకు జైలుకు పంపరని ఆయన ప్రశ్నించారు.సిబిఐకి ధరణి కేసు అప్పగించానలి ఆయన డిమాండ్ చేశారు.

## కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా నియమించొద్దు

### గవర్నర్ జిష్ణుదేవ్‌కు దాసోజు శ్రవణ్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** తెలంగాణకు గవర్నర్‌లు మారుతున్నా గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామక వివాదం కొనసాగుతూనే ఉంది. టిజెఎస్ నేత కోదండరామ్,మీర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించవద్దని కొత్త గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బిఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్,కుర్ర సత్యనారాయణలు కోరారు. ఈ మేరకు జిష్ణుదేవ్‌శర్మకు శుక్రవారం(ఆగస్టు 2) వారు ఒక లేఖ రాశారు. ఎమ్మెల్సీల నియామకం విషయమై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున తుది నిర్ణయం తీసుకోవద్దని లేఖలో కోరారు. కేసు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో తాజాగా తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపిన కోదండరామ్,అలీఖాన్ పేర్లపై గవర్నర్ ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఉత్కంఠగా మారింది.

## సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పుపై మండలిలో చర్చ

### తీర్పును స్వాగతించిన సభ్యులు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ శాసనమండలిలో శుక్రవారం చర్చ జరిగింది. శాసనమండలి సమావేశాలు శుక్రవారం ఉదయం 10 గంటలకి ప్రారంభం కాగానే పిటిషన్లు, ప్రత్యేక ప్రస్తావనలకి అవకాశం ఇస్తున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు టి జీవన్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, బల్మూరి వెంకట్, బీఆర్ఎస్ సభ్యులు వాణి దేవి, ఉపా ధ్యాయ ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఏవీఎన్ రెడ్డి, కూర రఘోత్తమ్‌లు తమ పిటిషన్లు, ప్రత్యేక ప్రస్తావనలను ప్రవేశ పెట్టారు. అనంతరం ఎస్సీ వర్గీకరపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పుపై మండలిలో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఆహ్వానిస్తూ, అభినందిస్తూ చర్చ చేపడుతున్నట్టు మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. ఇందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తీర్పును స్వాగతిస్తున్నామని.. తీర్పు అమలుకి త్వరలోనే ఆర్డినెన్స్‌ను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పక్ష నాయకుడు మధుసూదనాచారి మాట్లాడుతూ సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నట్టు తెలిపారు. సుదీర్ఘకాలం ఉద్యమం సాగిందని.. ఈ తీర్పు ఉద్యమంలో అమరులైన వారికి అంకితమన్నారు. జీవన్‌రెడ్డి స్వాగతిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ సభ్యుడు గోరేటి వెంకన్న మాట్లాడుతూ తీర్పున స్వాగతిస్తూనే.. తీర్పు అమలుపై ఆర్డినెన్స్‌ను తీసుకురావడంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తొందరపడుతుందో అర్థం కావడం లేదన్నారు. మాలలకి జనాభా మేరకు రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ఎంఐఎం మండలి నాయకుడు రియాజుల్ హాసన్ ఎఫెండీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి, బీజేపీ సభ్యుడు ఏవీఎన్ రెడ్డి తీర్పును స్వాగతిస్తున్నట్టు, మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు.

## 24 వ్యవసాయ మార్కెట్లకు కొత్త పాలకవర్గాలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 22 వ్యవసాయ మార్కెట్ యార్డులతో పాటు, తాజాగా మరో రెండు యార్డులకు నూతనంగా పాలకవర్గాలను నియమించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డులక కొత్త కమిటీలను నియమించడం జరిగిందన్నారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్‌కు ఛైర్‌పర్సన్‌గా దోమ ఆనంద్‌బాబు, వైస్ ఛైర్‌పర్సన్‌గా వెంటప్పరెడ్డి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఛైర్‌పర్సన్‌గా బాగం నీరజ, వైస్ ఛైర్‌పర్సన్‌గా రాజబోయిన కోటేశ్వరావులను నియమించినట్లు తెలిపారు. వీరితో పాటు, సంబంధిత యార్డులకు మిగిలిన కమిటీ సభ్యులను పూర్తి స్థాయిలో నియామకం చేసినట్లు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేసినట్లు చెప్పారు.





సమావేశంలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

## సుప్రీం తీర్పునకు వ్యతిరేకంగా 8, 9, 10 తేదీల్లో ఢిల్లీలో భారీ ధర్నాలు

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమైనదని, ఆర్టికల్ 341కు విరుద్ధంగా రాజకీయ ప్రయోజనాల కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉం దని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, మాల ప్రజాసంఘాల జెఎసి ఛైర్మన్ జి.చెన్నయ్య ఆరోపించారు. న్యాయ నిపుణులతో చర్చించి త్వరలో సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ నెల 8, 9, 10 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ ఎదుట భారీగా ధర్నా చేస్తామన్నారు.

### 29న చలో సచివాలయం, సిఎం నివాసం ముట్టడి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లను రాష్ట్రాల వారీగా వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రతులను దగ్ధం చేస్తామని మాలమహానాడు జాతీయ కమిటీ, దళిత బహుజన పార్టీ హెచ్చరించాయి. శుక్రవారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు ప్రొ. వి.ఎల్. రాజు, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ సుప్రీం తీర్పునకు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు, కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ నెల 29న 'చలో సచివాలయం ప్రదర్శన', సిఎం నివాసం ఎదుట నిరసన చేపడతామని, అలాగే ఏపిలో సిఎం చంద్రబాబు ఇంటిని కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## సీలింగ్ యాక్ట్ తీసుకొస్తాం.. భూ పంపిణీ చేస్తాం

### అసెంబ్లీలో మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** అద్భుతమైన సిలింగ్ యాక్ట్‌ను తీసుకొస్తాం ఫాం హౌజ్‌లపేరుతో వందల ఎకరాలను పోగేసుకున్న తీరును కట్టడి చేస్తాం అంటూ సీతక్క పల్లారాజేశ్వర్‌రెడ్డికి ధీటుగా సమాధానం ఇచ్చారు. పల్లరాజేశ్వర్‌రెడ్డి ధరణి పోర్టల్‌తో గొప్పగా ఏదో చేశామని చెప్పుకొంటున్నారు ధరణి పోర్టల్ వచ్చాక కూడా ఇప్పటికీ మల్లంపల్లి ఏరియాలో 16వేల ఎకరాలభూమి ఎప్పుడో నైజాంకాలంలో పనిచేసిన ఉమర్‌ఖాన్ అనే కలెక్టర్‌పేరుతోనే భూములరికార్డులు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇందిరాగాంధీ భూ సంస్కరణలు చేపట్టి భూకేంద్రీకరణను నిరోధించారని ఇప్పుడు ధరణిపేరుతో సాధాబైనామాల్లో రాసుకున్న భూములు మళ్ళీ భూస్వాములకు దఖలు చేసేందుకు వీలుగా పోర్టల్ తీసుకొచ్చారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. ములుగు జిల్లాలో ధరణి వల్ల జరిగిన అనర్థాల కారణంగా ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చిందని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ దున్నేవాడికి భూమి ఇవ్వాలనే ఉద్దేశంతో జాగిర్ధాలను రద్దుచేశారు. ఇనాంభూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచారు. వినోభాభావే రూపంలో భూముల పంపిణీచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో భూ సంస్కరణలు పెద్దఎత్తునజరిగాయని అన్నారు.వి ఆర్ వో వ్యవస్థ తీసేసి రికార్డులు మాయం చేశారని దుయయబట్టారు. మంచి అద్భుతమైన భూసంస్కరణలు జరిగేలా భూమాతను సంస్కరించాలని అన్నారు.ధరణి ఎప్పుడు మారుస్తారు అని ప్రజలు కూడా అడుగుతున్నారు .పాత పేపర్ల పేరుతో ఇప్పుడు పట్టా మా పేరు మీద ఉంది అని వస్తున్నారని మండిపడ్డారు. కాస్తుకాలమే లేకుండా చేశారు మీరని ఆగ్రహం వ్యక్తం చేశారు. విఆర్‌వోలు తప్పులు చేస్తున్నారని తీసేశారని మరి సెట్ చేశారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇచ్చిన భూములు కూడా లాక్కొన్నారు సీలింగ్ యాక్ట్‌ను తుంగలోతొక్కారు అన్నారు. రైతుబందు ఒకరికి దున్నేటోరు మరొకరు అన్నారు అని తెలిపారు. ములుగులో నేనే సాక్ష్యం అంటూ సీతక్క అన్నారు.

# ఇంకొక్క అడుగులో హ్యాట్రిక్ పతకం



## మూడో విభాగంలోనూ ఫైనల్‌కు షూటర్ మను
## పతకానికి చేరువలో అంకిత, ధీరజ్ ఆర్చరీ టీమ్
## 1972 తర్వాత ఆస్ట్రేలియాపై భారత్ హాకీ గెలుపు
## జూడోలో భారత్ అథ్లెట్ తులికా ఓటమి

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ యంగ్ షూటర్ మను బాకర్ దూకుడు చూపిస్తోంది. తాజాగా మరో పతకంపై కన్నేసి దాన్ని సాధించడంపై ఆమె కన్నేసింది. ఇప్పుడు మూడో విభాగంలోనూ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. షూటింగ్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో టాప్ 2లో నిలిచింది. తద్వారా తుది పోరుకు దూసుకెళ్లింది. అయితే భారత్‌కే చెందిన మరో షూటర్ ఇషా సింగ్ మాత్రం ఈ ఈవెంట్‌లో నిరాశపరిచింది. కాగా తొలుత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్యం గెలిచిన మను ప్యారిస్‌లో భారత్ పతకాల ఖాతా తెరిచింది. అనంతరం సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ రెండో కాంస్య పతకం కైవసం చేసుకుంది. తద్వారా ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు చెలిచిన భారత్‌షూటర్‌గా 22ఏళ్ల మను చరిత్ర సృష్టించింది. తాజాగా ఇప్పుడు 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో 600కు గాను 590 పాయింట్లు సాధించింది. తద్వారా క్వాలిఫయర్స్ రౌండ్‌లో రెండో స్థానంలో నిలిచి మెడల్ రౌండ్‌కు అర్హత సాధించింది. ఇక తెలంగాణకు చెందిన షూటర్ ఇషాసింగ్ 581 పాయింట్లకే పరిమితమై 18వ స్థానంతో సరిపెట్టుకుని ఫైనల్ రేస్ నుండి నిష్క్రమించింది.

**క్వార్టర్స్‌లోకి ఆర్చరీ జోడీ అంకిత-ధీరజ్**

పారిస్ ఒలింపిక్స్ ఆర్చరీలో భారత్ టీమ్ అద్భుత ప్రదర్శన ఇచ్చింది. రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అంకిత భక్త్, బొమ్మదేవర ధీరజ్ ఆధిపత్యాన్ని కనపరచారు. ఇండోనేసియా బృందంపై 5-1 తేడాతో విజయం సాధించి క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. తయానంద చోయిరునిసా-ఆరిఫ్ పంగేస్తు జోడీపై గెలుపొందారు. భారత్ ఆర్చర్లు ధీరజ్, అంకితలు వరుసగా 9, 10 పాయింట్లు షాట్ చేశారు. అంకిత మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చారు. చివరి మూడు ప్రయత్నాలు ఆమె 10 పాయింట్లు స్కోర్ చేసింది. దీంతో భారత్‌న మిక్స్‌డ్ ఈవెంట్‌లో క్వార్టర్స్ ఫైనల్లోకి దూసుకెళ్లింది.

**గ్రూప్ చివరి మ్యాచ్‌లో హాకీ టీమ్ గెలుపు**

పారిస్ ఒలింపిక్స్‌లో గ్రూప్ చివరి మ్యాచ్‌లో భారత్ హాకీ జట్టు విజయం సాధించింది. ఆస్ట్రేలియాపై 3-2 తేడాతో గెలుపొందింది. శుక్రవారం పూల్ బి నుండి ఇప్పటికే భారత్, బెల్జియం, ఆస్ట్రేలియా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియాను భారత్ ఓడించడం 1972 తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. చివరిగా జర్మనీ వేదికగా జరిగిన 1972 ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియా హాకీ జట్టును భారత్ ఓడించింది. మళ్లీ ఇప్పుడు ప్యారిస్‌లో ఆస్ట్రేలియాను భారత్ హాకీ జట్టు చిత్తు చేసింది. ఇక ఈ విజయంతో టీమిండియా లీగ్ స్టేజి (పూల్-బి)ని రెండో స్థానంతో ముగించింది. పూల్-బిలో బెల్జియం తొలి స్థానంలో ఉంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే భారత్ విజయంలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ మరోసారి కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో రెండు అద్భుతమైన గోల్స్‌తో హర్మన్ ప్రీత్ మెరిశాడు. అతడితో పాటు, అభిషేక్ ఓ గోల్ సాధించాడు. మరోవైపు ఆస్ట్రేలియా సెకెండ్ క్వార్టర్‌లో ఓ గోల్ సాధించగా, ఆఖరి క్వార్టర్‌లో మరో గోల్ చేసింది. ఇక క్వార్టర్ ఫైనల్లో భారత్ జర్మనీ లేదా గ్రేట్ బ్రిటన్‌తో తలపడనుంది.

**జూడోలో తులికా పరాజయం**

జూడో మహిళల +78 కేజీల ఈవెంట్‌కు సంబంధించి భారత్‌కు నిరాశ ఎదురైంది. భారత్ అథ్లెట్ తులికా మాన్ క్యూబాకు చెందిన ఇడలీస్ ఓర్టిజ్ చేతిలో ఓటమిని ఎదుర్కొంది.




# పాక్‌కు బంగ్లాదేశ్ ఝలక్

## మరో దెబ్బ కొట్టిన బిసిసిఐ
## పాకిస్థాన్‌కు షాక్‌ల మీద షాక్‌లు
## ఎసిసి, ఐసిసి ద్వారా పెరుగుతున్న ఒత్తిడి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ విషయంలో భారత్ పట్ల తీసుకునే నిర్ణయాలకు సంబంధించి పాకిస్థాన్ పరిస్థితి గందరగోళంలో పడింది. ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీని ఘనంగా నిర్వహించాలని, తమ గడ్డపై టీమిండియా తిరిగి అడుగు పెట్టించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్న పాకిస్థాన్‌కు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. పాకిస్థాన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లమని క్రికెట్ కౌన్సిల్‌కు ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తేల్చి చెప్పింది. ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని భారత్ క్రికెట్ బోర్డు డిమాండ్ చేస్తోంది. దీనిపై పాక్ స్పందిస్తూ తమ దేశంలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లకు రాకుంటే, వచ్చే ఏడాది భారత్‌లో జరిగే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టి20 ఫార్మాట్‌లో జరగనున్న ఆసియా కప్‌కు రాబోమని పాకిస్థాన్ భయపెట్టే ప్రయత్నం చేసింది.


ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు ఝులక్ ఇచ్చేలా భారత్ క్రికెట్ బోర్డు మరో షాక్ ఇచ్చింది. వచ్చే ఏడాది మన దేశంలో జరిగే ఆసియా కప్‌కు పాకిస్థాన్ క్రికెట్ టీమ్ తప్పక రావాల్సిన పరిస్థితిని భారత్ సృష్టించింది. ఇండియాకు వెళ్లాల్సిందేనని ఇప్పటి నుంచే ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఎసిసి), ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ద్వారా పాకిస్థాన్‌పై వత్తిడి మొదలయ్యేలా భారత్ క్రియేట్ చేస్తోంది. మరో వైపు తమ దేశానికి రావడానికి అంగీకరించని భారత్‌కు ఎలా వెళ్లతామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రశ్నలు షురూ చేసింది. అయితే ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌ను భారత్ క్రికెట్ బోర్డు రంగంలోకి దింపింది. పాకిస్థాన్‌లో శాంతి భద్రతల సమస్యలు ఉంటాయని బాంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బిసిబి) నుండి పరోక్షంగా ప్రకటనలు విడుదల చేసింది. ఈ నెలలో జరగనున్న పాకిస్థాన్ పర్యటనలో తమ జట్టుకు సెక్యూరిటీ కన్సల్టెంట్‌ను ఇవ్వాలని బంగ్లాదేశ్ బోర్డు పాక్‌ను డిమాండ్ చేసింది.

దీంతో పాకిస్థాన్‌కు వెళ్లడానికి బంగ్లాదేశ్ బోర్డు కూడా భయపడుతుందనే సంకేతాలను ప్రపంచ దేశాల దృష్టికి తీసుకెళ్లేలా వ్యవహరించింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ టోరీ నిమిత్తం తమ దేశానికి విధిగా రావాల్సిందేనని డిమాండ్ చేసే అవకాశాన్ని పాకిస్థాన్ కోల్పోయింది.

ఈ నెల 21వ తేదీ నుండి పాకిస్థాన్‌తో బంగ్లాదేశ్ రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ సజావుగా సాగినా ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి బంగ్లాదేశ్ సెక్యూరిటీ కన్సల్టెంట్ డిమాండ్‌తో సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా భారత్ ఆటగాళ్లకు పాకిస్థాన్‌ల్ శాంతి భద్రతల సమస్యలు ఉంటా యోమోననే పరిస్థితిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కూడా పునరాలోచనలో పడింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో భారత్‌తో జరిగే మ్యాచ్‌లను హైబ్రీడ్ మోడల్‌లో నిర్వహించాలని క్రికెట్ కౌన్సిల్ పాక్‌పై వత్తిడి పెంచుతున్నట్లు సమాచారం.

## పాక్ ఛాంపియన్ ట్రోఫీకి
# రూ.584 కోట్లు

**బడ్జెట్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఆమోదం**



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌లో నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీకి 70 మిలియన్ల డాలర్లు (584 కోట్ల రూపాయలు)ను బడ్జెట్‌లో కేటాయిస్తూ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్ణయించింది. దీనికి సంబంధించి జరిగిన కౌన్సిల్ సమావేశం ఈ మేరకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపునకు సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదంతెలిపింది. పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు, ఐసిసి సంయుక్తంగా రూపొందించిన బడ్జెట్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జేషా నేతృత్వంలోని ఆర్థిక, వాణిజ్య కమిటీ పరిశీలించి ఆమోదించింది. ఇక అదనపు ఖర్చులకు 4.5 మిలియన్ల డాలర్లు (34 కోట్ల రూపాయలు) కేటాయించింది. అయితే టీమ్ ఇండియా పాకిస్థాన్‌లో పర్యటించడానికి నిరాకరించిన నేపథ్యంలో ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయడానికి ఈ బడ్జెట్ సరిపోకపోవచ్చని భావిస్తోంది.

# సన్ రైజర్స్ కెప్టెన్ ఔట్



## 12 మందిని రిటైన్ చేసుకున్న ఫ్రాంఛైజీ

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా టీ 20 లీగ్-2025 సీజన్ కోసం రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాను డిఫెండింగ్ ఛాంపియన్స్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ప్రకటించింది. కెప్టెన్ ఐడెన్ మార్‌క్రమ్‌తో పాటు, 12 మంది ఆటగాళ్లను సన్ రైజర్స్ ఫ్రాంఛైజీ రిటైన్ చేసుకుంది. అదేవిధంగా ఏడుగురు ప్లేయర్లను సన్‌రైజర్స్ విడుదలచేసింది. ఈజాబితాలో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమాతో పాటు, డేవిడ్ మలన్, ఎం డేనియర్ వోరాల్, డమ్ రోసింగ్టన్, అయాబులెలా గ్కమనే, సరెల్ ఎర్వీ, ట్రైడన్ కార్స్‌లు ఉన్నారు. మరో వైపు వచ్చే ఏడాది సీజన్ కోసం నెదర్లాండ్స్‌కు చెందిన రోలోఫ్ వాన్ డేర్ మెర్వే, ఇంగ్లండ్‌కు చెందిన క్రెయిగ్ ఓవర్టన్, జాక్ క్రాలేలతో సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ కొత్తగా ఒప్పందం కుదుర్చుకుంది. కాగా దక్షిణాఫ్రికా లీగ్ మూడో సీన్ వచ్చే ఏడాది జనవరి 9 నుండి ఫిబ్రవరి 8 వరకూ జరగనుంది. ఇక తొలి రెండు సీన్లలోనూ సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టునే ఛాంపియన్స్‌గా నిలిచింది. సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాలో ఐడైన్ మార్క్రామ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్‌మన్, మార్కో జాన్సెన్, ట్రిస్టన్ స్టబ్స్, టామ్ అబెల (ఓవర్సీస్, ఇంగ్లండ్), జోర్డాన్ హెర్మన్, పాట్రిక్ క్రూగర్, బేయర్స్ స్వాస్‌పోయెల్, సైమన్ హార్మర్, లియామ్ డాసన్ (ఓవర్సీస్, ఇంగ్లండ్), కాలేబ్ సెలెకా, అండిల్ సిమెలన్ ఉన్నారు.

# ఐటి రిటర్నులలో సరికొత్త రికార్డు

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ఐటి రిటర్నుల దాఖలులో సరికొత్త రికార్డు నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రిటర్నుల దాఖలుకు చివరిరోజైన జులై 31 నాటికి మొత్తం 7.28 కోట్ల రిటర్నులు దాఖలైనట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. ఇప్పటివరకు ఇదే అత్యధికమని పేర్కొంది. గతేడాది 6.77 కోట్లతో పోలిస్తే ఈ సారి దాదాపు 50 లక్షల రిటర్నులు అధికంగా దాఖలైనట్లు ఐటి శాఖ పేర్కొంది. 2024-25 మదింపు సంవత్సరంలో వచ్చిన 7.28 కోట్ల రిటర్నుల్లో 5.27 కోట్ల రిటర్నులు కొత్త పన్ను విధానంలోనే దాఖలైనట్లు ఐటి శాఖ తెలిపింది. పాత పన్ను విధానంలో కేవలం 2.01 కోట్ల రిటర్నులు ఫైల్ అయ్యాయని పేర్కొంది. రిటర్నుల దాఖలుకు చివరిరోజైన జులై 31న ఒక్కరోజే 69.92 లక్షల మంది దాఖలు చేసినట్లు తెలిపింది. మొత్తం రిటర్నుల్లో 58.57లక్షల మంది తొలిసారి రిటర్నులు ఫైల్ చేశారని వెల్లడించింది. పన్ను పరిధి పెరిగిందనడానికి ఇదే సంకేతంగా నిలుస్తోంది. పన్ను రిటర్నుల దాఖలును సులభతరం చేస్తూ కొత్త పన్ను విధానాన్ని కేంద్రం




తీసుకొచ్చిన విషయం విదితమే. ఎలాంటి మినహాయింపులూ చూపించుకోవడానికి వీల్లేని ఈ పన్ను విధానాన్ని యేఏటికాయేడు మరింత ఆకర్షణీయంగా మారుస్తున్నారు. తాజా బడ్జెట్‌లోనూ స్టాండర్డ్ డిడక్షన్‌ను 50వేల రూపాయల నుంచి 75వేల రూపాయలకు పెంచారు. అలాగే ట్యాక్స్ స్లాబులను సవరించారు. దీంతో కొత్త పన్ను విధానం వైపు మొగ్గుచూపే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. రిటర్నుల ఫైలింగ్‌లోనూ ఇది స్పష్టమవుతోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతలతో సూచీలు శుక్రవారం భారీగా నష్టపోయాయి. అమెరికాలో వెలువడిన ఫ్యాక్టరీ డేటా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మంద గమనాన్ని సూచిస్తుండడం ఇన్వెస్టర్లలో భయానికి కారణమైంది. దీంతో ఆసియా పాటు మన మార్కెట్లూ నష్టపోయాయి. ఇన్వెస్టర్ల సంపద ఒక్క సెషన్‌లోనే దాదాపు రూ.5 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.462 లక్షల కోట్ల నుంచి రూ.457లక్షల కోట్లకు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,158.99పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకుపైగా నష్టంతో 80,868.91 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సెన్సెక్స్ చివరికి 885.60 పాయింట్ల నష్టంతో 80,981.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 293 పాయింట్లు నష్టపోయి 24,717 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.60గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్, ఎల్అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 79.62 డాలర్లు వద్ద ట్రేడయ్యాయి.



# టాటా స్టీల్‌లో 2,800 ఉద్యోగాల కోత

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** టాటా స్టీల్ తన ఉద్యోగుల సంఖ్యలో కోత విధిస్తామన్న ప్రతిపాదనల్లో ఎలాంటి మార్పులేదని స్పష్టం చేసిం ది. బ్రిటన్‌తయారీ యూనిట్‌లోని 'కార్బన్‌ఇంటెన్సివ్ బ్లాస్ట్ ఫర్నేస్' మూసివేత ప్రక్రియ ప్రారంభించినట్లు చెప్పింది. ఈ మేరకు టాటాస్టీల్ గ్లోబల్ సిఇఒ టివి నరేంద్రన్ ఓ ఇంటర్వ్యూలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రిటన్‌లోని టాటా స్టీల్ తయారీ ప్లాంట్‌లో ఉద్యోగుల కోత ఉండబోతుందని గతంలోనే ప్రకటించాం. ఆ ప్రతిపాదనల్లో ఎలాంటి మార్పులేదు. ఇప్పటికే ఒక కార్బన్-ఇంటెన్సివ్ బ్లాస్ట్ ఫర్నేస్‌ను మూసివేస్తున్నట్లు చెప్పాం. ఆ మేరకు చర్యలు ప్రారంభమయ్యాయి. స్టీల్ ముడి సరుకుగా ఉన్న ఐరన్‌ఓర్ ధరలు భారీగా పెరిగాయి. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించడం లేదు. యూకే ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు అవసరమని ప్రతిపాదనలు పంపించాం. తయారీ యూనిట్‌లోని మరో బ్లాస్ట్ ఫర్నేస్‌ను సెప్టెంబర్‌లో మూసివేసేలా చర్చలు జరుగుతున్నాయి. రెండు ఫర్నేస్‌లు మూతపడడంతో సౌత్‌వేల్స్‌లోని పోర్ట్ టాల్బోట్ యూనిట్‌లో 2,800 వరకు ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఉద్యోగుల తొలగితపు అంశం యూనియన్లు, కంపెనీ, ప్రభుత్వం సమష్టిబాధ్యత. కేవలం కంపెనీ నిర్ణయాలే వాటిని ప్రభావితం చేయవన్నారు.




# ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ షురూ

# వాణిజ్యం




**ముంబై, ఆగస్టు 2:** దేశీయ ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ చాలా కాలంగా ఐపిఒకు రావాలని ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఆగస్టు 2న ఐపిఒ ప్రారంభమైంది. ఇది 6వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. దీనిలో ఒక్కో షేరుకు రూ.72-76 ధర నిర్ణయించారు. కొనుగోలుదారులు కనీసం ఒక్క లాట్ 195 షేర్లను రూ.14,820తో కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కంపెనీ ఉద్యోగులు కూడా ఈ ఐపిఒలో పాల్గొనవచ్చు. వారికి ప్రత్యేకంగా ఒక్కో షేరుపై రూ.7 రాయితీ ఉంది. ఐపిఒ కేటాయింపు ఆగస్టు 7న ఉంటుంది. షేర్ల కేటాయింపులు జరగని వారికి రీఫండ్ తేదీ ఆగస్టు 8న జరుగుతుంది. మార్కెట్లో లిస్టింగ్ తేదీ ఆగస్టు 9న ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా ఓలా రూ.6,100 కోట్లు సమీకరించనుంది. వీటిలో రూ.5,500కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు తాజా ఇష్యూ ద్వారా జారీ చేశారు. ఈ ఐపిఒలో పెట్టుబడిదారులు, ప్రమోటర్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 8.49 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయిస్తున్నారు. వీటిలో భవిష్ అగర్వాల్, దాదాపు 3.8 కోట్ల షేర్లను అమ్మకానికి ఉంచారు. 75శాతం క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, 10శాతం రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రిజర్వ్ చేశారు. ఓలా ఎలక్ట్రిక్ పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్‌కు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల ద్వారా రూ.2,763 కోట్లను సమీకరించింది. మొత్తం ఈ ఐపిఒ ద్వారా వచ్చిన నిధుల్లో రూ.1,227.6 కోట్లు దాని సెల్ తయారీ ప్లాంట్ సామర్థ్యాన్ని 5 జిడబ్ల్యూహెచ్ నుంచి 6.4 జిడబ్ల్యూహెచ్‌కి విస్తరించడానికి, పరిశోధన, ఉత్ప త్తి అభివృద్ధికి 1600 కోట్ల రూపాయల, రుణాలను చెల్లించడానికి 800 కోట్ల రూపాయలను ఉపయోగించనున్నారు. ఈ ఐపిఒ ద్వారా ఓలా దలాల్ స్ట్రీట్‌లోకి అడుగుపెట్టిన మొట్టమొదటి భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థగా అవతరిస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14